ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
శుక్రవారం 25 ఆగస్టు 2017 • 16

ఆకుపచ్చ గణపతి



కడియం సత్యదేవ నర్సరీలో చవితి సందర్భంగా మట్టి వినాయకుణ్ని ఏర్పాటుచేసి రంగురంగుల మొక్కలతో అలంకరించిన దృశ్యం

వ్యూహాలకు పదును

ఎక్కడికక్కడ ఇన్‌చార్జిలు

ఇరుగు, పొరుగు నేతల మోహరింపు

అర్ధరాత్రి వరకు ప్రణాళికలు, భేటీలు

టీడీపీ, వైసీపీ, బీజేపీలకు గెలుపు ప్రతిష్ఠాత్మకం

రెబల్స్ బెడదపై వైసీపీలో ఆందోళన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి -కాకినాడ)
కార్పొరేషన్ ఎన్నికలకు గడువు దగ్గర పడుతుండడంతో ప్రధాన పార్టీల నేతలు జోరు పెంచారు. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీలకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకం. కాకినాడ కార్పొరేషన్ గెలుపు-ఓటమిలు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కోస్తా వ్యాప్తంగా ప్రభావం చూపుతాయని ఇరు పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ, వైసీపీలకు కాకినాడ గెలుపు ప్రతిష్టాత్మకంగా మారింది. 48 డివిజన్లకు ఈనెల 29న జరగనున్న ఎన్నికలకు ఈనెల 27తో ప్రచార గడువు ముగుస్తోంది. ఈలోగానే తమ తమ వ్యూహాలకు పదును పెట్టి అమలు చేసుకోవాలని ఆయా పార్టీల నేతల

- మిగతా 15లో

మిత్రపక్షాల సంగమం..





వైసీపీ ఎన్నికల ప్రచారంలో విజయసాయి, ముత్తా తదితరులు



తెలుగుదేశం ఎన్నికల ప్రచారంలో మంత్రులు ప్రత్తిపాటి, పితాని, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బుచ్చిబాబు

జై వి'నాయకా..'

ప్రచారంలో కలిసొచ్చిన చవితి

కుర్రాళ్లను ఆకట్టుకునే ప్రయత్నం

దండిగా చందాలతో ప్రసన్నం

(కాకినాడ - ఆంధ్రజ్యోతి/పోర్టు సిటీ)
కాకినాడ నగరంలో ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరింది. రోడ్లన్నీ పార్టీ కార్యకర్తలతో కళకళలాడుతున్నాయి. ఓట్ల కోసం అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలనూ నేతలు వాడుకుంటున్నారు. ఏ అంశం కలసి వచ్చినా అన్నీ పార్టీలు అందుకు తగ్గట్టుగా ఇమిడి పోతున్నాయి. చోటా మోటా నేతల నుంచి బడా నేతల వరకు ఇప్పుడు అందరిది ప్రచారమే లక్ష్యం. ఈ తరుణంలో గణపతి నవరాత్రులు మంచి కలసి వచ్చే - మిగతా 15లో



నిందితుల బెట్టింగ్ కిట్ ఇదే

కాకినాడలో 9 మంది క్రికెట్ బుకీల అరెస్టు

- 2లో

ఆటంకాలు తొలగినట్టే!

నాలుగు లేన్లుగా ఏడీబీ రోడ్డు

ఇక భూసేకరణ ప్రక్రియ మొదలు

ఇప్పటికే టెండర్లు పిలిచారు

గుత్తేదారుదారెవరో తేల్చాలి

రూ.300 కోట్లతో రాజానగరం నుంచి కాకినాడ వరకూ విస్తరణ

రాజానగరం వద్ద ట్రంపెట్ బ్రిడ్జి

ఏడీబీ రోడ్డులో రెండు ఫ్లైవోవర్లు



అవార్డ్ ఎంక్వయిరీ నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్ విజయరామరాజు

(ఆంధ్రజ్యోతి- రాజమహేంద్రవరం)
రాజానగరం నుంచి కాకినాడ వరకూ ఏడీబీ రోడ్డును నాలుగు లేన్లు రోడ్డు విస్తరించే పనికి ఆటంకాలు తొలగినట్టే. చాలాకాలంగా ఈ రోడ్డు విస్తరణ పనులు పెండింగ్‌లో - మిగతా 15లో

పురుషోత్తపట్నంలో

ట్రైల్ రన్

మళ్లీ సాంకేతిక అవరోధాలు

అర్ధరాత్రి వరకు సాగుతున్న పనులు

- వివరాలు మెయిన్‌లో

గోనె సంచిలో యువతి మృతదేహం ఆచూకీ గుర్తింపు

- వార్త 2లో

మినీ లోకం





అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో గురువారం 579 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.7లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.15,500 విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	18
ఓల్డ్‌సీసీ	47	12
న్యూసీసీ	47	22
ప్రకాశ్‌సదన్	86	25
ఎస్‌జీహెచ్	59	15
హరిహరసదన్	140	85
సత్యనికేతన్	60	30
వనదుర్గ	12	5



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి గురువారం 434మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.29250 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.8937 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్ రైతు ధర రూ.3.59

తూ.గో.జోన్ రైతు ధర రూ.3.59

జిల్లా నుంచి క్రికెట్ బెట్టింగ్‌ను.. సమూలంగా తొలగించడమే లక్ష్యం

9మంది క్రికెట్ బుకీల అరెస్ట్.. క్రికెట్ బెట్టింగ్ కిట్, సెల్‌ఫోన్లు, నగదు స్వాధీనం.. వివరాలు వెల్లడించిన ఎస్పీ

కాకినాడ క్రైం: జిల్లా నుంచి క్రికెట్ బెట్టింగ్‌ను సమూలంగా తొలగించడమే పోలీసుశాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ విశాల్ గున్ని స్పష్టంచేశారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లకు ప్రధాన బుకీలుగా వ్యవహరిస్తున్న 9మంది నిందితులను కాకినాడ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సర్పవరం పోలీస్ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ బుకీల వివరాలు వెల్లడించారు. ఇద్దరు యువకులు సామాజిక మాధ్యమం ద్వారా ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు బెట్టింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో కాకినాడ క్రైం డీఎస్పీ ఎ.పల్లపురాజు నేతృత్వంలో త్రీటౌన్ లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్ వి.దుర్గారావ్ బృందం, క్రైం డిటెక్టివ్ పార్టీలు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేపట్టారు. కాకినాడ సూర్యనారాయణపురం రంగయ్యనాయుడు వీధి కనకదుర్గమ్మ గుడి ఎదురుగా గల జ్యోతులవారి వీధిలోని ఓ ఇంట్లో క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించిన బుకీల ముఠా కార్యకలాపాలు సాగిస్తోందన్న పక్కా సమాచారంతో బుధవారం సాయంత్రం ఆ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. జిల్లావ్యాప్తంగా బెట్టింగ్‌లకు ప్రధాన బుకీ అయిన స్థానిక యాళ్లవారి వీధికి చెందిన అడబాల బాబ్జి అలియాస్ బాబూరావును, అతడికి సబ్ బుకీలుగా వ్యవహరిస్తున్న అదే ప్రాంతానికి చెందిన పెదిరెడ్డి విజయదుర్గాకుమార్ అలియాస్ విజ్జి, బాబూరావు సోదరుడు అడబాల లక్ష్మిపతి, కాకినాడ సాంబమూర్తినగర్‌కు చెందిన గేలం రామకృష్ణ, జగన్నాథపురానికి చెందిన అడబాల దుర్గారావు, సూర్యనారాయణపురానికి చెందిన అనిశెట్టి నాగబాబు, అలియాస్ నాగు సినిమా రోడ్డుకు చెందిన వాసంశెట్టి చిట్టియ్య అదే ప్రాంతానికి చెందిన బచ్చు వెంకటకృష్ణస్వామి, జగన్నాథపురానికి చెందిన గంపల శివగణేష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో అడబాల లింగేశ్వర్రావు కుమారులైన బాబూరావు, లక్ష్మిపతి, నేర ప్రవృత్తి కలిగి ఉన్నవారని.. పలు అసాంఘిక కార్యకలాపాలతో యువతను పెడదోవ పట్టించేవారని ఎస్పీ తెలిపారు. ఇటీవల ఇండియా-శ్రీలంక వన్డే మ్యాచ్‌కు వీరు బుకీలుగా వ్యవహరించి లక్షల రూపాయల్లో వ్యాపార లావాదేవీలు సాగించారన్నారు. వీరి నుంచి రూ.37,600 నగదు, పది సెల్‌ఫోన్‌లతో కూడిన లైవ్‌లైన్ మోనిటరింగ్ బాక్స్, ఒక ల్యాప్‌టాప్, ఎల్‌ఈడీ టీవీ, నిందితులకు చెందిన 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుల్లో పెదిరెడ్డి విజయదుర్గాకుమార్ బెట్టింగ్ ఆడే వారికి సాంకేతిక సహాయకుడిగా వ్యవహరించగా గేలం రామకృష్ణ బెట్టింగ్‌లో పాల్గొన్న వారికి నగదు బట్వాడా చేసేవాడన్నారు. నెల్లూరు బుకీలకు ఇక్కడ బుకీలకు సంబంధం లేదన్నారు. క్రికెట్ బెట్టింగ్‌పై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఎవరూ కూడా రాజకీయ రంగు పూయవద్దని సూచించారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన డిటెక్టివ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ కొప్పిశెట్టి గోవిందరావు, కానిస్టేబుల్స్ గొప్పు చిన్న, వర్మ, శ్రీరామ్, అజయ్, బాబు తదితరులను ఎస్పీ అభినందించారు.



బుకీల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ విశాల్ గున్ని

క్రూడాయిల్ దొంగల ముఠా అరెస్టు

రూ.1.60 లక్షల క్రూడాయిల్ స్వాధీనం.. వ్యాన్, ఆటో సీజ్



నిందితులతో కాకినాడరూరల్ సీఐ పవన్‌కిషోర్, కరప ఎస్ఐ జానకిరామ్

కరప: దొంగచాటుగా క్రూడాయిల్‌ను అపహరించి హైదరాబాద్‌లో అమ్ముకునే దొంగలముఠాను అరెస్ట్ చేసినట్టు కాకినాడరూరల్ సీఐ వల్లభనేని పవన్‌కిషోర్ తెలిపారు. కరప పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. కరప మండలం నడకుదురు ఎస్సార్ పెట్రోల్ బంక్ వద్ద ఈనెల 20వ తేదీ రాత్రి ఐచర్ వ్యాన్ ఆగి ఉండగా అనుమానంతో కరప ఎస్ఐ మెల్లం జానకిరామ్ దాన్ని తనిఖీ చేశారు. అందులో 19 క్రూడ్ పామాయిల్ పీపాలున్నట్టు గుర్తించిన ఆయన పెట్రోల్ బంక్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఆ వ్యాన్‌కు తమకు ఎటువంటి సంబంధంలేదని చెప్పడంతో నిఘా పెట్టారు. ఆ ప్రాపర్టీ కోసం ఎవరూ రాకపోవడంతో చివరకు 22వతేదీ ఉదయం సంబంధిత వ్యాన్, క్రూడాయిల్ పీపాలను స్వాధీనం చేసుకుని యజమాని లేని ఆస్తిగా కేసు నమోదుచేశారు. కాగా గురువారం ఉదయం వ్యాన్ దగ్గరకు పిఠాపురానికి చెందిన వ్యాన్ యజమాని పచ్చిగోళ్ల సుబ్రహ్మణ్యగుప్త, వ్యాన్ డ్రైవర్ కాండ్రకోట విజయ్‌భాస్కర్ ఒక ఆటోలో మరో పీపా క్రూడాయిల్‌ను పట్టుకుని వచ్చారు. అక్కడే మాటు వేసి ఉన్న ఎస్ఐ జానకిరామ్ సిబ్బందితో కలిసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇతర ప్రాంతాలనుంచి కాకినాడ లోహియా, రుచి కంపెనీలకు ట్యాంకర్ల ద్వారా వచ్చే క్రూడ్ పామాయిల్‌ను సంబంధిత డ్రైవర్‌లు తస్కరించి వాకలపూడికి చెందిన ఉమ్మిడి సుబ్బారావుకు అమ్ముతారని, అతడినుంచి తాము కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విఠల్ అనే వ్యక్తికి విక్రయిస్తామని నిందితులు తెలిపారు.విచారణలోని అన్ని విషయాలు నిర్ధారణ కావడంతో ఎస్పీ ఆదేశాలమేరకు నిందితులు సుబ్రహ్మణ్యగుప్త, విజయ్‌భాస్కర్, సుబ్బారావులను ఐపీసీ 407, 411 సెక్షన్‌ల ప్రకారం అరెస్ట్ చేసినట్టు సీఐ పవన్‌కిషోర్ తెలిపారు. నిందితుల్ని చాకచక్యంగా పట్టుకుని త్వరితగతిన కేసులో పురోగతి సాధించినందుకు ఎస్ఐ జానకిరామ్‌తోపాటు సిబ్బంది ఎన్.వెంకటరమణ, జగదీష్, రాంబాబులను సీఐ అభినందించారు.

ఈడీ కేసుల్లో జగన్ లోపలికి వెళ్లడం ఖాయం

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు

కాకినాడ(ఆంధ్రజ్యోతి): ఈడీ కేసుల్లో జగన్ లోపలికి వెళ్లడం ఖాయమని, త్వరలో నాయకులు లేని పార్టీగా వైసీపీ ఖాళీ అయిపోతుందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు స్పష్టం చేశారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి గురువారం కాకినాడ వచ్చిన ఆయన స్థానిక మోచీ సంఘ నాయకులతో టీడీపీ జిల్లా కార్యాలయంలో సమావేశమయ్యారు. కాకినాడలో టీడీపీ అభ్యర్థులు పోటీచేస్తున్న డివిజన్లలో మోచీ సంఘ నాయకులు ప్రచారంలో పాల్గొని టీడీపీ విజయంలో భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో మోచీ సంఘ నాయకులు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జగడం సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంటుపల్లి జాన్‌మార్క్ పాల్గొన్నారు.



మోచీ సంఘ నాయకులతో చర్చిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి

న్యాయవాదులు విధుల బహిష్కరణ

దేవీచౌక్: క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించకుండా సత్వర కేసుల పరిష్కారం పేరుతో దిగువస్థాయి న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేలా విడుదల చేసిన అశాస్త్రీయ సర్క్యులర్స్‌ను పునఃపరిశీలించాలని కోరుతూ 13జిల్లాలకు చెందిన 35వేలమంది న్యాయవాదులు గురువారం కోర్టు విధులు బహిష్కరించి ఆందోళనలో పాల్గొన్నారని న్యాయవాదుల జేఏసీ నాయకులు, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పాళ్ల సుబ్బారావు తెలిపారు. ఆందోళనలో భాగంగా గురువారం రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధుల బహిష్కరణ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన సర్క్యులర్స్ ఆధారంగా దిగువస్థాయి న్యాయమూర్తులు, న్యాయవాదులపై తీవ్ర ఒత్తిడి తీసుకురావడం, రోజు మార్చి రోజు వాయిదాలు వేయడంవల్ల న్యాయవాదులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని తెలిపారు. దిగువస్థాయి న్యాయమూర్తులు తప్పనిసరి పరిస్థితుల్లో హడావుడిగా ఇచ్చే తీర్పువల్ల కక్షిదారులకు అన్యాయం జరిగి నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దిగువ స్థాయి న్యాయస్థానాల్లో 23%, దేశంలోని అన్ని హైకోర్టులలో 44%, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సైతం 19% న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సత్వర కేసుల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు సంబంధించి 72 పోస్టులు ఐదేళ్లుగా భర్తీ చేయకుండా ఉన్నాయన్నారు. న్యాయస్థానాల్లో సిబ్బంది కొరత అధికంగా ఉందని, ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు, ఉన్నత న్యాయస్థానాలు ప్రయత్నం చేయకుండా ఒత్తిళ్లకు గురిచేసే విధానాలను విడనాడాలని, క్షేత్రస్థాయి సమస్యలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. పీఆర్ఎస్ మిత్ర, అల్లూరి వెంకటరాజు, దాసరి అమ్ములు, అల్లంపల్లి రామకృష్ణ, తవ్వల వీరేంద్ర, నాథ్, హసీనా బేగం, ఎ.రూప, రాజేశ్వరి, డీఎస్ రాజేశ్వరరావు, దిలీప్‌కుమార్, కె.ఆనందకుమార్, వాడ్రేవు మల్లపురాజు, జి.కృష్ణ కపూర్, ద్వార కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.



ధర్నాలో భాగంగా నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అనుమానాస్పదంగా మృతిచెందిన యువతి వివరాలు గుర్తించిన పోలీసులు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం సమీపంలోని కోలమూరు గ్రామ శివారు పాడుబడిన బావిలో ఒక మూటలో చుట్టి అనుమానాస్పదంగా మృతిచెందిన యువతి వివరాలను అర్బన్ జిల్లా పోలీసులు గుర్తించారు. రంపచోడవరం మండలం కానూరు గ్రామానికి చెందిన పల్లాలపద్మ(29)గా పోలీసులు గుర్తించినట్టు రాజానగరం సీఐ కె.వరప్రసాద్ తెలిపారు. ఆమె తల్లిదండ్రులను వదిలి కోలమూరు సమీపంలో ఓ వ్యక్తితో కలిసి ఉంటోందని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఆమె ఇంటీరియల్ డెకరేషన్, కబోర్డు డిజైన్ పనులను చేస్తుంటుందని, ఈనేపథ్యంలో కొంతకాలం క్రితం అదే ప్రాంతానికి చెందిన వ్యక్తితో పరిచయం ఏర్పడి సహజీవనం వరకూ దారి తీసినట్లుగా తెలిసింది. ఈ నేపథ్యంలో బంగారం, డబ్బు సంపాదించుకుందన్న ఆమె తల్లిదండ్రుల వద్దకు వెళ్లడంలేదు. ఈనేపథ్యంలో పద్మ కాళ్లు, చేతులుకట్టి గోనుసంచెలో పాడుపడిన బావిలో శవమై తేలడం మిస్టరీగా మారింది. ఈకేసును రాజానగరం పోలీసులు చేధించారు. పద్మ మృతికి ఓ వ్యక్తి కారణమని పోలీసులు అనుమానించి ఇప్పటికే అతడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈహత్య వెనుకగల రహస్యాలను వెలికితీసేందుకు అతడ్ని విచారిస్తున్నట్లుగా సమాచారం. పద్మ మృతదేహానికి గురువారం పోస్టుమార్టం నిర్వహించి ఆమె బంధువులకు అప్పగించారు. రాజమహేంద్రవరం కైలాస భూమిలోనే అంత్యక్రియలు నిర్వహించారు.

27, 28 తేదీల్లో శాసనసభ కమిటీ పర్యటన

కాకినాడ సిటీ: షెడ్యూల్డ్ తెగల సంక్షేమంపై ఏర్పాటైన రాష్ట్ర శాసనసభా కమిటీ ఈనెల 27, 28 తేదీల్లో జిల్లాలో పర్యటించనుంది. కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు నేతృత్వంలో సభ్యులు ఎమ్మెల్యేలు బి.చిరంజీవులు, కె.సూర్యనాగ సన్యాసిరాజు(బాబు), జి.వీరాంజనేయులు, బి.ప్రసాద్, కె.అప్పలనాయుడు, జి.ఈశ్వరి, పి.పుష్ప శ్రీవాణి, వి.రాజేశ్వరి, ఎమ్మెల్సీలు విటపు బాలసుబ్రహ్మణ్యం, టి.రత్నాబాయి ఈ పర్యటనలో పాల్గొంటారు. కమిటీ ఈనెల 27వ తేదీ సాయంత్రం 4.50 గంటలకు ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ నుంచి బయలుదేరి రాత్రి 7.30గంటలకు రాజమహేంద్రవరం వచ్చి ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో బస చేస్తారు. 28వ తేదీ ఉదయం 9గంటలకు రాజమహేంద్రవరంలో బయలుదేరి స్థానిక పర్యటనల తర్వాత 11.30 గంటలకు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయానికి చేరుకుని గిరిజనులు, గిరిజన సంఘాల నుంచి అర్జీలు, ఫిర్యాదులను స్వీకరిస్తారు. మధ్యాహ్నం రెండుగంటలకు ఐటీడీఏ కార్యాలయంలో కలెక్టర్, జిల్లా అధికారులు, జీజీసీ అధికారులతో సమావేశమై షెడ్యూల్డ్ తెగల సబ్‌ప్లాన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4.30 గంటలకు రంపచోడవరం నుంచి బయలుదేరి మార్గంలోని గిరిజన సంక్షేమ వసతిగృహాలను సందర్శిస్తూ రాత్రి 8 గంటలకు విజయవాడ చేరుకుంటారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

17 నియోజకవర్గాల్లో రూ.62 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు

● **ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

రంపచోడవరం: జిల్లాలోని 17 గ్రామీణ నియోజకవర్గాలలో రూ.62 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నారాలోకేష్ చొరవతో రాష్ట్రంలో 12 జిల్లాల్లోని 144 గ్రామీణ నియోజకవర్గాలకు 2196 కిలోమీటర్ల నిడివిన రూ.553కోట్లతో ఈ పనులను మంజూరు చేశారు. 17 గ్రామీణ నియోజకవర్గాలలో 246 కిలోమీటర్ల నిడివితో ఈ పనులను మంజూరు చేశారు. ఒక్కో నియోజకవర్గానికి ఒక్కోపని చొప్పున మంజూరుచేశారు. 70శాతం నిధులు గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి, 10శాతం నిధులు ఆయా పంచాయతీలలో ఉన్న 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి, తక్కిన 20శాతం నిధులు పంచాయతీరాజ్ కమీషనర్ నిధులనుంచి సమకూర్చే విధంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. పలు జిల్లాల పర్యటనల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం విషయంలో చేపట్టాల్సిన చర్యలలో భాగంగా భూగర్భ డ్రైనేజీల ఏర్పాటు అంశాన్ని ప్రాధాన్యంగా గుర్తించిన మంత్రి నారాలోకేష్ ఆయా జిల్లాల నుంచి ప్రతిపాదనలను రప్పించుకుని తొలివిడతలో ఈ పనులను మంజూరు చేశారు. నియోజకవర్గాల వారీగా పనుల వివరాలు ఇలా ఉన్నాయి. రంపచోడవరం నియోజకవర్గంలో రంపచోడవరంలో రూ.2.75కోట్లతో 11 కిలోమీటర్లు, తుని నియోజకవర్గంలో తుని మండలంలో తేటగుంటలో రూ.3.75 కోట్లతో 15కిలోమీటర్లు, రాజోలు నియోజకవర్గంలో రాజోలులో రూ.3.50 కోట్లతో 14కిలోమీటర్లు, రామచంద్రపురం నియోజకవర్గంలో కాజులూరు మండలంలో రూ.5 కోట్లతో 20 కిలోమీటర్లు, రాజానగరం నియోజకవర్గంలో రూ.2.51కోట్లతో 10.04 కిలోమీటర్లు, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో కడియం మండలం దుళ్లలో రూ.4.85 కోట్లతో 19.40 కిలోమీటర్లు, ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఏలేశ్వరం మండలం లింగపర్తిలో రూ.3.75 కోట్లతో 15 కిలోమీటర్లు, పిఠాపురం నియోజకవర్గంలో యుకొత్తపల్లి మండలం కొండేవరంలో రూ.3.65 కోట్లతో 14.60 కిలోమీటర్లు, పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట మండలం అచ్చంపేటలో రూ.2 కోట్లతో 8కిలో మీటర్లు, పిగన్నవరం నియోజకవర్గంలో పిగన్నవరంలో రూ.3.75 కోట్లతో 15 కిలోమీటర్లు, ముమ్మిడివరం నియోజకవర్గంలో ఐ.పోలవరం మండలం కేశనకుర్రులో రూ.3.75కోట్లతో 15 కిలోమీటర్లు, మండపేట నియజకవర్గం ద్వారపూడిలో రూ.4.55 కోట్లతో 18.20 కిలోమీటర్లు, కొత్తపేట నియోజకవర్గం కొత్తపేటలో రూ.3.37 కోట్లతో 13.50 కిలోమీటర్లు, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో వలసపాకలలో రూ.3.83 కోట్లతో 15 కిలోమీటర్లు, అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొమరిపాలెంలో రూ.3.07 కోట్లతో 12.30కిలోమీటర్లు, అమలాపురం నియోజకవర్గం అమలాపురం మండలం ఈదరపల్లిలో రూ.3.75 కోట్లతో 15 కిలోమీటర్లు, జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేటలో రూ.3.75 కోట్లతో 15 కిలోమీటర్లు చొప్పున భూగర్భ డ్రైనేజీ పనులు మంజూరయ్యాయి.

ఐఎన్ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యంకు జాతీయ అవార్డు

● **రేపు ఢిల్లీలో అవార్డు ప్రదానం**



పల్ల సుబ్రహ్మణ్యం

కడియం: ఆలిండియా నర్సరీమెన్ ఆసోసియేషన్ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యంకు ప్రతిష్టాత్మకమైన 'నేషనల్ అగ్రి పెన్యూర్ సమిత్' అవార్డుకు ఎంపికయ్యారు. న్యూఢిల్లీకి చెందిన ఈఏఐ ఈ అవార్డును ప్రకటిస్తూ పల్ల సుబ్రహ్మణ్యంకు ఉత్తర్వులు పంపింది. ఈఏఐ ఆధ్వర్యంలో నేషనల్ అవార్డు ప్యానెల్ జరిపిన సర్వేలో ఇండియన్ నర్సరీమెన్ అసోసియేషన్ పనితీరు, టీమ్ వర్క్, పటిష్టమైన నాయకత్వం విశేషంగా ఆకర్షించింది. జాతీయస్థాయిలో నర్సరీ రైతుల వాణిని వినిపించి, నర్సరీల విస్తరణకు, నిర్వహణకు ఇబ్బంది కలిగించే 'గూడ్స్ సర్వీస్ టాక్స్' (జీఎస్‌టీ) పన్నును నర్సరీలకు మినహాయింపు వచ్చేలా ఐఎన్ఏ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం చేసిన కృషి, నాయకత్వ పటిమపట్ల అవార్డు కమిటీ సుబ్రహ్మణ్యంకు ప్రశంసలు కురిపించింది. ఆయన కృషిని ప్రశంసిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈనెల 26న న్యూఢిల్లీలో కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా ఆడిటోరియంలో కేంద్రమంత్రి నుంచి సుబ్రహ్మణ్యం ఈ అవార్డును అందుకోనున్నారు. ఐఎన్ఏ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంకు ఈ అవార్డు రావడంపట్ల పలువురు నర్సరీ రైతులు హర్షం ప్రకటించారు.

ఏజెన్సీలో రాష్ట్ర ఎస్టీ శాసన సభా కమిటీ పర్యటన

రంపచోడవరం: రాష్ట్ర ఎస్టీ శాసన సభాకమిటీ ఈనెల 27,28 తేదీల్లో ఏజెన్సీలో పర్యటించనున్నట్లు ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ గురువారం తెలిపారు. కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు నేతృత్వంలోని సభ్యులైన ఎమ్మెల్యేలు బి.చిరంజీవులు, వంతల రాజేశ్వరి, కె.సూర్యనాగ సన్యాసిరాజు, జి.వీరంజనేయులు, బి.ప్రసాద్, కె.అప్పలనాయుడు, జి.ఈశ్వరి, పి.పుష్పశ్రీవాణి, ఎమ్మెల్సీలు విటపు బాలసుబ్రమణ్యం, టి.రత్నాభాయిలు ఈ పర్యటనలో పాల్గొంటారని తెలిపారు. ఈనెల 27వ తేదీ సాయంత్రం 7.30కు రాజమహేంద్రవరం చేరుకొని రహదారులు భవనాలశాఖ అతిథి గృహంలో బస చేస్తారన్నారు. 28వ తేదీ ఉదయం 11గంటలకు రంపచోడవరం ఐటీడీఏకు చేరుకుని గిరిజనులు, గిరిజన సంఘాల నుంచి అర్జీలు, ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. మధ్యాహ్నం 2గంటలకు జిల్లా కలెక్టరు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి, ఎస్టీ సబ్‌ప్లాన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై సమీక్షిస్తారన్నారు. అనంతరం సాయంత్రం 4.30కు రంపచోడవరం నుంచి బయలుదేరి మార్గమధ్యలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను పరిశీలిస్తారన్నారు.

పూల మార్కెట్‌కు చవితి శోభ



కళకళలాడుతున్న కడియపులంక పువ్వుల మార్కెట్

కడియం: కడియపులంక పువ్వులమార్కెట్‌కు గురువారం వినాయకచవితి శోభ సంతరించుకుంది. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున బంతి, చామంతి పువ్వులు దిగుమతి అయ్యాయి. గత ఏడాది వినాయకచవితి సమయంలో ముసురు కమ్ముకోవడంతో నిరాశాజనకంగా సాగిన పు వ్వుల మార్కెట్ ఈ ఏడాది కొత్త ఊపుతో అమ్మకాలు జోరందుకున్నాయి. లిల్లీ, కనకంబరం, మల్లెలు, జాజులు,కాగడాలు, గులాబీ పువ్వులు మాత్రం ఈ ప్రాంతంలో రైతులు మాత్రం పండిస్తారు. ప్రస్తుతం పువ్వుల ధరలు ఇలా ఉన్నాయి.

చామంతి (కిలో) రూ.350, మేరీగోల్డ్ (కిలో) రూ.250, ఎల్లో బంతి (కిలో) రూ.70, కలకత్తాబంతి (కిలో)రూ.150, లిల్లీ (కిలో)రూ. 150, మల్లెలు (కిలో) రూ.500, జాజులు (కిలో) రూ.500 కాగడాలు (కిలో) రూ.600, కనకంబరం (బారు) రూ.130, దేశవాళీ గులాబీ (100పువ్వులు)రూ.100ధరలు పలికాయి.

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు

శాంతియుతంగా జరిగేందుకు సహకరించాలి

అదనపు బలగాలు వస్తున్నాయి

నగర ముఖద్వారాల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు

ఎస్పీ విశాల్‌గున్ని



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ విశాల్‌గున్ని

కాకినాడ క్రైం: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ప్రజలు సహకరించాలని ఎస్పీ విశాల్‌గున్ని విజ్ఞప్తిచేశారు. గురువారం సర్పవరం పోలీస్ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 29న పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అదనపు బలగాలను రప్పిస్తున్నామన్నారు. ఇప్పటికే సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. అక్కడ ప్రత్యేక అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగర ముఖద్వారాల్లో 12 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. రౌడీషీటర్లు, పాతనేరస్తులు సుమారు 200మందిని బైండోవర్ చేశామన్నారు. నగరంలోని 48 డివిజన్లకుగాను ఒక్కో డివిజన్‌లో 48మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌తో భద్రతను పటిష్టం చేస్తామన్నారు. ప్రత్యేక అధికారిగా తాను, నలుగురు అడిషనల్ ఎస్పీలు టీమ్‌గా ఏర్పడి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో క్రైం డీఎస్పీ ఎ.పల్లపురాజు, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ వి.దుర్గారావు, సిబ్బంది పాల్గొన్నారు.

28న సబ్‌జూనియర్స్ బాలుర హ్యాండ్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

కాకినాడ స్పోర్ట్స్: జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28న సబ్‌జూనియర్స్ బాలుర జిల్లా జట్టును ఎంపిక చేస్తున్నట్లు సంఘ కార్యదర్శి ఎన్.నరసింహమూర్తి గురువారం తెలిపారు. జగన్నాధపురంలోని ఎంఎస్ఎన్ చార్టీస్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మధ్యాహ్నం 2గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయన్నారు. ఈ ఎంపికలకు 1-1-2001తరువాత పుట్టిన వారు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు ఆధార్‌కార్డు, వయస్సు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు. ఎంపికైన జట్టు కృష్ణాజిల్లా జీ.కోడూరులో సెప్టెంబరు 2, 3 తేదీలలో జరిగేరాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా తరుపున పాల్గొంటారని తెలిపారు ఆసక్తిగల క్రీడాకారులు ఎంపికలు హాజరుకావాలని, వివరాలకు 9440528397లో సంప్రదించాలని కోరారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

రంపచోడవరం: మండలంలోని మర్రివాడ ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు మాదాసు జోజప్పకు ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం సన్మానసభ నిర్వహించారు. ఈసందర్భంగా మండల అభివృద్ధి అధికారి, సర్పంచ్ కారం సావిత్రిలు జోజప్ప దంపతులను పూలమాలలతో సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రభాకరరెడ్డి, ఉపాధ్యాయులు పి.రాజు, సీహెచ్.మురళి, డి.అనిల్, పి.వెంకన్నదొర, ఎం.ప్రసాద్‌రెడ్డి, ఎన్.గోపాల్‌రెడ్డి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



జోజప్ప దంపతులను సన్మానం

పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

వై.రామవరం: గిరిజన పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పలు జాగ్రత్తలు తీసుకో వాలని మండల ప్రత్యేకాధికారి, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీకే నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వై.రామవరం ఎంపీపీ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను, ఉపాధ్యాయులు పనితీరును పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులకు ఇస్తున్న పోషకాహారం, గుడ్లు పంపిణీ మొదలగు వాటిని తనిఖీచేసి సిబ్బందికి సూచనలిచ్చారు. మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి లోపాలు తలెత్తినా సహించేది లేదన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పీవో ఆదేశాలు అనుసరించి మండలంలో వారానికి రెండుసార్లు పలు శాఖల పని తీరును పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ యూసఫ్‌జిలానీ, ఎంపీడీవో బాపన్నదొర పాల్గొన్నారు.

భారీ వర్షం

వరరామచంద్రాపురం: మండలంలో గురువారం మధ్యాహ్నం నుంచి సుమారుగా మూడు గంటలు భారీ వర్షం పడింది. దీంతో చెరువులు కుంటలు నిండి, పొంగి ప్రవహించాయి. నెల రోజుల వ్యవధిలో ఇదే అతి పెద్ద భారీ వర్షం. విఆర్.పురం ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులపై మోకాళ్ల లోతు వర్షం నీరు ప్రవహించింది. మండలం నుంచి చింతూరు వెళ్లే ప్రధాన రహదారిలో అన్నవరం వాగుపై, జల్లివారిగూడెం వాగుపై నుంచి వర్షం నీరు ప్రవహించింది.

వర్షం రైతులకు ఊరట

వై.రామవరం: వై.రామవరంలో గురువారం కురిసిన వర్షం రైతులకు ఊరటనిచ్చింది. వ్యవసాయ పనులు ముమ్మరంగా చేస్తున్న రైతులకు గత పది రోజులుగా వర్షాలు లేక నిరుత్సాహ పడ్డారు. వర్షం సమృద్ధిగా కురవడంతో పలు చోట్ల వరి నాట్లు ప్రారంభించారు.

సోమవారం గ్రీవెన్స్ రద్దు

రంపచోడవరం: ఈనెల 28వ తేదీ ఐటీడీఏలో నిర్వహించే మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేశామని ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. గిరిజనులు ఈవిషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

విత్తనాల పంపిణీ

వరరామచంద్రాపురం: మండలంలోని గిరిజన, గిరిజనేతరులకు రేఖపల్లిలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం సబ్సిడీపై మినుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ కారం శిరమయ్య ప్రారంభించారు. నాలుగు కిలోల మినుముల ప్యాకెట్ అసలు ధర రూ.388. కాగా 30శాతం సబ్సిడీపై రూ.270కు ఇస్తారని, వ్యవసాయ శాఖ కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈఅవకాశాన్ని మండల గిరిజన, గిరిజనేతర రైతులందరూ వినియోగించుకోవాలని ఎంపీపీ కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ముత్యాల కుసుమాంబ, ఎంపీఈవోలు వంశీ, శివ, రైతులు మాదిరెడ్డి సత్యనారాయణ, వడ్లాది రమేష్ పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయంలో పోస్టుల భర్తీకి చర్యలు

రంపచోడవరం ఆర్డీవో రామ్మోహన్



ఆర్డీవో రామ్మోహన్

రాజవొమ్మంగి: తహశీల్దారు కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని రంపచోడవరం ఆర్డీవో ఎం.రామ్మోహన్ అన్నారు. ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆయన మొదటిసారిగా రాజవొమ్మంగి విచ్చేశారు. తహసీల్దారు కార్యాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈకార్యాలయంలో తహసీల్దారు, డిప్యూటీ తహసీల్దారు,సీనియర్, జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పది నెలలుగా గిరిజనులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని విలేకరులు ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్‌లో అధికారులు లేకుండా ఉన్నది ఒక్క రాజవొమ్మంగి తహశీల్దారు కార్యాలయమని మొదటే గుర్తించామన్నారు. దీనిపై పరిపాలన పరమైన ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని, శాశ్వత ప్రాతిపదికన అధికారులు, సిబ్బందిని నియమించాలని కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా తెలియజేశానన్నారు. త్వర లోనే ఈనియామకాలు చేస్తారన్నారు. వై.రామవరం తహసీల్దారు కార్యాలయంలో కూడా పూర్తి స్థాయిలో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తారని తెలిపారు. వాల్మీకుల కులధ్రువీకరణ పత్రాల మంజూరు జాప్యంతో అనేక మంది నిరుద్యోగ యువతి, యువకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రశ్నించగా ఉన్నతాధికారులతో ఈవిషయమై చర్చిస్తా మన్నారు. లోదొడ్డి పంచాయతీలో కొండపై నివాసం ఉంటున్న కోదు జాతి గిరిజనులకు కొండపోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు గతంలో ఆర్డీవో పటన్‌శెట్టి రవి రంగం సిద్ధం చేయగా ఆయన బదిలీతో ఆ ఊసే లేదని ఆయన దృష్టికి తీసుకురాగా ఈవిషయమై సమగ్ర దర్యాప్తుచేసి గిరిజనులకు న్యాయం చేస్తామని తెలిపారు. కులధ్రువీకరణ పత్రాలతో పాటు ఇతర సర్టిఫికెట్స్ అందజేయడంలో జాప్యం లేకుండా సత్వరమే ఇచ్చేలా ఆయా మండల అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎవరైనా వీటిలో ఇబ్బందులు పడితే నేరుగా తనకు తెలియజేయాలన్నారు. వీఆర్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజవొమ్మంగి శ్రీవెంకటేశ్వర సినిమా థియేటర్‌ను తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లు, నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఉపాధి హామీ పథకం, వెలుగు, ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల పనితీరు, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో వెంట ఎంపీడీవో కేఆర్ విజయ, ఆర్ఐ రమణ, ఏపీవో పీఏ రాజు, సిబ్బంది ఉన్నారు.

తొమ్మిదో తరగతిలో ఆంగ్ల తరగతుల ప్రారంభం



ఆంగ్లబాష తరగతి గదిని ప్రారంభిస్తున్న ఎంపీపీ

వరరామచంద్రాపురం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు గురువారం నుంచి ఇంగ్లీష్ మీడియం తరగతులను ఎంపీపీ కారం శిరమయ్య ప్రారంభించారు. ఇప్పటి వరకు ఈపాఠశాలలో ఎనిమిదో తరగతి వరకే ఆంగ్ల భాషను బోధిస్తున్నారు. డీఈవో ఫూల్ ఉపాధ్యాయులు ఉండడంతో జిల్లా విద్యా శాఖ అధికారులు తొమ్మిదో తరగతిని కూడా ఇంగ్లీష్ మీడియంలో అప్‌గ్రేడ్ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులకు ఆంగ్ల భాషను అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. ఈపాఠశాలలో చదువుకునే విద్యార్థులు తొమ్మిదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం చదువుకుని, పదో తరగతిలో ఇంగ్లీష్ మీడియం చదువుకునేందుకు విద్యార్థులు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. పదో తరగతికి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ముత్యాల కుసుమాంబ, ఎంఈవో లక్ష్మినారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబూరావు, పూనెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాలల అభివృద్ధికి తోడ్పడాలి: ఎమ్మెల్యే



గాంధీబాబును సన్మానిస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే రాజయ్య

వరరామచంద్రాపురం: ఏజెన్సీలోని గిరిజన బాలల అభివృద్ధికి తోడ్పడి, వారిని అన్నివిధాలా ఆదుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య అన్నారు. గురువారం రేఖపల్లిలోని ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రేఖపల్లిలో గాంధీబాబు స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసి, 32ఏళ్లుగా మన్యంలోని ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన చేసిన సేవల నేపథ్యంలో జిల్లా అధికారులు ఆయనకు మండల పీహెచ్‌సీల డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారన్నారు. ఆయన ఏజెన్సీలోనే కాకుండా జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందారన్నారు. ఇటీవల గాంధీబాబును రాష్ట్ర ప్రభుత్వం బాలల సంరక్షణ, రక్షణ రాష్ట్ర కమిషన్ సభ్యుడిగా ఎంపిక చేయడంపై ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు ఆయన సేవలను కొనియాడి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.రామలింగేశ్వరరావు, తహశీల్దార్ జీవీఎస్ ప్రసాద్, ఎస్ఐ రామకృష్ణ, ఎంపీపీ కారం శిరమయ్య, ఆచంటి శ్రీనివాసరావు, గొంది చంద్రయ్య, పూనెం సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఎస్సీ, బీసీ రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు



రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీపీ

ఎటపాక: మండల పరిషత్ సమావేశపు హాల్లో గురువారం ఎస్సీ, బీసీ రుణాల ఎంపిక కోసం నిర్వహిం చిన ఇంటర్వ్యూలు మొక్కుబడిగా సాగాయి. రుణాల ఎస్సీ, బీసీ లబ్ధిదారులు ఇంటర్వ్యూకు సంబంధిత పత్రాలతో హాజరైప్పటికీ ఆయా గ్రామాల పరిధిలోని బ్యాంకర్లు హాజ రుకాలేదు. ఎటపాకలో గురువారం నిర్వహించిన ఇంట ర్వ్యూలకు మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు 141 మంది దరఖాస్తు చేసుకోగా 98మంది హాజరయ్యారు. బీసీ కార్పొరేషన్ రుణాలకు 54మంది దరఖాస్తు చేసుకోగా 32 మంది హాజరయ్యారు. తోటపల్లి ఎస్‌బీఐ, నెల్లి పాక ఏపీజీవీబీ బ్యాంకర్లు రాకపోడవంతో ఎంపీడీవో రఘ రామారావు, వెలుగు ఏపీఎం సుధాకర్, ఎంపీపీ శ్యామలత సమక్షంలో ఎస్సీ,బీసీ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు చేశారు. ఇంటర్వ్యూలకు హాజరుకాని బ్యాంకు మేనేజర్లు రుణాల ఎంపిక, మంజూరు ఎలాచేస్తారని లబ్ధిదారులు ప్రశ్నించారు. మధ్యాహ్నం సీతాపురం ఏపీజీ వీబీబ్రాంచ్ మేనేజన్ నిశ్చల్ ఇంటర్వ్యూకు హాజరయ్యారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి: ఎంఈవో



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో బాలరాజు

ఎటపాక: గౌరిదేవిపేటసాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని గురువారం ఎంఈవో నీలి బాలరాజు సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య పెంచాలని వార్డెన్‌కు సూచించారు. సమీపంలోని గౌరిదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈవో సందర్శించారు. గుడ్ల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా మధ్యాహ్నం భోజనం పెట్టాలని, భోజనంలో క్రమం తప్పకుండా గుడ్లు వేయాలని నిర్వాహకులకు సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి, పాఠశాలలకు సకాలంలో రావాలని సూచించారు.విధుల్లో నిర్లక్ష్యంవహిస్తే సహించబోమని హెచ్చరించారు.

'మరుగుదొడ్డి నిర్మాణాలు పూర్తి చేయాలి'



మరుగుదొడ్డి నిర్మాణాలపై సిబ్బందితో సమీక్షిస్తున్న దృశ్యం

వై.రామవరం: వోడీఎఫ్ గ్రామాల్లో మరుగుదొడ్డి నిర్మాణాలు అక్టోబర్ 30వ తేదీలోపు పూర్తిచేయాలని, లేకుంటే ఉన్నతాధికారుల ఆదేశాలతో సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో బాపన్నదొర హెచ్చరించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల దత్తతాధికారులు, ఉపాధి సిబ్బంది, సర్పంచ్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మండల ప్రత్యేకాధికారి పీకే నాగేశ్వరరావు పాల్గొని పలు సూచనలిచ్చారు. మరుగుదొడ్డి నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరికీ మరుగుదొడ్డి మంజూరుచేసి, ఆరుబయట మలవిసర్జనను పూర్తిగా నియంత్రిం చాలన్నారు. మురుగుదొడ్డి నిర్మాణాల్లో ఆయా గ్రామ ప్రజలకు సహకరించేలా సర్పంచ్‌లు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ యూసఫ్‌జిలానీ, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

108లో శిశువు జననం

అడ్డతీగల: అడ్డతీగల మండలం ఏటిఆవల గ్రామం చాపరాతిపాలెంకు చెం దిన మడకం లక్ష్మి రెండో కాన్పు నొప్పులు రావడంతో గురువారం అడ్డతీగల ఆసుపత్రికి వచ్చింది. ఆసుపత్రిలో కాన్పు కష్టం కావడంతో మెరుగైన వైద్యంకోసం మైదాన ప్రాంతానికి రిఫర్ చేశారు. 108లో తరలిస్తుండగా అడ్డతీగలకు పది కిలోమీటర్లు వెళ్లినతర్వాత అడ్డపల్లి గ్రామం ఆమె ఆడ శిశువుకు జన్మనించింది.



పిడుగుపాటుకు కంప్యూటర్లు, విద్యుత్ పరికరాల ధ్వంసం

గంగవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో తాడిచెట్టుపై గురువారం మధ్యాహ్నం పిడుగు పడటంతో ఉపాధిహామీ పథకం కార్యాలయం మీసేవా కేంద్రంలో కంప్యూటర్లు, ప్రింటర్లు, మోడెమ్స్ పాడయ్యాయి. పలు గృహాల్లో ఫ్యాన్స్, టీవీలు కాలిపోయాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

కుండపోత వర్షం

దేవీపట్నం: మండలంలోని ఇందుకూరుపేట పరిసర గ్రామాల్లో గురువారం సాయంత్రం కుండపోతగా కురిసిన వర్షానికి జన జీవనం స్తంభించింది. చెరువులు వర్షపు నీటితో నిండుకుండల్లా మారాయి. కొండవాగులు పొంగి పొర్లాయి. రైతులు వర్షం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరి నాటు వేస్తున్న రైతులకు ఈవర్షం ఎంతో ప్రయోజనం కలుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి: ఏఎస్పీ

దేవీపట్నం: అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలని రంపచోడవరం ఏఎస్పీ నయాం అస్మీ అన్నారు. మండలంలోని చినరమణయ్యపేట పంచాయతీ దండంగిలో గురువారం పేద మహిళలకు, పురుషులకు చీరలు, పంచెలను ఆయన పంపిణీ చేశారు. ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. వినాయకచవితి పండుగను అందరూ ఘనంగా జరుపుకోవాలని, కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మధ్యాహ్నానికి బానిస కాకుండా పోషణకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. ఈసందర్భంగా గ్రామస్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాలీబాల్ కిట్ కావాలని యువకులు ఏఎస్పీని కోరారు. త్వరలో అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. దండంగి వాగుకు పోలీస్ శాఖ ద్వారా చేపట్టిన వంతెన నిర్మాణానికి సహకరించిన గ్రామస్థులను ఏఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. సామాజికసేవలో తమవంతు సహకారం అందించి తోడ్పాటు అందించిన వార్ని అభినందించారు. సీఐ వెంకటేశ్వర్రావు, ఎస్సై ఎన్.రాజు, కానిస్టేబుళ్ళ, గ్రామస్థులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణంలో ఎస్ఐ సేవలు భేష్ : ఏఎస్పీ

దేవీపట్నం: గోదావరినదిలో కలిసే సీతపల్లివాగు దండంగి వద్ద ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో చేపట్టిన వంతెన నిర్మాణాన్ని రంపచోడవరం ఏఎస్పీ నయాం అస్మీ గురువారం పరిశీలించారు. ప్రజాహితం కోసం సుమారు 50 గ్రామాల ప్రజల వాగుకష్టాలు తీర్చేందుకు వంతెన నిర్మాణం చేపట్టిన ఎస్ఐ రాజు సేవలు చిరస్మరణీయమని ఏఎస్పీ అస్మీ కొనియాడారు. గత సంవత్సరం దేవీపట్నం పర్యటనకు వచ్చిన ఎస్పీ రవిప్రకాష్ కు స్థానికులు సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పోలీస్‌శాఖ ద్వారా వంతెన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఎస్పీ రవిప్రకాష్ వేరే జిల్లాకు బదిలీ అయ్యారు. ప్రజలకు ఎస్పీ ఇచ్చిన హామీ మేరకు ఎస్ఐ రాజు వ్యయప్రయాసలు కోర్చి వంతెన నిర్మాణం పూర్తిచేశారు. ప్రజల మన్ననలను పొందారు. ఆదేవిషయంను ఏఎస్పీ గుర్తుచేశారు. సీఐ వెంకటేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.

గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు



మరిణమ్మ వారి ఆలయం వద్ద పూజలు చేస్తున్న గిరిజనులు

రాజవొమ్మంగి: వినాయకచవితి ఉత్సవాలకు ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో వీధివీధినా వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు వారం రోజులుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం విఘ్నేశ్వరుడిని విగ్రహాలను ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు చేశారు. రాజవొమ్మంగి ఆర్అండ్‌బి రహదారిని ఆనుకుని పోలీస్‌స్టేషన్ సమీపంలో 12అడుగుల విగ్రహం, 99ఉద్యోగుల కాలనీ రోడ్డులో ఏడు అడుగుల విగ్రహం, వెంకటేశ్వరాథియేటర్, గాంధీబొమ్మ సెంటర్, నూకాలమ్మ గుడివీధి తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను ప్రతి ష్ఠించేందుకు ఏర్పాట్లు చేశారు. మండపాలను విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు.

అప్పలరాజుపేటలో : గిరిజనుల ఆరాధ్యదైవమైన మరిఇమ్మ జాతర నిర్వహించేందుకు అప్పలరాజుపేట గిరిజనులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామానికి పొలిమేరలో వేప చెట్టు వద్ద వెలసిన మరిణమ్మ వారికి గిరిజన మహిళలు, పెద్దలు కొబ్బరి ఆకులతో పందిరి వేశారు. అమ్మవారి రూపానికి పసుపు, కుంకుమతోఅలకరించారు. గురువారం సాయం సంధ్యవేళ అమ్మవారి ఆలయం వద్దకు బోనాళతో గ్రామస్థు లందరూ జాతరగావెళ్లి పూజలునిర్వహించారు. ఈగ్రామంలో అధిక సంఖ్యలో ఉండే గదబ జాతి గిరిజనులు ఈజాతరలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తారు. తాతా, ముత్తాతాతల నుంచి ఈజాతర నిర్వహిస్తున్నట్లు గిరిజనులు తెలిపారు.

వినాయకచవితికి ఏర్పాట్లు

గంగవరం: వినాయకచవితిని పురస్కరించుకుని గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న వినాయకచవితి పందిళ్ల ఏర్పాట్లలో యువత నిమగ్నమయ్యారు. ఇళ్ల వద్ద పూజలు చేసుకునేందుకు పిల్లలు పత్రి, పుష్పాలు,కాయలు కోసం తిరుగుతూ వినాయక చవితి ఏర్పాట్లు చేసుకున్నారు.

నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..

ఎటపాక:మండలంలో వినాయకచవితి సందడి మొదలైంది. పల్లెల్లో చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మండలంలో ఎటుచూసినా వినాయక మండపాలు వెలిశాయి. వినాయక విగ్రహాలను మండపాల్లో ప్రతిష్టించేందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లుచేశాయి.నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆయా గ్రామాల ఆలయ కమిటీలు ఏర్పాట్లు పూర్తిచేశాయి. మండపాలను తోరణాలు విద్యుత్‌దీపాలతో అందంగా తీర్చిదిద్దారు.

గణపతి వేడుకలకు ఏర్పాట్లు

వై.రామవరం: మండలంలో పలుచోట్ల గణపతి నవరాత్రి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వై.రామవరం, పి.యర్రగొండ, పనసలపాలెం, చవిటి దిబ్బలు, యార్లగడ్డ తదితర గ్రామాల్లో వినాయకుని విగ్రహాల ప్రతిష్టాపనకు సిద్ధమవుతున్నారు. వినాయక చవితి సందర్భంగా ఆలయాలు ముస్తాబు చేస్తున్నారు.



గంగవరంలో వినాయకచవితి పందిళ్లను ఏర్పాటు చేస్తున్న యువత



ఎటపాక గన్నవరంలో సిద్ధమైన వినాయక చవితి మండపం

ఏజెన్సీలో ఆదివాసీల సమస్యలు పరిష్కరించండి



కమిషనర్ పద్మకు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌కు ఏఎస్‌పీఏటీఏ నాయకుల విన్నపం

ఎటపాక: ఏజెన్సీలో ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఏటీఏ నాయకులు గురువారం విజయవాడలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ పద్మకు విన్న వించారు. ఈమేరకు ఆమెకు లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, ఏటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కణితి శేఖర్ మాట్లాడుతూ 2016 ప్రత్యేక డీఎస్సీలో నకిలీ ఎస్టీ పత్రాలతో ఉద్యోగం పొందిన వారి నియామకాలపై విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆదివాసీ ఉపాధ్యాయులకు జీవో 3కి విఘాతం కలగకుండా ఏజెన్సీ ప్రాంతాన్ని యూనిట్‌గా ఏకీకృత సర్వీస్ రూల్స్ వర్తింపచేయాలన్నారు. గ్రేడ్-2 తెలుగు పండిట్, హిందీ పండిట్, పీఈటీలను గ్రేడ్-1 ఉద్యోగులుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. జీవో68 ప్రకారం జోన్-2 పరిధిలోని ఎంపీహెచ్ఏస్ పదోన్నతులు ఏజెన్సీలో ఎస్టీ వారితోనే భర్తీ చేయాలన్నారు. ఏజెన్సీలో గిరిజనేతరులు అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని, వాటిపై స్థానిక అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పైసమస్యలపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ పద్మ హామీ ఇచ్చినట్లు శ్రీను తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏటీఏ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు, తెల్లం రాములు, ఎస్.రాజులు, కుంజా రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'పీసా చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి'



సదస్సులో మాట్లాడుతున్న పీసా రాష్ట్ర మానటరింగు అధికారి

చింతూరు: షెడ్యూల్ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా ప్రజాప్రతినిధులు పీసా చట్టంపై అవగాహన కలిగి ఉండా లని పీసా రాష్ట్ర మోనటరింగ్ అధికారి త్రినాధరావు పేర్కొన్నారు. గురువారం గూడూ రులో సర్పంచ్ గౌరమ్మ అధ్యక్షతన నిర్వహిం చిన పీసా చట్టంపై అవగాహన సదస్సులో ఆయన మాట్లా డారు. పీసా రాజ్యాం గబద్ధమైన వ్యవస్థ అని, ప్రభుత్వ పాలనలో అంతర్భా గమన్నారు. పీసా చట్టం ప్రకారం స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు నిర్ణ యాలు చేయ అధికారం, తనిఖీ చేయ అధికారం, నియంత్రణ అధికారం కలిగి ఉంటారన్నారు. ఈమేరకు షెడ్యూల్ పరిధిలో ప్రతి ప్రజాప్రతినిధి పీసా చట్టంపై అవగాహన కలిగి ఉంటే పాలనలో సత్ఫలితాలు సాధించే అవకా శం ఉందన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో పి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ తేజేశ్వరరావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, కూనవరం ఎంపీడీవో సత్యనారాయణ మూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎరువు తయారీపై శిక్షణ

రంపచోడవరం: గిరిజన జీవనోపాధి కోసం ఐటీడీఏ, ఆన్‌ఫీల్డ్ ఇన్‌సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో దేవీపట్నం మండలం దొనలంకపాలెంలో కొబ్బరి పొట్టుతో ఎరువు తయారీ చేయు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆన్ ఫీల్డ్ఇన్ సంస్థ మేనేజర్ డి.ఎన్.కీర్తనకుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చిలకమామిడిలో ఎరువు తయారీచేసి మార్కెటింగ్‌కు సిద్ధంగా ఉన్నారు. కార్యక్రమంలో ఆన్‌ఫీల్డ్ ఇన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ అప్పసాని, గిరిజన యువత శిక్షణ కోఆర్డినేటర్లు ఎస్ఆర్.మూర్తి, కె.వెంకట్రావు, సర్పంచ్ పామలేటి చంద్రమ్మ, సూపర్‌వైజర్లు పి.బాలరాజు, ఎం.జగదీష్‌కుమార్, బి.కీర్తిప్రియ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు

రాజవొమ్మంగి: మండలంలోని అప్పలరాజుపేట నుంచి కిమ్మల గెడ్డ గ్రామం వరకు నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును క్వాలిటీ కంట్రోల్ అధికారులు గురువారం తనిఖీ చేశారు. ఆ శాఖ డీఈ రమాదేవి ఆధ్వర్యంలో బృందం తనిఖీలు చేసింది. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రూ.1.50 కోట్లతో 4.6కిలో మీటర్ల రోడ్డును నిర్మించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు రోడ్డు నిర్మాణ శాంపిల్స్ సేకరించారు. సబ్‌డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న తారు రోడ్లకు క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట రంపచోడవరం ఏఈఈ రహీం, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ డీఈ డేవిడ్ రాజ్, ఏఈలు ప్రవీణ్, మహేశ్వరరావు ఉన్నారు.

డ్రమ్‌సీడర్‌పై అవగాహన

అడ్డతీగల: డ్రమ్‌సీడర్ ద్వారా విత్తనాలు నాటే పద్ధతిపై ప్రజలకు వ్యవసాయ శాఖాధికారులు అవగాహన కల్పించారు. పీఎన్ కెఎస్‌వై పథకంలో భాగంగా మండలంలోని నిమ్మలపాలెం గ్రామ సమీపంలోడ్రమ్‌సీడర్‌ద్వారా క్షేత్రప్రదర్శన నిర్వహించారు. డ్రమ్ సీడర్ ద్వారా విత్తనాలు నాటడంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చన్నారు. వరుసక్రమంలో విత్తనాలు నాటడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. 40శాతం విత్తనాలు ఆదా చేసుకోవచ్చన్నారు. చీడపీడల నివారణ ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. బీటీఎం నీలిబాబూరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

యాంటీర్యాగింగ్‌పై అవగాహన

అడ్డతీగల: ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా శిక్షలు తప్పవని సీఐ ఆకుల మురళీకృష్ణ పేర్కొన్నారు. అడ్డతీగల ఆశ్రమ పాఠశాల, అనూప్ కాలేజీ, అడ్డతీగల ప్రభుత్వ కళాశాలలో సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు సీఐ వివరించారు. భవిష్యత్ ఉన్న విద్యార్థులు చదువు, ఆటలపై శ్రద్ధ చూపించాలన్నారు. కార్యక్ర మంలో ఎస్ఐ గణేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

‘బెల్టు’ తీయరా?

- రోడ్డు పక్కనే మద్యంషాపులు
- పొంచివున్న ప్రమాదాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

ముమ్మిడివరం: బెల్ట్‌షాపుల ద్వారా మద్యాన్ని యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. బెల్ట్‌షాపులను నియంత్రించాల్సిన ఎక్సైజ్, పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదు. నెలవారీ మామూళ్లు అందడంతో వారికి అండగా నిలుస్తున్నారు. ముమ్మిడివరం మండలంలో వందకు పైగా బెల్ట్‌షాపులు ఉన్నట్టు అంచనా. మండలంలో పది మద్యం షాపులకు లైసెన్స్ ఉండగా ఇప్పటివరకు తొమ్మిది ఏర్పాటుచేశారు. ముమ్మిడివరం మార్కెట్ ప్రాంతంలో మూడు, క్రాపచింతలపూడిలో రెండు, కొత్తలంక, అయినాపురం, అనాతవరంలో, మహిపాలచెరువు-పోతుకుర్రు రోడ్డులో ఒక్కొక్క మద్యంషాపు ఏర్పాటుచేశారు. వీటన్నింటికీ రూమ్ పర్మి ట్ ఉండడంతో అవి బార్లను తలపిస్తున్నాయి. షాపుల ఆవరణలో షెడ్లు వేసి లూజు విక్రయాలు చేస్తున్నారు. పాస్ట్‌ఫుడ్ సెంటర్లను కూడా ఏర్పాటుచేయడంతో మద్యంప్రియులు క్యూ కడుతున్నారు. కొత్తలంక రోడ్డు మార్కెట్ సెంటర్‌లో రహదారి మార్జిన్‌ను ఆక్రమించి షాపు నిర్వహిస్తున్నారు. ప్రజాప్రతినిధుల ఫిర్యాదుమేరకు ఆర్డీవో ఆ షాపుపై చర్యలకు తహసీల్దార్‌ను ఆదేశించారు. ముమ్మిడివరం-ముక్తేశ్వరం రోడ్డు షాపు వద్ద ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్రాపచింతలపూడి రోడ్డులో ఏర్పాటుచేసిన మద్యం షాపు రోడ్డు మలుపునకు ఎదురుగా ఉండడంతో అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే రోడ్డుకు అతిదగ్గరలో మద్యంషాపులను ఏర్పాటుచేశారు. స్టేట్ హైవేకు 220 మీటర్లు, జాతీయరహదారికి 500 మీటర్లలోపు మద్యంషాపులు ఏర్పాటుచేయరాదనే కోర్టు ఆదేశాలున్నా స్టేట్ హైవే రోడ్లకు అనుసంధానంగా ఉన్న ముమ్మిడివరం-ముక్తేశ్వరం రోడ్డును రూరల్ రోడ్డుగా చూపుతూ షాపులు ఏర్పాటుచేశారు. స్టేట్ హైవేకు అనుసంధానంగా ఉన్న రూరల్ రోడ్డులో షాపులను కొనసాగిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ముమ్మిడివరం-ముక్తేశ్వరం రోడ్డు మలుపులో ఏర్పాటు చేసిన మద్యం షాపు

బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రెండు కొత్త పథకాలు



రాణి శ్రీనివాస శర్మ

అమలాపురం టౌన్: బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం మరో రెండు కొత్త పథకాలను అమలులోకి తీసుకొచ్చిందని గురువారం జిల్లా బ్రాహ్మణ కార్పొరేషన్ కో ఆర్డినేటర్ రాణి శ్రీనివాసశర్మ తెలిపారు. ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా కశ్యప ఆహార, ఆశ్రమ పథకాలను ప్రవేశపెట్టినట్టు వివరించారు. పేదబ్రాహ్మణుల సంక్షేమంకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఇప్పటికే బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులనుంచి వృద్ధుల వరకు ఎన్నెన్నో పథకాలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు కశ్యప పథకం కింద నెలకు రూ.వెయ్యి పెన్షన్ అందజేస్తారన్నారు. వృద్ధాశ్రమంలో ఉం టున్న బ్రాహ్మణులకు నెలకు రూ.3వేల చొప్పున సాయం అందిస్తున్నామన్నారు. కశ్యప పథకం కింద మరింతమందికి లబ్ధి చేకూర్చాలన్న లక్ష్యంతో మరో రెండు పథకాలను ప్రా రంభించామన్నారు. ఇటీవల నిర్వహించిన సర్వే ఆధారంగా భర్త వదిలేసి ఎటువంటి ఆధారం లేకుండా ఒంటరిగా జీవిస్తున్న మహిళలకు, వృద్ధాశ్రమంలో ఉంటున్న బ్రాహ్మణులకు ఎన్టీఆర్ భరోసాలో పెన్షన్ తీసుకుంటున్నప్పటికీ అదనంగా మరో రూ.2వేలు అందించాలని కార్పొరేషన్ నిర్ణయించిందన్నారు. ఇందుకు కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబా బు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్యలను ఆయన అభినందించారు. ఈ నెల 31లోపు సంబంధి త పత్రాలతో ఈ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని శ్రీనివాసశర్మ సూచించారు.



ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న డిపో మేనేజర్ సీతారామకృష్ణ

బస్సులో మరిచిన ల్యాప్‌టాప్ విద్యార్థినికి అందజేత

తుని: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ ఈ నెల 21న ల్యాప్‌టాప్ మర్చిపోయిన విద్యార్థినికి దాన్ని భద్రపర్చిన అధికారులు అందించారు. బెల్లంకొండ కు చెందిన చల్లాబత్తుల శృతి పండూరు వెళ్లేందుకు కాకినాడలో తుని డిపో బస్సు ఎక్కింది. దిగేటప్పుడు రూ. 40వేలు విలువైన ల్యాప్‌టాప్‌ను బస్సులో మర్చిపోయింది. దిగిన వెంటనే గుర్తొచ్చి ఆర్టీసీ సూపరింటెండెంట్ చల్లారావును ఫోన్‌లో సంప్రదించింది. ఆయన ఆ సమాచారాన్ని టిక్కెట్‌పై ఉన్న వివరాల ఆ .దారంగా ఆ కండక్టర్‌కు చేరవేశారు. దీంతో కండక్టర్ సూర్యకుమారి భద్రపర్చి అధికారులకు అందించింది. విద్యార్థిని తండ్రి శ్రీనివాసరావుకు గురువారం డిపో మేనేజర్ సీతారామకృష్ణ తదితరులు అందించారు.

పాముకాటుకు యువకుడి మృతి



మృతుడు మధు

కడియం: పాముకాటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మాధవరాయుడుపాలెంలో జరిగినట్టు పోలీసులు తెలిపారు. పాలెం గ్రామానికి చెందిన శనివాడ మధు(22) ఈనెల 23న రాత్రి 7గంటల సమయంలో తన ఇంటి వద్ద ఇటుకలగుట్టపై ఉన్న గోనెసంచిని తీస్తున్నాడు. ఇం తలో పాము కరిచింది. కేకలు వేయగా కుటుంసభ్యులు, స్థానికులు వచ్చి పాముకాటుకు గురైన మధును 108 అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ అదే రోజు మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. ఏఎస్‌ఐ రమణమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాపేశ్వరం టు హైదరాబాద్

- ఫిల్మ్‌నగర్ లడ్డూ అలంకరణ పూర్తి
- ఊరేగింపుతో తరలింపు

మండపేట: వినాయక చవితి వేడుకలలో ఇరు రాష్ట్రాలలోను సందడి చేసే తాపేశ్వరం సురుచి లడ్డూ గురువారం హైదరాబాద్ తరలివెళ్లింది. ఉదయం నుంచి మండపేటకు చెందిన సూక్ష్మ కళాకారుడు లడ్డూపై తుది మెరుగులు దిదాడు. ఆకర్షనీయంగా తయారైన లడ్డూను ప్రజల సందర్శనార్థం సురుచి ఆవరణలో ఉంచారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి లడ్డూను దర్శించుకున్నారు. ఎంతో ఆకర్షనీయంగా అందరిని ఆకట్టుకునేలా లడ్డూ రూపొందింది. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్‌లో ఉన్న విఘ్నేశ్వర ఆలయానికి 500 కిలోల లడ్డూను, జూబ్లీహిల్స్‌లో ప్రసిద్ధి చెందిన పూరిజగన్నాథస్వామి ఆలయానికి 100 కిలోల లడ్డూను సిద్ధం చేశారు. వీటిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గ్రామంలో ఊరేగించారు. అనంతరం హైదరాబాద్ తరలించారు. జిల్లాలో బిక్కవోలు, అయినవిల్లి ఆలయాలతో పాటు రామచంద్రపురం ధఫేదర్ విఘ్నేశ్వర పందిరి 25 కిలోల చొప్పున లడ్డూ పంపారు. సుమారు 900 లడ్డూలు ఒక్కొక్కటి ఐదు కిలోల చొప్పున రెండు అడుగులు దాటి మట్టి విగ్రహాలు ప్రతిష్టించే మండప నిర్వాహకులకు అందించారు. లడ్డూలతోపాటు మొక్కలను అందజేసి తొమ్మిది రోజుల పాటు స్వామి పాదాల చెంతన ఉంచి మొక్కలను పవిత్ర ప్రదేశాలలో నాటాలని సురుచి అధినేత పోలిశెట్టి మల్లిబాబు కోరారు. పర్యావరణ పరిరక్షణకు మేలు చేసే కార్యక్రమాలను నిర్వహించమే సురుచి లక్ష్యమని ఆయన చెప్పారు. లడ్డూల తరలింపులో సురుచి పీఆర్వో ఉప్పలపాటి రామభద్రరాజు (వర్మ), మేనేజర్ ఎవీవీ.శంకర్, ఇన్‌చార్జ్ కుక్స్ సిహెచ్.మల్లేశ్వరరావు, జే.బఫ్ఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడి మృతి



పెద్దాపురం రూరల్: ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన పెద్దాపురం మం డలం గోరింటలో గురువారం జరిగినట్టు పోలీసులు, స్థానికులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన సూర్యభట్ల సాంబమూర్తి (62) ఉదయం బహిర్భూమికని వెళ్లి ఇంటికి వచ్చేందుకు రోడ్డు దాటుతుండగా దివిలి వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఢీ కొనడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఎస్‌ఐ కృష్ణభగవాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతిని మోసగించిన వ్యక్తిపై కేసు

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరానికి చెందిన ఓ యువతిని అదే గ్రామానికి చెందిన యువకుడు మోసగించాడని యువతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. పి.గన్నవరానికి చెందిన పి.ఫణికుమార్(25) పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి తన ఇష్టానికి వ్యతిరేకంగా అనుభవించి గర్భవతిని చేశాడని యువతి ఫిర్యాదులో పేర్కొంది. పెళ్లి చేసకోమని అడిగితే కులాలు వేరని, రూ.3లక్షలు కట్నంగా ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు యువతి తెలిపింది. యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని, డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ కేసు దర్యాప్తు చేశారని ఎస్‌ఐ పి.వీరబాబు తెలిపారు.

39 పశువులతో రెండు వాహనాల సీజ్



స్వాధీనం చేసుకున్న పశువులు

గంగవరం: గంగవరం మీదుగా అక్రమంగా రవాణా చేస్తున్న 39 పశువులతో కూడిన వాహనాలను సీజ్ చేసినట్టు అడ్డతీగల సీఐ మురళీకృష్ణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గంగవరం ఎస్‌ఐ రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో వాహ నాల తనిఖీ జరుగుతుండగా విశాఖజిల్లా అరకు నుంచి 39 పశువులతో రెండు వాహ నాల్లో తరలిస్తుండగా వాటిని నిలిపివేసి తనిఖీ చేశామన్నారు. పశువులను వ్యాన్లలో కుక్కి కనీసం నీరు, గడ్డి కూడా ఏర్పాటు చేయలేదన్నారు. పశువులను ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న పశువులను పశ్చిమగోదావరిజిల్లా దొమ్మేరు గోశాలకు తరలిస్తామన్నారు. ఎవరైనా పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్య క్రమంలో ఏఎస్‌ఐ ఆంజనేయులు, హెచ్‌సీలు రామకృష్ణ, సత్యనారాయణ, సూరిబాబు తదితరులున్నారు.

ఆవు దాడిలో వృద్ధురాలి మృతి



మృతురాలు ఆండాలమ్మ

తునిరూరల్: ఆవుదాడి చేయడంతో వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన తుని మండలంలోని దొండవాకలో జరిగింది. రైతు కూలీ తిప్పల ఆండాలమ్మ వ్యవసాయ పనులు ముగించుకుని వస్తుండగా ఆవు పొడవడంతో కొమ్ములు పక్కభాగంలో గుచ్చుకుని తీవ్ర రక్త స్రావమై మృతి చెందింది. ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి శవపంచనామా నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మన్యంలో మూడు పీహెచ్‌సీలకు షోకాజ్ నోటీసులు

రంపచోడవరం: మన్యంలో మాతా శిశుమరణాల రేటును తగ్గించడం, రోగులకు వైద్యసేవలు అందించడంలో వెనక బడినందుకు మూడు పీహెచ్‌సీలకు ఐటీడీఏ పీవో ఎఎస్ దినేష్‌కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. లక్ష్యాలలో వెనుక బడిన పెదగెద్దాడ, పిడతమామిడి, గుర్తేడు పీహెచ్‌సీలకు నోటీసులిచ్చారు.

భర్తపై వేడినీళ్లతో దాడి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో గురువారం భర్తపై అనుమానంతో ఓ భార్య వేడి నీళ్లతో దాడి చేసింది. నగరంలోని చర్చిపేటకు చెందిన టి.విజయరత్నం, మణి భార్యభర్తలు. భర్తపై అనుమానంతో భార్య మణి ఇంట్లో కాగుతున్న వేడి నీళ్లను మీద పోసేసింది. దీంతో గాయపడిన విజయరత్నాన్ని బంధువులు రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గోదావరిలో దూకి ‘పశ్చిమ’వాసి మృతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం గోదావరిలో దూకి పశ్చిమగోదావరి జిల్లా చాగల్లుకు చెందిన ఓ వ్యక్తి మృతి చెందాడు. చాగల్లుకు చెందిన అల్లం నరేష్(29) వెల్డర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్యభర్తల మధ్య గొడవలు జరగడంతో మనస్తాపం చెందిన నరేష్ రాజమహేంద్రవరం రోడ్డు కం రైలు వంతెన పై నుంచి గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. గురువారం అతడి మృతదేహం దొరికింది. దీంతో ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

మాకు ఎలాగూ పండుగ లేదు..మీరైనా చేసుకోండి

● వినాయక చవితి రోజున పాదయాత్రకు ప్రయత్నించను
● ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో గడపండి
● పోలీసులకు ముద్రగడ పద్మనాభం విజ్ఞప్తి

కిర్లంపూడి: "మాకు ఎలాగూ పండుగలు లేవు..కనీసం మీరైనా చేసుకోండి..అందరూ ఇంటికి వెళ్లి కుటుంబంతో ఆనందంగా గడపండి, వినాయక చవితి రోజున పాదయాత్రకు రాను, అందరూ ఇళ్లకు వెళ్లండి" అంటూ కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పోలీసులతో అన్నారు. యథావిధిగా గురువారం ఆయన పాదయాత్రకు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడారు. శనివారం నుంచి తిరిగి పాదయాత్రకు సన్నద్ధమవుతానని చెప్పారు. పోలీసులంతా ధీమాగా ఇళ్లకు వెళ్లి వినాయకచవితి జరుపుకోవచ్చునని చెప్పారు. అనంతరం ఆయన ఇంటి గేటు ముందు దీక్షా శిబిరంలో నిరసన తెలిపారు. రాజమహేంద్రవరం, భీమవరం, రామచంద్రపురం, పిఠాపురం, కోలంక తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కాపులు తరలివచ్చి సంఘీభావం తెలిపారు. మినర్వా, ఎస్‌వీఎస్ కళాశాల విద్యార్థులు ముద్రగడ దీక్షా శిబిరానికి వెళ్లి మద్దతు ప్రకటించారు. వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాశ్, గౌతు స్వామి, బొండా వెంకటరమణ, గణేశుల రాంబాబు, లక్ష్మణరావు పాల్గొన్నారు. ముద్రగడ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా సాయంత్రం 5 గంటల వరకు శిబిరంలోనే ఉన్నారు.


పోలీసులకు అభివాదం తెలుపుతున్న ముద్రగడ, కాపు నేతలు

రిజర్వేషన్‌పై మొద్దు నిద్ర వీడాలి

ఓబీసీ వర్గీకరణకు కేంద్రం పావులు కదుపుతున్నా రాష్ట్రంలో సీఎం చంద్రబాబు మాత్రం బీసీ రిజర్వేషన్‌పై మాత్రం సీఎం చంద్రబాబు బుద్ధి తెచ్చుకోవాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అన్నారు. నిరసన దీక్షలో ముద్రగడ మాట్లాడుతూ కాపు జాతిపై చంద్రబాబు సవతితల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నారన్నారు. రిజర్వేషన్ల పెంపు, వర్గీకరణకు సంబంధించి కొన్ని రాష్ట్రాలు, కేంద్రం తక్షణ చర్యలు తీసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర పోతోందన్నారు. ఉద్యమం ఉధృతంగా ఉన్నా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోవడం దారుణమన్నారు. నిరవధిక పాదయాత్ర, నిరసన దీక్ష కొనసాగుతుందని ముద్రగడ స్పష్టం చేశారు. విశాఖ అర్బన్ కాపు సంఘం ఆధ్వర్యంలో కాపు జేఏసీ నేత తోట రాజీవ్, అధిక సంఖ్యలో మహిళలు కిర్లంపూడి రహదారిపై ఆందోళన నిర్వహించారు. వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, శ్రీకాకుళం వైసీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి తదితరులు ముద్రగడకు మద్దతు పలికారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి


మంటలలో కాలిపోయిన దృశ్యం


దుర్గాదేవి(ఫైల్‌ఫోటో)

● అనుమానంతో తరచూ వేధిస్తున్న భర్త
● హత్యా? ఆత్మహత్యా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు

అమలాపురంటౌన్: అమలాపురానికి చెందిన అడ్డాల దుర్గాదేవి(30) అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. 20వ వార్డు పరిధిలోని కొంకాపల్లి ఎత్తురోడ్డులోని రేకుల షెడ్డులో పూర్తిగా దగ్ధమై కనిపించింది. అయితే ఆమెది ఆత్మహత్యా లేక హత్య అనేది తెలియాల్సి ఉంది. పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ అందించిన వివరాలు ప్రకారం. దుర్గాదేవి, అడ్డాల రమేష్ ఆరేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారికి చరణ్(5), గౌతమ్(3) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. రమేష్ ఆటో నడుపుతుంటాడు. అయితే కొద్ది కాలం నుంచి దుర్గాదేవి ఎవరితోనే ఫోన్‌లో మాట్లాడుతుందని రమేష్ అనుమానం పెంచుకున్నాడు. దీంతో తరచూ ఆమెను శారీరకంగా హింసిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి దుర్గాదేవి సోదరుడు ఇంటికి వచ్చాడు. అప్పటికే భార్యాభర్తలు ఇద్దరూ గొడవ పడుతున్నారు. దీంతో అతను కొద్దిసేపు ఉండి వెళ్లిపోయాడు. అనంతరం రాత్రి 9 గంటల సమయంలో దుర్గాదేవి ఉంటున్న రేకులషెడ్డులోని గది నుంచి మంటలు వచ్చాయి. ఇది సమీపంలోని రాంబాబు కుటుంబ సభ్యులు గుర్తించి స్థానికులతో కలిసి వెళ్లి చూశారు. అయితే అప్పటికే దుర్గాదేవి మృతిచెందింది. పిల్లలు ఆరు బయట పడుకోవడంతో ప్రమాదం తప్పింది. అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్‌తో కలిసి సీఐ శ్రీనివాస్, సిబ్బందితో వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పక్కగదిలో రక్తపు మరకలను గుర్తించారు. సంఘటన జరిగిన తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. దుర్గాదేవి కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుందా లేక హత్యచేసిన అనంతరం కిరోసిన్ పోసి నిప్పంటించారా అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. దుర్గాదేవి సోదరుడు మట్టా రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

సిత్రాలు సూడరో..




ఆశీర్వదిస్తాను గానీ..అమ్మా!మనది తమిళనాడు కాదు..తెలుగుదేశం..
28వ డివిజన్‌లో హోంమంత్రి

మన గుర్తు తెలుసుకదమ్మా!
28వ డివిజన్‌లో మంత్రి పితాని సత్య నారాయణ, ఎంపీ రామ్మెహన్‌నాయుడు



33వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎంపీ అవంతి శ్రీనివాస్



38వ డివిజన్ వైసీపీ అభ్యర్థికి ప్రచారం చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద సినీ నటుడు విజయచందర్



అదే డివిజన్..అదే విగ్రహం వద్ద రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు



41వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి



ఓటరన్నకు షేక్‌హ్యాండ్.. 38వ డివిజన్‌లో మాజీ కేంద్ర మంత్రి పళ్లంరాజు



ఇల్లు శుభ్రం మీది..వార్డు శుభ్రత నాది
2వ డివిజన్‌లో వైసీపీ అభ్యర్థిని..



ఎదురెదురు.. 50 వ డివిజన్‌లో అటు కాంగ్రెస్-ఇటు టీడీపీ ప్రచార రథాలు





చిన్నారుల కోసం.. టీడీపీ టోపీలు



ప్రచారంలో అన్నగారు (డూప్లికేట్)



సైకిల్ వెలుగులు



ఏ సందర్భాన్ని వదులుకోరు..
వర్షం వస్తే.. గొడుగు కూడా పసుపుదనమే..

తెలుగుదేశం..హైటెక్ ప్రచారం

రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, జిల్లా, ఇతర జిల్లా ఎమ్మెల్యేలతో ముందడుగు



50వ డివిజన్‌లో సైకిల్ కటౌట్‌తో వినూత్న ప్రచారం

కాకినాడ కార్పొరేషన్ : నగర కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి ఇంకా మూడు రోజులు మాత్రమే మిగిలి ఉంది. టీడీపీ ఆది నుంచి ఒక ప్రత్యేక ఒరవడి, వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రచారంలో కొత్తకొత్త ఎత్తుగడలు, ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని సంప్రదాయాన్ని కొనసాగిస్తూ.. వెళుతోంది. ఎప్పటిలాగే మంత్రులు హోటల్‌కి వెళ్లి వేడివేడి దోశలు వేసి ఓటర్లకు పెడుతున్నారు. అదే సమయంలో తమ ప్రసంగాలను సెల్ ఫోన్లలోరికార్డింగ్ చేసి..ఆన్‌లైన్‌లో పెడుతున్నారు. గతంలో అయితే ఒక వీధిలో ప్రసంగం అయ్యాక..మరో సెంటర్‌లో ఇవే మాటలను.. పదేపదే అప్పజెప్పినట్లు చెప్పాల్సి వచ్చేది. ఇప్పుడంత టెన్షన్ లేదు. ఒక ప్రసంగంలో మిస్ అయ్యాయనుకున్న అంశాలు.. రికార్డింగ్‌లో ఉంటున్నాయి. అవి ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమవుతున్నాయి. ఆండ్రాయిడ్ సెల్‌ఫోను, సోషల్ మీడియాను దృష్టిలో పెట్టుకొని.. వారు ప్రచార వ్యూహాలను రూపొందించుకుంటున్నారు. ఎక్కడ వెనుకబడి ఉంటే అక్కడికి.. ఒకరి తర్వాత ఒకరు వెళుతున్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన టీడీపీ నేతలు రోజుకు ఇద్దరు ముగ్గురు వచ్చి వార్డుల్లో తిరుగుతున్నారు. ప్రచార సామగ్రిలో కూడా వర్షం వస్తే పసుపు గొడుగులు, పిల్లలకు పసుపు టోపీలు, పసుపు కాన్వాయ్ వాహనాలు..ఇలా ఎక్కడ చూసినా పసుపు జెండాలతో.. అంతా పసుపు మయంగా నగరాన్ని మార్చివేశారు.



సెల్‌ఫోన్‌లో రికార్డింగ్..ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం..
ప్రసంగాల ప్రచారంలో నూతన ఒరవడి

ఎన్నికల 'మత్తు' మ(ము)ందు జాగ్రత్తలు

ఎన్నికలు రేపనగా ముందు రోజు రాత్రి నోట్ల కట్టలు.. మద్యం సీసాలు తెరుచుకోవడం సహజం. ఈసారి నగర పాలక సంస్థ ఎన్నికలకు మద్యం విషయంలో కొంతమంది అభ్యర్థులు ముందే మేల్కొన్నారు. గడిచిన నాలుగు రోజుల నుంచే మద్యం పంపిణీ చేస్తున్నారు. తమ అనుచర గణంలో మందు పడనిదే.. ముందుకు కదలని కొంతమంది ఉన్నారు..వారి విషయంలో లోటు రాకుండా అభ్యర్థులు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాయంత్రమైతే చాలు.. నగరంలో విశాల ప్రాంగణాల్లో నెలకొల్పిన వైన్‌షాప్‌లు కమ్ బార్‌ల ముందు బారులు తీరుతున్నారు. అభ్యర్థులు ముందుగానే డబ్బులు చెల్లించి టోకెన్లు తీసుకుంటున్నారు.. అవి కార్యకర్తలకు, ప్రచారకర్తలకు, వ్యూహకర్తలకు ఇస్తున్నారు. అలా వారు వెళ్లి దర్జాగా కూర్చుని..టోకెను ఇవ్వగానే.. గ్లాసులు గలగలమంటూ వస్తున్నాయి. ఖాళీ అవుతున్నాయి.

ఇలా ఒక పరిస్థితి ఉంటే.. కొన్ని డివిజన్లలో ఓటర్లకు మద్యం పంపిణీ యథేచ్ఛగా సాగుతోంది. మరికొన్ని డివిజన్లలో మద్యం హోల్‌సేల్‌గా కొనుగోలు చేసి నిల్వ ఉంచుతున్నారు. పగలంతా ప్రచారంలో అలసిపోయిన మందు ప్రియులకు చీకటి పడేసరికి.. వారికి కావాల్సినంత మద్యం అందిస్తున్నారు. అభ్యర్థుల వెంట తిరిగే అనుచరులకే కాకుండా తమ డివిజన్‌లలో పేద వర్గాలకు చెందిన ఓటర్లు అధికంగా ఉన్న ప్రాంతాల్లో మద్యం అలవాటు ఉన్న వారిని గుర్తించి వారికి రోజూ మందు, ముక్క ఏర్పాటు చేస్తున్నారు. ఆ ప్రాంతంలో ఓట్లు తమకే వేయించాలని వారిని తమ దారికి తెచ్చుకునే పనిలో డబ్బులున్న నేతలు పడ్డారు.

కాకినాడ (ఆంధ్రజ్యోతి)



విభేదాలు మున్సిపల్ వర్సెస్ రెవెన్యూ!

కాకినాడ అర్బన్

కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణలో ఆది నుంచి..స్పష్టత కొరవడిన నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియకు.. సన్నాహాలు చేస్తున్న ప్రస్తుత సమయంలో మున్సిపల్, రెవెన్యూ వర్గాల మధ్య సమన్వయం కొరవడి స్వల్ప విభేదాలు నెలకొంటున్నాయి. తత్ఫలితంగా సమయపాలన కరువై అధికార విధుల్లో తీవ్ర జాప్యం ఏర్పడుతోందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. బుధవారం అర్ధరాత్రి వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై కార్పొరేటర్ అభ్యర్థులకు అవగాహన కల్పించడంలో రెండు శాఖల అధికారుల మధ్య వివాదం నెలకొంది. ఎన్నికల ఏర్పాట్లలో ఎంతో అనుభవం ఉన్న రెవెన్యూ అధికారులు, ఎన్నికల అనుభవం ఏమాత్రం లేని మున్సిపల్ ద్వితీయ శ్రేణి అధికారులు పాఠాలు చెప్పడాన్ని సహజంగానే వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే అధికారుల వైఖరిపై కలెక్టర్ కార్తికేయమిశ్రా సైతం ఆగ్రహం చెంది సదరు ఎంపీడీవో అడపా వెంకటలక్ష్మిని సస్పెండ్ చేసిన విషయం విదితమే. దీంతో అధికారుల మధ్య సఖ్యత కుదిర్చేందుకు పలువురు ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నప్పటికీ ఎన్నికల ఏర్పాట్లు రోజురోజుకూ రూపు మారడంతో విభేదాల మధ్యనే పోలింగ్ ఏర్పాట్లు జరుగుతుండటంతో అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





చవితి పందిళ్లకు..ప్రచార సెగ!

కాకినాడ అర్బన్: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల కోలాహలం ఒకవైపు... వినాయక చవితి పందిళ్ల హడావుడి మరోవైపు.. ఒకవైపు తమ డివిజన్‌లో పోటీ చేస్తున్న నాయకుడికి జేజేలు పలుకుతూ పార్టీ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొంటుండగా, మరోవైపు చవితి పందిళ్లకు గణపతి విగ్రహాలు తరలిస్తూ 'గణపతి బొప్పా మోరియా'అంటూ నినాదాలు చేస్తున్నారు. ఇవి రెండూ గురువారం నగరంలోని ప్రధాన రహదారుల్లో పయనించడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఒకవైపు సెంటిమెంట్, మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు కావడంతో ట్రాఫిక్‌ను సరిదిద్దాల్సిన పోలీసులు సైతం మౌనం దాల్చాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో ఆ రోడ్డున వెళ్లే వాహనదారుల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. దీంతో ఎవరికి వారు సర్దుకుపోతున్నారు. 'తమ్ముడిది! మన పార్టీయే! సమస్యలేదు ' ఒక పార్టీ వారంటున్నారు..మరోపార్టీ వారు వస్తే.. చవితి ఉత్సవాల్లో మరొక వ్యక్తి ముందుకువచ్చి..ఈ పార్టీ మనదే..! మనోళ్లే అని చెబుతున్నారు. ఇలా వ్యవహారధోరణితో సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకుంటున్నారు.

జగన్‌ని చూస్తే ప్రజలు భయపడుతున్నారు

కార్మిక మంత్రి పితాని

కాకినాడ సిటీ: సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రజల్లో భయాందోళన నెలకొందని కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. కాకినాడలో ప్రచారానికి వచ్చిన ఆయన గురువారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబును కాల్చిచంపాలని, ఉరితీయాలని, రాళ్లతో కొట్టాలని నంద్యాల ఎన్నికల ప్రచారంలో జగన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రజల్లో అభద్రతాభావం నెలకొందన్నారు. తండ్రిలాంటి చంద్రబాబు పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం జగన్‌కు తగదన్నారు. తద్వారా కాకినాడ ఎన్నికల్లో ఆ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు.ప్రజాస్వామ్యంలో నాయకులు విలువలతో వ్యవహరించాలన్నారు. రాజకీయాల్లో తప్పులు చేయడం సహజమని, ప్రభుత్వంపై సద్విమర్శలు చేయాలని, బురద చల్లడం సరికాదన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో రెబల్స్‌పై రెండు పార్టీల నాయకులతో చర్చించి నిర్ణయాన్ని ప్రకటిస్తామన్నారు.

ఓటర్లు అభివృద్ధి కోరుకుంటున్నారు..

కాకినాడలో టీడీపీ గెలుపు ఖాయం: ఎంపీ కొనకళ్ల నారాయణరావు

కాకినాడ సిటీ: ముఖ్యమంత్రి చంద్రబాబు మూడేళ్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఈ నేపథ్యంలో వచ్చిన నంద్యాల, కాకినాడ ఎన్నికల్లో అభివృద్ధే టీడీపీని గెలిపిస్తుందని మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు. కాకినాడలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆయన గురువారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల సంక్షేమం కోసం టీడీపీ అనేక పథకాలు అమలు చేస్తూ వారిని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకువస్తోందన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారని సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని ప్రస్తావించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. బీసీ సామాజికవర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తోందన్నారు. కాకినాడలో టీడీపీ విజయానికి అన్నివర్గాల వారు మద్దతు తెలపాలన్నారు.

అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలోను టీడీపీ, బీజేపీ విజయం సాధిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. కాకినాడ ఓటర్లు విజ్ఞతతో వ్యవహరించి అభివృద్ధి మంత్రానికి నిర్ణయాన్ని తెలపాలన్నారు. సాంకేతిక విద్యా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అభివృద్ధి చేసే ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కు టీడీపీకే ఉందన్నారు. అభివృద్ధి అడ్డుకునే వైసీపీకి లేదన్నారు. టీడీపీ బీసీల కంచుకోట అన్నారు. బీసీ సంక్షేమానికి అనేక కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయిస్తున్నామన్నారు. ఈరోజున హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటు చేయడం వల్ల ప్రతి ఇంటిలో ఇంటికి ఒకరు సాఫ్ట్‌వేర్‌ఉద్యోగి ఉన్నారని..అందంతా చంద్రబాబు ముందు చూపు ఫలితమేనని, అలా హైటెక్ ఉద్యోగాలు పొందిన ప్రతి ఇంటిలో సభ్యులు టీడీపీకే ఓటు వేస్తారని అన్నారు.

What is "Reverse Repo" ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above
2. **Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these
3. **'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between __________**
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days
4. **What is "Repo"?**
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these
5. **What is "Reverse Repo" ?**
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these
6. **Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these
7. **As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these
8. **When Economic Survey Vol.2 was released?**
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these
9. **Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these
10. **What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these
11. **Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
a) Soft Power: Incredible India 2.0;

BANK PO/ CLERKS EXAM SPECIAL

b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above
12. **Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these
13. **Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (Eols) till inviting of financial bid. AM consists of which of the following?**
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these
14. **The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%
15. **86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large barrowers?**
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these
16. **The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?**
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these
17. **How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days
18. **When Asset Quality Review (AQR) exercise was undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these
19. **CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count
20. **In the abbreviation WALR, the letter W stands for what?**
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these
21. **All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these
22. **Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Derivatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these
23. **Who are eligible to issue CPs (Commercial Papers)?**
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these
24. **The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these
25. **Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .**
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these
26. **The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) d	4) b	7) b	12) a	17) a	22) d
2) b	5) c	8) c	13) d	18) b	23) d
3) c	6) d	9) a	14) b	19) b	24) b
		10) a	15) c	20) b	25) c
		11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్‌ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్ఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఎ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ
2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010
3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854
4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచిన రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర
5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా
6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958
7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్
8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు
9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956
10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961
11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు
12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో
13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం
14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు
15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఎరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్
16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923
17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973
18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు
19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను భాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ
20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా
21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు
22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు
23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అస్సాం
25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు
26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా
27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు
29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు
30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్
31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగుళూరు బి) సేలం సి) సూరత్ డి) కల్లి
32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్
33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ
35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్
36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ
37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా
38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అస్సాం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక
39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్
40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

1) డి	7) ఎ	13) బి	20) డి	27) ఎ	34) సి
2) సి	8) బి	14) సి	21) బి	28) సి	35) సి
3) బి	9) ఎ	15) బి	22) ఎ	29) బి	36) డి
4) సి	10) బి	16) ఎ	23) డి	30) సి	37) డి
5) బి	11) ఎ	17) బి	24) సి	31) సి	38) సి
6) ఎ	12) సి	18) డి	25) సి	32) డి	39) ఎ
		19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ ఖాళీలు: 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ ఖాళీలు: 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్టకు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఏఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఏఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ ఖాళీలు: 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియాలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో ఖాళీలు: 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంఎస్/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియాలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియాలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు ఖాళీలు: 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపెడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపెడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

బీసీ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

రౌతులపూడి: బీసీ రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం స్థానికఎంపీడీవో కార్యాలయంలో బ్యాంకు అధికారులు, కమిటీ మెంబర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మేనేజరు సురేష్, ఎంపీడీవో రాధకృష్ణకుమారిలు సర్టిఫికెట్లు పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో చెన్నాడ సత్తిబాబు, రాపర్తి రామకృష్ణ, వాసిరెడ్డి బాస్కరబాబుపాల్గొన్నారు.


లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

విజిలెన్స్ విచారణ

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం గ్రామంలో మినరల్స్ సంస్థ గురువారం విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారు. స్థానిక రాముడు చెరువు సమీపంలో ఉన్న కోరల్ మినరల్స్‌సంస్థపై విజిలెన్స్ అధికారులు ఈ విచారణ నిర్వహించారు.

ప్రధానోపాధ్యాయుల సమావేశం

ప్రత్తిపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత హైస్కూల్స్‌కు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్న ఈ సమావేశంలో ఎంఈవో రాజబాబు మాట్లాడుతూ పాఠశాల విద్యాకమిటీల ఏర్పాటుకు సన్నద్ధం కావాలన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

ఏలేశ్వరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుబంధ సంస్థ బ్రాహ్మణ కార్పొరేషన్ నిరుపేదల సంక్షేమంకోసం నూతనంగా ప్రవేశపెట్టిన మరో రెండు పింఛన్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మండల శ్రీవేదగాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అవసరాల కిషోర్ పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం ఏలేశ్వరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక ఆహార, ఆశ్రమ పథకాలు ప్రవేశపెట్టి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు నెలకు రూ.వెయ్యి వంతున పింఛన్ సదుపాయం కల్పిస్తున్నారన్నారు. ఇటీవల నిర్వ హించిన సర్వే ఆధారంగా భర్త వదిలేసి ఎటువంటి ఆధారంలేక జీవితాన్ని సాగిస్తున్న ఒంటరి మహిళలకు, వృద్ధాశ్రమంలో ఉంటున్న బ్రాహ్మణులకు ఎన్టీఆర్‌భరోసా పింఛన్ రూ.వెయ్యితోపాటు అదనంగా బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా మరో రూ.2వేలు పింఛన్ సొమ్ము అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈనెల 31వతేదీలోగా ఆన్‌లైన్‌లో బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాచరి నాగ మృత్యుంజ యశర్మ, వాడ్రేవువిశ్వసుందరరావు, ఉడతల రమణారావు, వైశేఖర్, నాగసిద్ధాంతి, వి.సత్య రామగోపాల్ పాల్గొన్నారు.

విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడి మృతి

ప్రత్తిపాడు:మండలంలోని ఉత్తరకంచి గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు కోడి వెంకట్రావు(82) గురువారం మృతి చెందారు. మండలంలోని ధర్మవరం, లంపకలోవ జడ్పీ ఉన్నత పాఠశాలలో పీఈటీగా వెంకట్రావు పనిచేశారు. వెంకట్రావు నాలుగు రోజులుగా అస్వస్థతకు గురికావడంతో అతని కుమారుడు కోడి శ్రీనివాస్ కాకినాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. మండల విద్యాశాఖాధికారి రాజబాబు, సీఆర్పీ రాంజీప్రసాద్, ఉపాధ్యాయులు, కోడి వెంకట్రావు మృతికి సంతాపం తెలిపారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఆనందో బ్రహ్మ
జయశ్రీ	అర్జున్‌రెడ్డి

కత్తిపూడి:

సత్యనారాయణ	నేనే రాజు నేనే మంత్రి

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

చవితి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు



అమ్మకానికి సిద్ధంగా పత్రి, పువ్వులు, పండ్లు, వినాయక విగ్రహాలు

ఏలేశ్వరం: వినాయకచవితి ఉత్సవాల నిర్వాహణకు ఏలేశ్వరం మండలంలో ఘనంగా ఏర్పాట్లుచేశారు. తొమ్మిది రోజులపాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో మున్సిపల్ పట్టణంతోపాటు రూరల్ మండల గ్రామాల్లోని గణనాథుల విగ్రహాలు నెలకొల్పేందుకు చలువ పందిళ్లు నిర్మించి పువ్వులు, వస్త్రాలు, విద్యుద్దీపాలతో అలంకరించిన మండపాలు సిద్ధం చేశారు. నిర్వాహకులు పోటీపడి ఐదడుగుల నుంచి 35అడుగుల ఎత్తువరకు గణేశుని విగ్రహాలు ప్రతిష్ఠించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. మరోవైపు చవితి పూజకు సంబంధించి ఏర్పాటుచేసిన వివిధ రకాల పత్రిలు, పువ్వులు, పండ్లు, తోరణాలు, గణనాథుని విగ్రహాలు వంటి వివిధ వస్తువుల విక్రయ దుకాణాలతో పట్టణంలోని బాలాజీచౌక్ సెంటర్, హనుమాన్‌సెంటర్, మార్కెట్ వీధులు సందడిగా కనిపించాయి. వారపుసంత తోడవడంతో వందలాది మంది కొనుగోలు దారులతో ఆయా జంక్షన్లు కిటకిటలాడాయి.

వినాయక పూజలకు సిద్ధం

ప్రత్తిపాడు: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణపతి పూజలకు గ్రామాలు సిద్ధమయ్యాయి. మండలంలోని ప్రతి గ్రామంలోను వాడవాడలా గణపతి విగ్రహాల మండపాలు ఏర్పాటుచేశారు. గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలోభాగంగా ప్రత్తిపాడు మార్కెట్ గురువారం సాయంత్రం వినాయక పూజా సామాగ్రి కొనుగోలుతో కళకళాడింది. పూలు, పండ్లు, పత్రి, వినాయక బొమ్మల దుకాణాలు కొనుగోలుదారులతో సందడిగా మారాయి.


ప్రత్తిపాడులో వినాయక పూజాసామాగ్రి దుకాణం

శ్మశానవాటిక నిర్మాణం కోరుతూ రేపు నిరాహార దీక్ష

• దళిత గిరిజన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌పాల్

ఏలేశ్వరం: పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, దళిత క్రైస్తవ, గిరిజన, బడుగు, బలహీనవర్గాల కుటుంబాల్లో చనిపోయిన వ్యక్తుల దహనక్రియలు నిర్వహించేందుకు శ్మశానవాటిక నిర్మించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఈనెల 26న ఆత్మఘోష నిరాహార దీక్ష చేపడుతున్నట్లు గిరిజన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రెడ్డి ఆనంద్‌పాల్ తెలిపారు. ఈమేరకు గురువారం ఏలేశ్వరంలో వివిధ కుల, ప్రజాసంఘాల నేతలతో నిర్వహించిన శ్మశానవాటిక సంరక్షణ సంఘం సమావేశంలో ఆనంద్‌పాల్ మాట్లాడారు. పట్టణంలోని దిబ్బలపాలెం, అంబేద్కర్‌నగర్, శబరిపేట, గొల్లలమెట్ట, క్వారీకాలనీ ప్రాంతాల్లోని నివాసముంటున్న వందలాది కుటుంబాలు తమ చనిపోయిన బంధువుల అంత్యక్రియలు పూర్తిచేసేందుకు అవసరమైన శ్మశానవాటిక లేకపోవడంతో దశాబ్దాల కాలం నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. శ్మశానవాటిక నిర్మాణం కోరుతూ గొల్లలమెట్ట క్వారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంవద్ద ఈనెల 26న చేపట్టే నిరాహార దీక్షకు కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వాసా రాజబ్బాయి, ఆనందబాబు, నూకరాజు, దొండపాటి నాగేశ్వరరావు, వై.అర్జునరావు, కె.పోతురాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రాథమిక వైద్యానికి జీవో జారీపై హర్షం

ఏలేశ్వరం: గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలందించే ఆర్ఎంపీ, పీఎంపీఎస్ వైద్యాధికారుల సేవలకు గుర్తింపు, చట్టబద్ధత కల్పిస్తూ టీడీపీ ప్రభుత్వం జీవో ఉత్తర్వులు విడుదల చేయడంపై ఏలేశ్వరం మండల బీసీక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. గురువారం ఏలేశ్వరంలో జరిగిన అసోసియేషన్ మండల సమావేశంలో అధ్యక్షుడు బీవీ నరసింహమూర్తి, కార్యదర్శి ఆర్.శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముం దు ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు ఆర్ఎంపీ, పీఎంపీలకు ఆరు నెలలపాటు శిక్షణ ఇచ్చి పారామెడికల్ వైద్యులుగా గుర్తింపు ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీచేయ డంపై ముఖ్యమంత్రితో పాటు వైద్య ఆరోగ్యశాఖా మంత్రి కామినేని శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈఉత్తర్వులవల్ల రాష్ట్రంలో 70వేలమంది ప్రాథమిక వైద్యులకు జీవనోపాధి కలుగుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.రామస్వామి, ఎం.జనార్ధన్, ఎంవై నాయుడు, పి.సదాశివ, ఇ.సూరిబాబు తదితర అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.


ఏలేశ్వరంలో జరిగిన సమావేశంలో హర్షం వ్యక్తం చేస్తున్న బీఎంపీఎస్‌లు

న్యాయవాదుల ఆందోళన

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు కోర్టువద్ద గురువారం న్యాయవాదులు ఆందోళన నిర్వహించారు. స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. 2012ముందు కేసులన్నీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రెండోరోజు గురువారం ఆందోళన కొనసాగించారు. ఈ ఆందోళనలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా వీర్రాజు, నాయకులు బుగతా శివ, వెంకట్రావు, మల్లేశ్వరరావు, నాగేంద్రరాజు, గంగాధర్, రాజాల చిట్టిబాబు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడు కోర్టువద్ద ఆందోళన చేస్తున్న లాయర్లు

ముద్రగడకు మద్దతుగా విద్యార్థుల ఆందోళన

ప్రత్తిపాడు: ముద్రగడకు మద్దతుగా ప్రత్తిపాడుకు చెందిన మహిళలు, విద్యార్థులు, బాలలు గురువారం ఆందోళన నిర్వహించారు. ప్రత్తిపాడు నుంచి కిర్లంపూడి పాదయాత్రగా కంచాలు మోగిస్తూ తరలివెళ్లారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతిచ్చి కాపులను బీసీలలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.


ప్రత్తిపాడుకు చెందిన చిన్నారులు, మహిళలు కంచాలతో ఆందోళన చేస్తున్న దృశ్యం

వాలీబాల్ కోర్టు, రన్నింగ్ ట్రాక్‌ల ఏర్పాటు

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.4.60లక్షలతో వాలీబాల్ కోర్టుతోపాటు వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారు. గడచిన రెండురోజులుగా ఈ పనులు ముమ్మరంగా చేపట్టారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఈపనులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఒమ్మంగి, ప్రత్తిపాడు, చింతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక్కో పాఠశాలకు రూ.4.60లక్షల ఫైబడి నిధులతో క్రీడాకోర్టులు, రన్నింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఉపాధి అధికారులు తెలిపారు.

'పనులు పారదర్శకంగా ఉండాలి'

శంఖవరం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వ్యక్తిగత మరుగుదొడ్లు, పలు అభివృద్ధి పనులను నిర్వహిస్తుందని వాటిని నిర్వహించడంలో ఉపాధి సిబ్బంది పారదర్శకతను చూపాలని ప్రాజెక్టు డైరెక్టర్ శ్యామల అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జూలై 2016 నుంచి జూన్ 2017వరకు జరిగిన ఉపాధి పనులకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడు తూ గత ఏడాది 3కోట్ల 30లక్షల అభివృద్ధి పనులు జరిగాయని, వీటి లో వ్యక్తిగత మరుగుదొడ్లు, గ్రావెల్, కొత్తరోడ్ల నిర్మాణాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. సభలో ఉపాధి పనులపై కొంతమంది ఫిర్యాదు చేయడంతో వాటిని పరిశీలించి తగిన విచారణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీను, జడ్పీటీసీ బచ్చల గంగ, బద్ది రామారావు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.


సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

ఘనంగా పైడితల్లి జాతర

కిర్లంపూడి: మండలంలోని జగపతినగరంలో పెట్రోల్‌బంక్ పక్కన ఉన్న పైడితల్లి జాతర గురువారం రాత్రికి ఘనంగా జరిగింది. అమ్మ వారి జాతర మహోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. జాతరలో గరగనృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.



బొజ్జ గణపయ్య పండగకు సంసిద్ధం





చవితి ఉత్సవాలకు తరలుతున్న గణనాథులు, కిర్లంపూడిలో పూజా పత్రి విక్రయాలు

జగ్గంపేట/కిర్లంపూడి/గండేపల్లి/గోకవరం: మెట్ట గ్రామాల్లో వినాయకుడి ఆలయాలు సుందరంగా అలంకరిస్తున్నారు. చలువపందిళ్లు, మామిడాకుల తోరణాలతో శోభాయమంగా విద్యుద్దీపాలంకరణలు ఏర్పాటు చేస్తున్నారు. వీధుల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు పందిళ్ల నిర్వహణ చేపడుతున్నారు. మార్కెట్‌లన్నీ గురువారం కళకళలాడాయి. పండ్లు, పువ్వులు, వినాయక విగ్రహాలు, పత్రిలు, దండలు కొనుగోలు చేయడానికి జనం మార్కెట్లకు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం వినాయక విగ్ర హాలు నెలకొల్పి ప్రత్యేక పూజలు చేపట్టేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. జగ్గంపేటలో గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం గణపతి మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేములకొండ జోగారావు, మామిళ్లపల్లి అయ్యప్ప, చంద్రమౌళి వెంకటశాస్త్రి, మాజీజడ్పీటీసీ తాండ్రోతు రామారావు, రవి తదితరులున్నారు.





పత్రి అమ్మకాలు



జగ్గంపేటలో కురుస్తున్న వర్షం



అన్నదానం నిర్వహిస్తున్న చిత్రం

కొత్తపేటలో అన్నదానం

కిర్లంపూడి: మండలంలోని జగపతినగరం కొత్తపేటలో శ్రీకృష్ణుడి ఆలయం వద్ద గురువారం భారీ అన్నదానం నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి ముగింపు ఉత్సవాలు పురస్కరించుకుని ఆలయ కమిటీ నిర్వహించిన అన్నదానంలో చుట్టుపక్కల భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.



మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న చిత్రం

దైవ భావంతో పుణ్యకార్యాల్లో పాల్గొనాలి

కోరుకొండ శ్రీ చైతన్య సంఘం నిర్వాహకులు

గోకవరం: దైవ భావంతో పుణ్యకార్యాలు చేయడం మానవ కర్తవ్యమని కోరుకొండ శ్రీ చైతన్య సంఘం నిర్వాహకులు కళ్యాణం అప్పారావు ఉద్బోధించారు. మండలంలోని వెదురుపాకలో చవితి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆయన వినాయక విగ్రహాలను, తులసి మొక్కలను భక్తులకు పంపిణీ చేశారు. అప్పారావు మాట్లాడుతూ అనేక మతాలు, సంప్రదాయాలు, ఆచారాలకు సత్కర్మలే ప్రధాన భూమిక పోషిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను పంపిణీ చేసి తద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానన్నారు.



మేఘావృతమైన ఆకాశం

మెట్టలో భారీ వర్షం

జగ్గంపేట/కిర్లంపూడి/గండేపల్లి/గోకవరం: మెట్ట ప్రాంతాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై ఎడతెరిపి లేని వర్షం పడింది. దాదాపు గంటన్నర పాటు వర్షం కురవడంతో రహదారులన్నీ జలమయంతోపాటుగా డ్రైన్లన్నీ ఉప్పొంగాయి. ఈ వర్షం రైతులకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుంది. వినాయకచవితి పురస్కరించుకుని పందిళ్ల నిర్వహణ, పండ్లు, పత్రి అమ్మకాల్లో కొంత ఇబ్బంది ఏర్పడింది. అమ్మకం, కొనుగోలుదారులు అవస్థలు పడ్డారు.



కిర్లంపూడిలో..



అవగాహన కల్పిస్తున్న ఏసీ మారుతి

లబ్ధిదారులకు రూ.13.80 లక్షల రుణాలు

గండేపల్లి: మండలంలో స్త్రీనిధి ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రూ.13.80 లక్షల రుణాలు మంజూరైనట్టు ఏసీ మారుతి తెలిపారు. వెలుగు కార్యాలయంలో గురువారం ఐదు మండలాలకు చెందిన ఏపీఎంలు, సీసీలకు సమావేశం ఏర్పాటు చేశారు. లబ్ధిదారులను ఎలా ఎంపికచేయాలనే అంశంపై అవగాహన కల్పించారు. చంద్రన్న బీమా రెన్యు వల్ చేయించుకోవాలన్నారు. కొత్తగా ఎవరినైనా చేర్పించ వచ్చన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్స్, రుణాల రికవరీ వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీఎంలు వెంకట్, ప్రశాంతి, సుశీల గ్రేస్, చిన్నబాబు, సన్యాసిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రుణాల కోసం ఇంటర్వ్యూలు

జగ్గంపేట రూరల్: మండలంలోని మల్లిశాల ఆంధ్రా బ్యాంకులో గురువారం బీసీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు జరిగాయి. మల్లిశాల, తిరుమలాయపాలెం, గోకవరం, వెంగయ్యమ్మపురం, రాజపూడి, గోవిందపురం, కృష్ణవరం గ్రామాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు జరిగాయి. జగ్గంపేట 115 మంది, గోకవరం 150 మంది లబ్ధిదారులు హాజరయ్యారు. కార్యక్రమంలో మేనేజర్ ఎల్.నూకరాజు, సిబ్బంది ఉన్నారు.



ఓనమ్ ఉత్సవం

‘ఆదిత్య’లో ఓనమ్ ఉత్సవాలు

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలో చదువుతున్న కేరళ విద్యార్థులు ఓనమ్ ఉత్సవాలు నిర్వహించారు. ఓనమ్ పురస్కరించుకుని సంప్రదాయబద్ద దుస్తులు ధరించి ముగ్గులు, పిండివంటలతో సందడి చేశారు. వైస్ చైర్మన్ ఎన్.సతీష్‌రెడ్డి వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. వారికి అలంకరణ, వాయిద్య పరికరాలను, ప్రత్యేక పిండివంటలను సమకూర్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రామకృష్ణారావు, ప్రొఫెసర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ కె.రవిశంకర్, డాక్టర్ దివాకర్ పాల్గొన్నారు.

• సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్-1	వివేకం
స్క్రీన్-2	జయ జానకి నాయక
రాజవేణి	వీఐపీ 2
కృష్ణవేణి	గౌతమ్‌నంద
వెంకటరత్నం	మోహనాంగి
శ్రీ నాగేశ్వరా	అర్జున్‌రెడ్డి

గణపతి నవరాత్రులు సక్రమంగా నిర్వహించుకోవాలి: ఎస్ఐ

జగ్గంపేట: గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు సక్రమంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ ఆలీఖాన్ అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో సమావేశమయ్యా రు. ఆలీఖాన్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనం గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నార న్నారు. తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ఉత్సవాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు. పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు ఉత్సవాలపై దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. క్రైమ్ రేటు, శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు.



విద్యుదాఘాతంతో తాటాకిళ్లు దగ్ధం


గండేపల్లి: మండలంలోని ఉప్పలపాడుకు చెందిన పంజాబి వెంకటలక్ష్మి తాటాకిళ్లు గురువారం విద్యుదాఘాతానికి దగ్ధమైంది. విషయం తెలుసుకున్న జగ్గంపేట అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలుఆర్పేశారు. అప్పటికే మంటల ధాటికి వస్తువులన్నీ దగ్ధమయ్యాయి. దీంతో రూ.2 లక్షల ఆస్తినష్టం జరిగినట్టు అంచనా. అగ్నిప్రమాదంతో వెంకటలక్ష్మి కుటుంబం రోడ్డున పడింది. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



లిటిల్స్


Littles

తూర్పుగోదావరి ● శుక్రవారం, 25 ఆగస్టు 2017



వినాయక చవితి శుభాకాంక్షలు

టంగ్ ట్విస్టర్స్





1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.

మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.







మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.

మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

రంగులు వేయండి



ఔనా!



ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.


తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



వ్యూహాలకు పదును

(ఒకటవ పేజీ తరువాయి)

టెన్షన్‌గా టెన్షన్‌గా ఉన్నారు. గెలుపు వ్యూహాలపై టీడీపీ, వైసీపీ, బీజేపీ నేతలు స్థానిక నేతలతో అర్ధ రాత్రి వరకు కూర్చుని చర్చలు జరుపుతున్నారు. గెలుపు కోసం సీరియస్‌గా వ్యూహాలు రూపొందించుకునే పనిలో నిమగ్నమయ్యారు.

వైసీపీకి రెబల్స్ దెబ్బ..

వైసీపీతో పోలిస్తే టీడీపీకి రెబల్స్ తక్కువగానే ఉంది. మూడు డివిజన్లలో మాత్రం రెబల్స్ ప్రాబల్యం కన్పిస్తోంది. వైసీపీకి మాత్రం రెబల్స్ దెబ్బ గట్టిగా తగిలేలా కన్పిస్తోంది. 16 డివిజన్లలో వైసీపీ అభ్యర్థులకు రెబల్స్ బెడద ఆందోళన కలిగిస్తోంది. ఇద్దరు కోఆర్డినేటర్ల మధ్య ఆధిపత్య పోరుతో ఏడెనిమిది డివిజన్లలలో వైసీపీ అభ్యర్థుల విజయావకాశాలపై ప్రభావం చూపుతుందని ఆ పార్టీ నేతలే ఆందోళన చెందుతున్నారు. ఇక ఎన్నికలలో అభ్యర్థుల తరపున ప్రచారానికి టీడీపీ, వైసీపీలు పొరుగు జిల్లాలు, ఇతర ప్రాంతాల నుంచి నేతలను రప్పించారు. పశ్చిమగోదావరి, విశాఖపట్నం జిల్లాల నుంచి ఎక్కువగా నేతలు దిగారు. టీడీపీ అభ్యర్థుల తరపున పది మంది మంత్రులు కాకినాడలో రెండ్రోజులుగా ప్రచారం చేస్తున్నారు. ఓ ఇరవై, పాతిక మంది ఎమ్మెల్యేలు, ఇతర నేతలు టీడీపీ తరపున విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. బీజేపీ తరపున ఇప్పటికే మంత్రి మాణిక్యాలరావు విస్తృత ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం బీజేపీ మహిళా నేత పురందేశ్వరి.. బీజేపీ తొమ్మిది డివిజన్లలోనూ ప్రచారం చేయడానికి కాకినాడ వస్తున్నారు.

చంద్రబాబు, జగన్, రఘువీరా రేపు రాక

టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు, వైసీపీ అధ్యక్షుడు జగన్, పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి 26వ తేదీన కాకినాడ తరలివస్తున్నారు. శనివారం 3.15 గంటల నుంచి 8 గంటల వరకు చంద్రబాబు నాగమల్లితోట జంక్షన్, డీమార్ట్ సెంటర్, జగన్నాథపురం వెంకటేశ్వరస్వామి టెంపుల్, సినిమారోడ్, శారద మార్కెట్, బానుగుడి సెంటర్‌లోనూ వద్ద రోడ్‌షోలలో పాల్గొంటారు. జగన్ కూడా 26 ఉదయమే కాకినాడకు చేరుకుని రోడ్‌షో నిర్వహిస్తారు. ఇంకోపక్క రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి కూడా కాకినాడ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ఆటంకాలు తొలగినట్టే!

(ఒకటవ పేజీ తరువాయి)

ఉన్నాయి. రెండేళ్ల కిందటే రూ.300 కోట్లు మంజూరయ్యాయి. ఈ ఏడాది మార్చి1న టెండర్లు పిలిచారు. నలుగురు గుత్తేదారుల టెండర్లు దాఖలు చేశారు. కానీ సాంకేతిక కారణాల వల్ల వాటిని తెరవలేదు. గురువారం పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు.. రాజానగరం మండలంలోని పలువురు రైతులు, రోడ్డు విస్తరణ వల్ల భూమి కోల్పోయే వారిని పిలిచి, అవార్డ్ ఎంక్వయిరీ నిర్వహించారు. దీంతో ఈ రోడ్డు విస్తరణ పనులకు విఘ్నాలు తొలగినట్టేనని అధికారులు భావిస్తున్నారు.



అవార్డ్ ఎంక్వయిరీకి హాజరైన రైతులు

విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ పథకంలో భాగంగా రాజానగరం వద్ద 16వ నంబర్ జాతీయ రహదారి నుంచి సామర్లకోట, అక్కడ నుంచి కాకినాడకు ఏడీబీ నిధులతో ఫోర్ లేన్ రోడ్డు నిర్మించడానికి పూనుకున్న సంగతి తెలిసిందే. దీనికి రూ.300కోట్ల నిధులు శాంక్షన్ అయ్యాయి. రాజానగరం నుంచి సామర్లకోట వరకూ ఇప్పటికే ఏడీబీ రోడ్డు ఉంది. దానిని నాలుగు లేన్ల రోడ్డుగా విస్తరించడానికి నిర్ణయించారు. ఇవి మొదటి ఫేజ్‌లో చేయవలసిన పనులు. 2వ దశలో సామర్లకోట నుంచి కాకినాడ వరకూ నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణం చేస్తారు. రాజానగరం వద్ద గోదావరి జిల్లాల్లోనే తొలిసారిగా ట్రంపెడ్ బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదించారు. రాజానగరం వద్ద హైస్కూల్ సెంటర్‌లో 16వ నంబర్ జాతీయ రహదారి మీద ఈ బ్రిడ్జి నిర్మిస్తారు. ఇది రౌండ్‌గా ఉంటుంది. ఇటువంటి బ్రిడ్జిలు ఇంతవరకూ గోదావరి జిల్లాలలో నిర్మించలేదు. 30వ, 50వ కిలోమీటర్ల వద్ద రెండు ఫ్లైవోవర్లు కూడా నిర్మించాలని ప్రతిపాదించారు. ఇవన్నీ శాంక్షన్ అయ్యాయి. జనవరి 5వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆర్‌డిసి) టెండర్లు పిలిచింది. మార్చి1న నలుగురు గుత్తేదార్లు టెండర్లు దాఖలు చేశారు. వెంటనే వాటిలో ఏదో ఒకటి ఖరారు చేసి, పనులు అప్పగించవలసి ఉంది. భూసేకరణ పూర్తి కాకపోవడంతో అన్నీ టెండర్లను ఓపెన్ చేయకుండా ఎవరో ఒకరికి ఇవ్వాలనే ఆలోచన రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆర్‌డిసి) చేయడంతో ఏడీబీ (ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్) అధికారులు మాత్రం గుత్తేదార్లలో పోటీతత్వం పెంచడం కోసం అన్ని టెండర్లు ఓపెన్ చేయాలని సూచించినట్టు సమాచారం. దీనితో మళ్లీ కదలిక మొదలైంది. ఇక సామర్లకోట నుంచి కాకినాడ వరకూ భూసేకరణ సులభమే. కాని రాజానగరం నుంచి సామర్లకోట్ల వరకూ 30కిలోమీటర్ల మేర 73ఎకరాల భూసేకరణ అవసరం. ఐదు మండలాలు అంటే రాజానగరం,గండేపల్లి, రంగంపేట, పెద్దాపురం, సామర్లకోట పరిధిలో ఈ రోడ్డు ఉంది.

అభివృద్ధికి అధికారులు సహకరించాలి...

ప్రజోపకార పనులు, అభివృద్ధి కోసం భూసేకరణకు ప్రజలు సహకరించాలని రాజమహేంద్రవరం సబ్- కలెక్టర్ వి.విజయరామరాజు కోరారు. తన కార్యాలయంలో గురువారం రాజాగనగరంలోని రామస్వామిపేటకు చెందిన 33 మంది రైతులతో ఆయన అవార్డు ఎంక్వయిరీ నిర్వహించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. ఇక్కడ సుమారు 18 ఎకరాల భూసేకరణ అవసరం. దీని పొడవు 3 కిలోమీటర్లు. ఈ ప్రాంతంలో భూములకు సంబంధించిన యజమానలు తమ డాక్యుమెంట్లు సక్రమంగా ఉండేటట్టు చూడాలని ఆయన సూచించారు. వివాదాలుంటే ముందే పరిష్కరించుకోవాలని సూచించారు. ఈనెల 31న ట్రంపెట్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంత రైతులు, ప్రజలతో అవార్డ్ ఎంక్వయిరీ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిసి ఈఈ కె.జాన్, డిప్యూటీ తహసీల్దార్లు కె.అమ్మాజీ, ఎం.శేఖర్, ఆర్ఐలు కె.రామయ్య, డి.శ్రీధర్, రైతులు కె.చంద్రరావు, కె.నారాయణ, కె.చంద్రరావు, దాసరి పెద్ద అప్పారావు, కర్రి రాములు తదితరులు పాల్గొన్నారు.



నిందితుల వివరాలు తెలుపుతున్న డీఎస్పీ మురళీకృష్ణ

దొంగలు దొరికారు

84 కాసుల బంగారం స్వాధీనం

జంగారెడ్డిగూడెం టౌన్: పన్నెండు నేరాల్లో నిందితులైన ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్టు పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ తెలిపారు. ఈ మేరకు స్థానికంగా గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలకు పాల్పడిన పాత నేరస్తులు ఈతకోట రాజ్‌కుమార్, గరికముక్క అశోక్ కుమార్‌లను పట్టణంలోని బైపాస్ రోడ్డులో అరెస్టు చేశామన్నారు. ఇటీవల జరుగుతున్న చోరీల నేపథ్యంలో ఎస్పీ ఎన్.రవిప్రకాశ్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ర్పాటు చేశామన్నారు. ఈ క్రమంలో రాజ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించ గా 2016 సంవత్సరం జూలై నుంచి ఏలూరులో రెండుచోట్ల, తణుకులో మూడు చోట్ల, కృష్ణా జిల్లా కైకలూరులో ఒకచోట, తాడేపల్లిగూడెంలో ఒకచోట, జంగారెడ్డిగూడెంలోమూడు చోట్ల, ఉండ్రాజవరంలో రెండు చోట్ల పట్టపగలు ఇళ్ళల్లో తాళాలు పగులగొట్టి బంగారు వస్తువులను దొంగిలించినట్టుగా ఒప్పుకున్నాడని తెలిపారు. దొంగిలించిన ఆభరణాలను రాజ్‌కుమార్ స్నేహితుడు అశోక్‌కుమార్‌కు ఇవ్వగా రాజమహేంద్రవరంలోని మణప్పురం ఫైనాన్స్‌లో 62 కాసులు, ఆ నగరంలోని బజాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో 22 కాసులను తాకట్టు పెట్టినట్టు తెలిపారు. వారి నుంచి ఆభరణాలను స్వాధీన పర్చుకున్నట్టు తెలిపారు. ఈ కేసుకు సహకరించిన సీఐ శ్రీనివాస్‌యాదవ్, సిబ్బందికి డీఎస్పీ అభినందనలు తెలిపారు. విలేకరుల సమావేశంలో లక్కవరం ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జై వి'నాయకా'

(ఒకటవ పేజీ తరువాయి)

అంశంగా మారింది. ఇప్పటికే సెంటర్‌ల వారీగా డివిజన్‌లో పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులు తమ విరాళాలు అందజేశారు. ఉత్సవాల నిర్వహణకు అడిగినంత ముట్టజెబుతున్నారు. ఈ వారం పది రోజులూ యువకులంతా ఇక్కడే ఉంటారు కాబట్టి వీరి దగ్గర గుత్తగా ఓట్లు సంపాదించేందుకు వ్యూహం పన్నేశారు. గతంలో పైసా కూడా విదల్చని వారు ఇప్పుడు పిలిచి మరీ వేలల్లో డబ్బు ఇవ్వడం యువకులను ఉల్లాసపరుస్తోంది. ఇలా ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులూ ఇవ్వడంతో ఈసారి ఘనంగా ఉత్సవాలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రస్తుతం నగరంలో గతేడాది లేని సెంటర్‌లలో కూడా కొత్తగా చవితి పందిళ్లు పుట్టుకొస్తే వారి డిమాండ్‌లకు కొందరు అభ్యర్థులు తెల్లమోహం వేస్తున్నారు. ఈ ఏడాది గణపతి నవరాత్రులు ప్రచార పందిళ్లుగా మారాయని నగరవాసులు చర్చించుకుంటున్నారు. నగరంలో ఒక పక్క ప్రచారాలు, మరో పక్క చవితి మార్కెట్‌లతో కిటకిటలాడి పోయింది. శుక్రవారం నుంచి మైకులు ఒకపక్క నవరాత్రుల సందడి మరో పక్క కొద్దిరోజులపాటు చెవి హోరెత్తక తప్పదు.

కాకినాడలో చవితి సందడి

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలో పూజ పత్రి, పండ్లు, పూలు గణపతి విగ్రహాల విక్రయాలతో ఆయా ప్రధాన ప్రాంతాలు జనంతో కిటకిటలాడాయి. సామాన్యులు మొదలుకొని ధనిక వర్గాల వరకు, చిరు వ్యాపారులు మొదలుకుని పెద్ద వ్యాపారుల వరకు వినాయకచవితి జరుపుకుంటారు. ఆయా వ్యాపార సంస్థలను ప్లాస్టిక్ పువ్వులతో సర్వాంగసుందరంగా అలంకరించారు. భానుగుడి, బాలాజీచెరువు సెంటర్, జగన్నాథపురం వంతెన, సర్పవరం జంక్షన్, సంత మార్కెట్ ప్రాంతాల్లో పత్రి, పండ్లు, పూల విక్రయాలు జోరుగా సాగాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను కొనుగోలు చేసేందుకు భక్తులు ఆసక్తి కనబర్చడం విశేషం. పూలు, పత్రి సైతం మార్కెట్‌లో రంగప్రవేశం చేశాయి. దీంతో వాటి ధరలు రెండింతలు పెరిగాయి. సామాన్య మానవుడు సైతం ఆర్థిక భారం అయినప్పటికీ శుభాలు కలిగించే గణపతి పూజ కావడంతో కొనుగోలుకు ఏమాత్రం వెనుకంజ వేయలేదు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు,సమావేశాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గణపతి బొప్పా మోరియా..

మండపంలో బొజ్జ గణపయ్య కొలువుదీరగా.. వినాయక చవితి ఉత్సవాలకు వైభవం సంతరించుకుంది. చల్లంగా చూడవయ్యా, విఘ్నాలు తొలగించవయ్యా అంటూ పూజలు ఆచరించేందుకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. జిల్లాలో ఎక్కడ చూసినా చవితి ఉత్సవ శోభ తారసపడుతోంది. ప్రముఖ ఆలయాల్లో భక్తుల కోసం ఘనంగా ఏర్పాట్లు చేస్తుండగా, మరికొన్ని చోట్ల వివిధ రూపాల్లో వినాయకుడ్ని ప్రత్యేకంగా రూపొందించి తమ ఇష్టదైవంపై ఉన్న భక్తిని చాటుకుంటున్నారు. పూజా సామగ్రిని సమకూర్చుకునేందుకు జనం రావడంతో మార్కెట్లు, ప్రధాన రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి



రాజమహేంద్రవరం : టౌన్ హాల్ రోడ్డులో కొలువుదీరిన లాల్ బాగ్ గణపతి



రాజవొమ్మంగి : భారీ విగ్రహాన్ని దించుతున్న యువకులు



ద్రాక్షారామ : వినాయక ఉత్సవాలకు భీమేశ్వరాలయ ప్రాంగణంలో ఆకట్టుకుంటున్న సెట్టింగ్



ఆలమూరు : సిద్ధార్థ హైస్కూల్లో విద్యార్థుల వేషధారణలు



మండపేట : తాపేశ్వరం నుంచి ఫిల్మ్‌నగర్‌కు బయలదేరిని వినాయక లడ్డూ



కాకినాడ : పూజా సామగ్రి కోసం రద్దీగా మారిన మెయిన్ రోడ్డు



అమలాపురం: పేరూరులో స్వాతంత్ర్య నాయకుల తలలతో విభిన్నంగా దర్శనమిస్తున్న గణపతి



రాజానగరం : గైట్ విద్యార్థులు వివిధ ఎలక్ట్రానిక్ వస్తు విడిభాగాలతో తయారుచేసిన వినాయకుని విగ్రహాలు



పల్ల వెంకన్న నర్సరీలో విరి వినాయకుడు

అలరిస్తున్న విరి వినాయకుడు

కడియం: వినాయక చవితిని పురస్కరించుకుని గురువారం కడియపులంక పల్ల వెంకన్న నర్సరీలో విరివనాలతో వినాయకుని రూపాన్ని తీర్చిదిద్దారు. వివిధ రకాల మొక్కలతో వినాయకుని రూపం, వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ కూర్పు చేశామని పల్ల సత్యనారాయణ(సత్తి బాబు) తెలిపారు. పర్యాటకులను విరివినాయకుడు విశేషంగా ఆకర్షిస్తున్నాడు.

అయినవిల్లి సిద్ధి వినాయకుడు..
సర్వశుభప్రదుడు

అయినవిల్లి: తొండమునేక దంతమును తోరపు బొజ్జయు వామహస్తమున్.. అంటూ బొజ్జగణపయ్యకు మొక్కుతూ తలపెట్టిన కార్యాల్లో మనకు కొండంత అండగా ఉండమని కోరుకుంటాం. చాటంత చెవులుదేవుడు మన మాటలను పెడచెవిన పెట్టడు. సిద్ధి, బుద్ధులతోకలిసి మన అభీష్టాలను సిద్ధింపజేస్తాడు. అలాంటి సర్వశుభప్రదుడైన వినాయకుడు జిల్లాలోని అయినవిల్లి గ్రామంలో కొలువుదీరాడు.

యుగాలనాటి వినాయకుడు

కృతయుగంలో దక్షప్రజాపతి దక్షయజ్ఞం తలపెట్టినప్పుడు ముందుగా అయినవిల్లి గణపతిని కొలిచాడట. ఈయనను స్వయంభూగా చెబుతారు. 14వ శతాబ్ధంలో శంకరభట్టు సంస్కృతంలో రాసిన శ్రీపాద శ్రీవల్లభ చరిత్ర 5వ అధ్యాయంలో ఈ క్షేత్ర ప్రస్తావన ఉంది. దీని ప్రకారం క్రీ.శ.1320లో జన్మించిన శ్రీపాద శ్రీవల్లభుల మాతామహులు అయినవిల్లిలో స్వర్ణగణపతి మహాయజ్ఞం జరిపించారు. చివరి రోజు హోమంలో వేసే పూర్ణాహుతి ద్రవ్యాన్ని స్వర్ణమయ కాంతులతో వెలిగే గణపతి తన తొండంతో అందుకోవాలని పండితులు సంకల్పించారట. వినాయకుడు వారి సంకల్పాన్ని నెరవేరుస్తూ దర్శనమిచ్చి కొద్దికాలంలోనే బాద్రపద చవితినాడు దత్తావతారునిగా శ్రీపాద శ్రీవల్లభునిగా అవతరిస్తానని వరమిచ్చాడట. అదే అధ్యాయంలో ముగ్గురు నాస్తికులు గణపతిని అవహేళన చేసినట్టు, అందుకు పర్యావశానంగా మరుజన్మలో గుడ్డి, చెవిటి, మూగ వారిగా జన్మించినట్టు చెబుతారు. ఈ ముగ్గురు కాణిస్థలాన్ని సేద్యం చేస్తున్నప్పుడు బావిలో గణపతి దొరికాడు. ఆయనే కాణిపాక వినాయకునిగా రాసివుంది. దీనిని బట్టి కాణిపాక వినాయకుని కంటే అయినవిల్లి సిద్ధివినాయకుడు ప్రాచీనుడని తెలుస్తుంది.



నారికేళ ప్రియుడు

అయినవిల్లి సిద్ధివినాయకుడు నారికేళ ప్రియుడు. ఈ గణేశుని గరికతో పూజిస్తే సకల సంకల్పాలు నెరవేరతాయని భక్తుల విశ్వాసం. ఏటా మొక్కులు తీర్చుకునే కొబ్బరికాయలసంఖ్య 30లక్షలు ఉంటుంది. ప్రాంగణంలో నిత్యం గణపతి హోమం నిర్వహిస్తారు. భక్తులు రూ.300 చెల్లించి హోమం చేయించుకోవచ్చు.

చవితి మహోత్సవాలకు సర్వం సిద్ధం

అయినవిల్లి సిద్ధివినాయక ఆలయంలో వినాయకచవితి పర్వదినం సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. నవరాత్రులు పురస్కరించుకుని పందిళ్లు సుందరంగా అలంకరించారు. ఆర్అండ్‌బీ రహదారిలో గోతులను కూడా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో పూడ్చారు. శుక్రవారం చవితి సందర్భంగా తెల్లవారుజామున 3.45గంటలకు స్వామివారికి అభిషేకం నిర్వహించనున్నారు. 10.30గంటలనుంచి శైవాగమోక్త ప్రకారంగా ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ అయినవిల్లి సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో వినాయకచవితి సందర్భంగా స్వామివారికి పండ్ల రసాలతో రుద్రాభిషేకం, లక్ష దూర్వార్చన, గణపతికల్పం, లక్ష్మీగణపతి హోమం నిర్వహి స్తున్నట్టు ఈవో లక్ష్మీనారాయణ తెలిపారు. 10గంటల నుంచి ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం 3గంటల నుంచి మానేపల్లి సత్యనారాయణచే శ్రీవినాయక వ్రతకథ, సాయంత్రం 6గంటలకు పంచ హారతులు, మధ్యాహ్నం దాతలచే ఉచిత ప్రసాదవితరణ జరుగుతుందని ఆయన తెలిపారు.



అయినవిల్లిలో పందిళ్లు వేస్తున్న దృశ్యం

ఎక్సైజ్ దాడుల్లో ముగ్గురి అరెస్టు

పెద్దాపురం: స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలో గురువారం పోలీసులు దాడులు చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. సీఐ పి.నాగభూషణం కథనం ప్రకారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ఊడ అప్పారావు, దెయ్యాల వీరరాఘవ, పెద్దాపురం మండలం ఆర్బీ కొత్తూరుకు చెందిన గెద్దాడ అర్జునరావులను సారా కలిగి ఉన్న అభి యోగంపై అరెస్టు చేశారు. నిందితుల నుంచి 30లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను స్థానిక మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, 15రోజుల రిమాండ్ విధించారు. ఎస్ఐలు జి.వెంకటలక్ష్మి, పి.నాగసుబ్రహ్మణ్యం, పి.సూర్యారాంబాబు పాల్గొన్నారు.

వినాయక చవితికి ముస్తాబైన పందిర్లు





ఆర్జీ పట్నంలో ముస్తాబైన లక్ష్మీగణపతి, సామర్లకోటలో పూజా సామగ్రి విక్రయాల జోరు

పెద్దాపురం రూరల్ :వినాయక చవి తికి మండల పరిధిలోని వినాయక ఆల యాలు ముస్తాబయ్యాయి. కట్టమూరు, దివిలి, తిరుపతి, చదలాడలో వినాయక పందిర్లు ఏర్పాటు చేశారు. ప్రసిద్ధి చెందిన ఆర్బీపట్నం లక్ష్మీ గణపతి ఆలయం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఏఎంసీ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. తొమ్మిది రోజులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

సామర్లకోట: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని దవులూరి సేవాసమితి వ్యవస్థాపకుడు దవులూరి సుబ్బారావు పేర్కొన్నారు. దవులూరి సేవా సమితి ఆధ్వర్యంలో బళ్ల మార్కెట్ సెంటర్ వద్ద 300 మట్టి గణపతి విగ్రహాలను గురువారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాపు యువజన సేవా సమితి నాయకులు ఆకుల పెదబాబు, పాగా సురేష్‌కుమార్, పెద్దిరెడ్డి కనకదుర్గా ప్రసాద్ (సత్యకృష్ణ) పోలిశెట్టి రాజేష్, పప్పుల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు. లయన్స్‌క్లబ్ ఆవరణలో మట్టి గణపతి విగ్రహాలను లయన్స్ అధ్యక్ష, కార్యదర్శులు మద్దిరాల శివనాగ కృష్ణ, అమలకంటి శ్రీని వాసరావు, కర్రి ఆదినారాయణరెడ్డి, నేతి వీరభద్రరావు ఆధ్వర్యంలో 300 మందికి పంపిణీ చేశారు. పెదబ్రహ్మదేవం రామకృష్ణసేవా సమితి ప్రతినిధులు గంగాధర్, తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. సామర్లకోట మండలం, పండ్రవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తుల ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. అంతకు ముందు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో సుమారు 300 మందికి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మద్దాల శ్రీనివాస్, ముత్యం రాజుబాబు, ఆవాల లక్ష్మీనారాయణ, కాళ్ల లక్ష్మీనారాయణ, అడబాల వీరభద్రరావు, మద్దాల రమణ, సేపేని సురేష్, శెట్టిబత్తుల దుర్గ, గోకిన బ్రదర్స్ పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజించాలి

పెద్దాపురం: స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయం వద్ద గురువారం వినాయకుడి మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. సామర్లకోట మం డలం పెదబ్రహ్మదేవం గ్రామానికి చెందిన శ్రీశారద రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వినాయకుని ప్రతిమలు అందజేశారు. వీటిని ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్ డైరెక్టర్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.శ్రీనివాసరావు, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ కేవీఎస్ఆర్ మూర్తి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు వినాయకుని మట్టి విగ్రహాలను ఉపయోగించాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కృత్రిమ రంగుల వినియోగాన్ని మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శార ద రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్, సభ్యులు జి.ప్రకాష్, జి.సతీష్, జి.శ్రీనివాసు, పి.నాగేశ్వరరావు. పి.శ్రీనివాస్, జి.పవన్, ఆనంద్, మోహన్, బి.శ్రీనివాస్, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

● వినాయక ఉత్సవాలకు ఏర్పాట్లు

పెద్దాపురం:పట్టణంలోని మెయిన్ రోడ్డులో నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వర్తక సంఘాల నాయకులు గురువారం ప్రత్యేకంగా సమావేశమై ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

● చవితి సామగ్రి విక్రయాల జోరు

సామర్లకోట:వినాయకచవితి పూజలు పురస్కరించుకొని సామర్లకోట పట్టణంలో పూజ, పత్రి, పండ్లు, పూలు తదితర పూజా సామగ్రి విక్రయాలతో స్టేషన్‌సెంటర్, మఠం సెంటర్, బళ్లమార్కెట్ సెంటర్ ప్రాంతాలు గురువారం కిటకిటలాడాయి. కొంతసేపు కురిసిన వర్షంతో వ్యాపారాలకు కొంత మేర అవరోధం ఏర్పడినప్పటికీ తిరిగి విక్రయాలు జోరందుకున్నాయి. మట్టి గణపతి విగ్రహాల అమ్మకాలు జోరు పెరిగింది. శ్రావణ మాసం తొలి నుంచి పూలు, పండ్లు ధరలు పెరిగినప్పటికీ, పూజా సామగ్రిని కొనుగోలు చేశారు. చవితి పందిళ్లను మామిడి తోరణాలతో అలంకరించారు.



నీమాస్త్రం తయారుచేస్తున్న వ్యవసాయాధికారులు

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

పెద్దాపురం రూరల్ : రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని ఏడీఏ ఎం.రత్నప్రశాంతి పేర్కొన్నారు. మండలంలోని గోరింట గ్రామంలో వ్యవ సాయశాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. నీమాస్త్రం తయారు చేసే విధానంపై రైతులకు వివరించారు. పంటల్లో ఆశించే ఆకుముడత తెగులు, రసం పీల్చే పురుగుల నివారణకు నీమాస్త్రం బాగా పని చేస్తుందని రైతులకు సూచించారు. నీమాస్త్రం తయారు చేయడానికి వేపాకులు, ఆవు పంచకం, ఆవు పేడను కలిపి రెండు రోజులు నిలువ ఉంచాలని సూచించారు. తరువాత దానిని పంటలపై పిచికారీ చేయాలన్నారు. చీడ పీడల నివారణకు ఇది బాగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎన్‌వీవీ ప్రసాద్, రైతులు పచ్చిపాల ప్రసాదరావు (గోరింట ప్రసాద్), కర్రి వీరభద్రరావు సీఆర్‌పీ చెల్లాయమ్మ, సీఏ కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎస్ఎల్ మరుగుదొడ్ల

అవకతవకలపై ఆర్డీవో ఆరా



ఎంపీడీఓ కార్యాలయంలో విచారణ చేస్తున్న ఆర్డీఓ

సామర్లకోట: సామర్లకోట మండలంలోని 18 గ్రామాలకు గాను 14 గ్రామాలు ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించి నాలుగు గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించకపోవడంపై కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబు గురువారం సామర్లకోట ఎంపీడీవో కార్యాలయంలో విచారణ నిర్వహించారు. తహసీల్దార్ ఎల్.శివకుమార్‌తో కలసి నిర్వహించిన విచారణలో ఎంపీడీవో బి.నాగేశ్వరరావు, ఎంపీపీ గొడత మార్త తదితర ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు. మండలంలో ఇప్పటి వరకు 1893 మరుగుదొడ్లు నిర్మించాల్సిన లక్ష్యానికి నిర్మాణానికి వెనుకబడి ఉన్న గ్రామాలైన పవర, పనసపాడు, మాధవపట్నం, వేట్లపాలెం గ్రామాలలో పథకం ఎం దుకు నిర్వీర్యానికి గురవుతుందనే అంశంపై ఆర్డీవో ఐఎస్ఎల్‌కు చెంది రికార్డులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పలువురు కాంట్రాక్టర్లుగా ఈ పథకంలో వ్యవహరించి తొలి స్టేజీ వరకు నిర్మా ణాలు చేపట్టి బిల్లులు తీసుకొని మొఖం చాటేయడాన్ని ఆర్డీవో రికార్డుల ద్వారా గుర్తించారు. ఒక గ్రామంలో సుమారు రూ.5లక్షల నిధులను మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం బిల్లులు పొందినప్పటికీ క్షేత్రస్థా యిలో సదరు బిల్లులు అందక పోవడంపై ఆరా తీసినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి ప్రాథమికంగా రూ.2లక్షలు సొమ్మును రికవరీ చేసినట్టు తెలిసింది. దీంతో ఆయా గ్రామాలలో బిల్లుల విడుదలలో జరిగిన అవకతవకలపై రికార్డులను పరిశీలించారు. ఏయే కాం ట్రాక్టర్లు ఎన్ని మరుగుదొడ్లకు బిల్లులు పొందారు? ఎన్ని నిర్మాణాలు చేపట్టారు అనే అంశంపై ఎంపీడీవోను ఆరా తీశారు. ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు బిల్లులు మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్నట్టు మాత్రమే కాకుండా ఉపాధి సిబ్బంది పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. నాలుగు గ్రామాలలో 1893 మరుగుదొడ్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేసి ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించకపోతే చర్యలు తప్పవని ఆర్డీవో సూచించారు.

బీఎల్‌వో రిజిస్టర్లపై సమీక్ష

సామర్లకోట: నూతన ఓటర్లు నమోదు, మృతి చెందిన ఓటర్ల తొలగింపు, బదిలీ ఓటర్లకు చెంది బిఎల్‌వోల నుంచి రిజిస్టర్ల సేకరించే ప్రక్రియను గురువారం సాయంత్రం డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ సమీక్షించారు. బీఎల్‌వోలు, వీఆర్వోలు సమీక్షలో పాల్గొని రిజిస్టర్లను అందించారు. ఈ రిజిస్టర్ల ద్వారా ఆన్‌లైన్ ఎంట్రీ చేపట్టనున్నట్టు డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ చెప్పారు. ఈ సందర్భంగా ఆర్.ఐ. విశ్వనాధన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత



వాటర్ ప్యూరిఫైయర్‌ను అందచేస్తున్న పీపుల్స్ 7 సంస్థ సభ్యులు

పెద్దాపురం రూరల్ : మండలంలోని పులిమేరు శాంతివర్ధన మానసిక దివ్యాంగుల పాఠశాలకు కాకినాడకు చెందిన పీపుల్స్ 7 అనే సంస్థ వాటర్ ప్యూరిఫైయర్‌ను గురువారం అందజేశారు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ రాయవరపు వీరబాబుకు సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా పీపుల్స్ 7 సంస్థ సభ్యుడు తాతపూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులకు చేయూత ఇవ్వాలని కోరారు. పాఠశాలను విజయవంతంగా నిర్వహిస్తున్న కరస్పాండెంట్ రాయవరపు వీరబాబును అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

పెద్దాపురం రూరల్ : అనూరు నుంచి కొండపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం రాజానగరం గ్రామానికి చెందిన మరువాడ సురేష్, వెంకటేశ్వరరావు మోటారు సైకిల్‌పై కొం డపల్లి బంధువుల ఇంటికి వెళ్తుండగా ఎదురుగా మోటారు సైకిల్‌పై వస్తున్న ఇద్దరు యువకులు అదుపు తప్పి ఢీ కొట్టారు. దీంతో వారికి గాయాలయ్యాయి. స్థానికులు వారిని సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఆనందో బ్రహ్మ
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	అర్జున్‌రెడ్డి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	వివేకం
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

రేపు ఎంఆర్ కళాశాలలో జాబ్‌మేళా

పెద్దాపురం: స్థానిక ఎంఆర్ కాలేజీలో 26వతేదీ శనివారం ఉదయం 8గంటలకు పెద్దాపురం నియోకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువ కులకు వికాస్ సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు వికాస్ సంస్థ నిర్వాహకులు తెలియజేశారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనేందుకు ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఎంసీఏ పూర్తి చేసిన అభ్యర్థులు హాజరుకావచ్చని పేర్కొన్నారు. వయసు 28 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. రిలయన్స్, పేటీఎం, వినిండొ కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. అభ్యర్థులు తమ విద్య, ఉత్తీర్ణత, బయోడేటా సర్టిఫికెట్లతో ఎంఆర్ కాలేజీకి 8గంటలలోపు హాజరుకావాలని తెలియజేశారు. వివరాలకోసం 8790952727, 9494662925 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

వినాయక చవితికి ముమ్మర ఏర్పాట్లు

అల్లవరం: వినాయక చవితి సందర్భంగా మండలం లోని పలు గ్రామాల్లో చవితి పందిళ్ల వేశారు. అందంగా తీర్చిదిద్దారు. ఉత్సవ ఏర్పాట్లు ఘనంగా చేశారు. శుక్ర వారం వినాయకచవితి పర్వదినం కావడంతో ప్రత్యేక పూజలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కొమరగిరిపట్నం, బెండమూర్లంక, అల్లవరం, ఓడలరేవు, మొగళ్లమూరి, గోడి తిప్ప, దేవగుప్తం, బోడసకుర్రు తదితర గ్రామాల్లో గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు పందిళ్లు ఏర్పాటు చేశారు. గణపతి లడ్డూలు ఏర్పాటు చేసి వేలం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

మట్టి గణపతే..మహా గణపతి

- **అమలాపురంలో విస్తృతంగా ప్రచారం**
- **పలు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ**

అమలాపురంటౌన్/రూరల్: మట్టి వినాయకుని ప్రతిమలనే వినియోగిద్దాం..పవిత్రజలాలను కాపాడుకుందాం.. స్వచ్ఛమైన గాలిని పీల్చుకుందాం..అంటూ పలు స్వచ్ఛంద సంస్థలు, సేవాసంఘాలు, దాతలు గురువారం మట్టి వినాయకుని ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. అమలాపురం లయన్స్‌క్లబ్ వశిష్ట ఆధ్వర్యంలో ప్రతిమలను పంపిణీచేశారు. అధ్యక్ష, కార్యదర్శులు మాకిరెడ్డి వీఎన్ఎస్ పూర్ణిమ, సీహెచ్ మధుశ్రీ, సభ్యులు జె.పద్మ, కె.ఉషాబాల, సీహెచ్ శ్రీదేవి, జి.సూర్యకుమారి, డి.అమ్మాజీ, ఎస్.పద్మావతి, కె.కనకదుర్గలు పాల్గొన్నారు. మదర్‌థెరిసా ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిమలను తయారుచేశారు. పాఠశాల అధినేత మంగళంపల్లి అంజిబాబు ఆధ్వర్యంలో అందరికీ అందజేశారు. డైరెక్టర్ ఎం.సాయిప్రదీప్, కరస్పాండెంట్ సత్యఅన్నపూర్ణ, ఏవో సౌజన్య, షణ్ముకి, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయుడు కేవీ రమణారావు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు. నల్లా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలను మున్సిపల్ మాజీ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి పంపిణీ చేశారు. కొల్లాటి దుర్గాభాయి, తూమునాయుడు, సుంకర స్వామినాయుడు, 26వ వార్డు కౌన్సిలర్ నల్లా శ్రీదేవిపార్వతి, తిక్కిరెడ్డి విష్ణు, పైడికొండల శ్రీనివాసరావు పాల్గొన్నారు. బండారులంక బాపూజీ ఉన్నత పాఠశాలలో వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. పాఠశాల చైర్మన్ కాలెపు భీమేశ్వరరావు సిద్ధాంతి ఆధ్వర్యంలో గీతాప్రచారకుడు బళ్ల మల్లేశ్వరరావు వినాయక చవితి విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ పూజకు వినియోగించే పత్రి, పండ్లు విశిష్టతలను తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు మట్టి వినాయకుని ప్రతిమలను అందించారు.



బండారులంక బాపూజీ పాఠశాలలో కార్యక్రమం



మదర్ థెరెసా పాఠశాలలో విగ్రహాల పంపిణీ

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జేఎస్ సోమయాజులు, డైరెక్టర్లు కుమారస్వామి పాల్గొన్నారు. ది అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గోకరకొండ హరిబాబు ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డులో మట్టి వినాయకుని ప్రతిమలను ఉచితంగా గౌరవాధ్యక్షుడు అల్లాడ స్వామినాయుడు పంపిణీ చేశారు. ప్రతినిధులు వంకాయల కాశీ, కర్రి బుద్దేశ్వరరావు, నూలు రమేష్, దొమ్మేటి సాయిబాబు, దుర్గాప్రసాద్ గైక్వాడ్, నంద్యాల బుజ్జి, మానే ప్రకాష్, బయ్యవరపు సత్యకృష్ణవర్మ పాల్గొన్నారు.

సీవీ రామన్ విద్యార్థుల ర్యాలీ

పర్యావరణ పరిరక్షణకు మట్టివినాయకుని ప్రతిమలను వినియోగించాలంటూ అమలాపురం సర్ సీవీ రామన్ పాఠశాల విద్యార్థులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షించండి..జల, వాయు కాలుష్యాలను నివారించండి అంటూ ప్లకార్డులు చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు. సీవీ రామన్ పాఠశాల ప్రాంగణం నుంచి బస్టాండ్ సెంటర్, గడియారస్తంభం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు రవణం రాంబాబు, పరసా రాజా, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరామచంద్రమూర్తి, ప్రధానోపాధ్యాయుడు పి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



సీవీ రామన్ పాఠశాల విద్యార్థుల ర్యాలీ

త్వరితగతిన హౌసింగ్ బిల్లులు

ఉప్పలగుప్తం: గృహాలు నిర్మించుకునే వారికి సంబంధించిన బిల్లులు త్వరితగతిన అందజేస్తామని గృహనిర్మాణ సంస్థ సహాయక ఇంజనీరు ఎన్.ప్రసాదరావు లబ్ధిదారులకు హామీనిచ్చారు. గోపవరం పంచాయతీ కార్యాలయంలో గురువారం గృహలబ్ధిదారులు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ అయితాబత్తుల జయకృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఈ మాట్లాడుతూ దశలవారీగా బిల్లులు ఎటువంటి జాప్యం లేకుండా అందజేస్తామన్నారు. ఇసుక ప్రభుత్వ ధరకే అందుతుందన్నారు. వెంటనే గృహనిర్మాణాలు ప్రారంభించాలని కోరారు. గ్రామంలో 74 మందికి గృహాలు నిర్మించుకునేందుకు అనుమతి లభించిందన్నారు. లబ్ధిదారులతో ఏఈ పలు విషయాలపై చర్చించారు. ఉపసర్పంచ్ ఆకుల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు కొంకి లక్ష్మీసాయిబాబు, పంచాయతీ కార్యదర్శి కె.పట్టిలింగం, గ్రామరెవెన్యూ అధికారి సి.రాంబాబు, క్షేత్రసహాయకుడు కె.అశోక్, పి.బాలాజీ, డి.పరశురామ్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏఈ

'కార్మికులుగా గుర్తించండి'

ఉప్పలగుప్తం: కార్మికులుగా గుర్తించి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని తవుడు జట్టు కార్మికులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. తీరగ్రామాల్లో వివిధ కులాలకు చెందినవారు సుమారు అయిదేళ్లుగా తవుడు ఎగుమతి, దిగుమతి కార్మికులుగా పనిచేస్తున్నారు. చేపలు, రొయ్యల చెరువులకు వాడే తవుడు, ఇతర రొయ్యల మేతలు ఎగుమతి, దిగుమతుల్లో వారు పనిచేస్తున్నారు. అయితే మిగిలిన విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు ప్రభుత్వపరంగా గుర్తింపుపొంది లబ్ధిని పొందుతున్నారు. తవుడు కార్మికులు మాత్రం వాటికి దూరంగా ఉన్నారు. గురువారం తవుడు జట్టు కార్మికులు ఎన్.కొత్తపల్లిలో సమావేశమై తమ పరిస్థితులను అధికారులు గుర్తించి కార్మిక సంక్షేమ పథకాలను తమకు వర్తించేలా చూడాలని కోరారు. మాదే నాగేశ్వరరావు, దోనిపాటి కొండయ్య, వాసంశెట్టి పండు, నెల్లి అబ్బులు, దూనబోయిన వెంకటేశ్వరరావు, వాసంశెట్టి నారాయణస్వామి, గుత్తుల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల రూపాలతో విగ్రహం

రూపొందించిన పేరూరు చిత్రకారుడు ఈశ్వర్‌కుమార్

అమలాపురంరూరల్: భారత స్వాతంత్ర్య సంగ్రామంలో వినాయకచవితి ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. బాలగంగాధర్ తిలక్ గణపతి నవరాత్రులను స్వాతంత్ర్యోద్యమానికి వినియోగించుకున్నారు. గణపతి పందిళ్ల ద్వారా ప్రజలను ఉత్తేజితులను చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అలాంటి సమరయోధులను గుర్తుకు తెస్తూ గణపతి నవరాత్రులను పురస్కరించుకుని పేరూరు వైజంక్షన్‌కు చెందిన చిత్రకారుడు తటవర్తి ఈశ్వర్‌కుమార్ వినూత్నంగా పది తలల గణపతిని తయారుచేశారు. స్వాతంత్ర్య గణపతిని పూర్తిగా మట్టితో రూపొందించారు. స్వామి వివేకానంద, మంగళ్‌పాండే, భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్, సర్ధార్ వల్లభాయ్‌పటేల్, అల్లూరి సీతారామరాజు, మహాత్మాగాంధీ, బాలగంగాధర్‌తిలక్, లాలాలజపతిరాయ్, పింగళి వెంకయ్యలతో పది తలలు తయారు చేశారు. అతిచిన్న పాలవెల్లిని ఏర్పాటుచేశారు. ఆ పాలవెల్లికి చిన్నిచిన్ని పండ్లను ఏర్పాటు చేశారు.



వినాయక ప్రతిమతో ఈశ్వర్‌కుమార్

బదిలీ హెచ్‌ఎంకు సత్కారం

అమలాపురం రూరల్: బండారులంక ఊటుకూరివారివీధి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిమ్మన సత్యనారాయణ బదిలీ కావడంతో గురువారం సత్కరించారు. సర్పంచ్ బడుగు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సత్యనారాయణ సేవలను స్థలదాత, వ్యవసాయశాఖ విశ్రాంత సంయుక్త సంచాలకుడు బీవీఎన్ మల్లేశ్వరరావు, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిట్టల వీఎస్ఎస్ దుర్గాప్రసాద్ కొనియాడారు. ఎంపీటీసీ సభ్యురాలు పెనుమాల సునీత, ఎస్‌టీయూ నాయకులు కేకేవీ నాయుడు, కేవీ సత్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ డి.పావని, ప్రధానోపాధ్యాయుడు పీవీ నారాయణరావు, శ్యామలకుమారి, ఏఎస్‌డీ ప్రసాదరావులు పాల్గొన్నారు.



హెచ్‌ఎంను సత్కరిస్తున్న దృశ్యం

గణాంకాధికారులకు సన్మానం



అధికారులను సత్కరిస్తున్న ఆర్డీవో గణేష్‌కుమార్

అమలాపురంటౌన్: అమలాపురం ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఉపగణాంకాధికారి అయితాబత్తుల ప్రభుదాసు సేవలకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ సేవా పురస్కారం లభించింది. అదేవిధంగా రాజోలు తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సహాయ గణాంకాధికారి కేఎల్ఎన్ శాస్త్రి కూడా ఉత్తమ సేవాపురస్కారం అందుకున్నారు. వారిని గురువారం రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో ఆర్డీవో జి.గణేష్‌కుమార్ సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో రామకృష్ణ, డివిజన్‌లోని సహాయ గణాంకాధికారులు పాల్గొన్నారు.

చినచంద్రపురంలో ఉద్యమ స్ఫూర్తితో ఉత్సవాలు

అమలాపురంరూరల్: స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో జాతీయ నాయకులు ఇచ్చిన పిలుపునందుకున్న బండారులంక చినచంద్రపురంలో 1946లో వినాయకచవితి ఉత్సవాలను ప్రారంభించారు. చేనేత కుటుంబాలకు చెందిన ఏడుగురు ప్రతినిధులు అప్పట్లో చవితి ఉత్సవాలను ప్రారంభించినట్టు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన కాలెపు బసవరాజు, పిచ్చిక బసవరాజు, నూలు బసవరాజు, కాశిన పల్లపురాజు, చింతా పోతురాజు, ఆశపు వీర్రాజు, ఆశపు భాగరాజులు వినాయకచవితి ఉత్సవాలను స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితోనే ప్రారంభించినట్టు శ్రీలక్ష్మీగణపతి సేవాసంఘం ప్రతినిధులు తెలిపారు. అలాంటి ప్రతిష్టాత్మకమైన లక్ష్మీగణపతి సేవాసంఘం ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ నుంచి చవితి ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకులు ఉప్పుగంటి భాస్కరరావు, కాలెపు భీమేశ్వరరావు సిద్ధాంతి, కటకం గణపతిరావు తెలిపారు. శుక్రవారం ఉదయం 10.05 గంటలకు కాశిన గౌరీమల్లికార్జునరావు, భ్రమరాంబదేవి దంపతులు కలశస్థాపనతో ఉత్సవాలు ప్రారంభిస్తారు. సెప్టెంబరు 6న అఖండ అన్నసమారాధన నిర్వహిస్తారు.



• సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 వివేకం
స్క్రీన్-2 వీఐపీ-2
గణపతి ప్రేమించే పనిలో ఉన్నా..
రమా నేనే రోజు నేనే మంత్రి
శేఖర్ స్క్రీన్-1 అర్జున్‌రెడ్డి
స్క్రీన్-2 దర్శకుడు
శ్రీలలిత లై
వెంకటరామ జయ జానకి నాయక
వెంకటరమణ ఫిదా

పూలు, పండ్లు అమ్మి నిరసన

అమలాపురంలో కాపు నేతల ఆందోళన

అమలాపురంటౌన్: కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం కాపు ఉద్యమ నాయకులు వినూత్న నిరసనలు తెలిపారు. కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో అమలాపురంలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని కాపు యువకులతో కలిసి పత్రి, పండ్లు అమ్ముతూ నిరసన తెలిపారు. కాపులు ఆర్థికంగా వెనుకబడి వీధుల్లో తోపుడుబండ్లతో వ్యాపారాలు చేసుకుంటున్న పరిస్థితి పాలకులకు ఎప్పుడు తెలుస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. నాయకులు యేడిద శ్రీను, గండు రాజు, అరళ్లపల్లి ముత్యం, కల్వకొలను బాబి, వర్రే శేషు తదితరులు పాల్గొన్నారు.

నల్లా విష్ణుమూర్తి ఆధ్వర్యంలో..

కాపు రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి ఆధ్వర్యంలో కాపులు అమలాపురంలో వినూత్న నిరసన తెలిపారు. పత్రి, పండ్లు, వినాయక ప్రతిమలను విక్రయిస్తూ నిరసన తెలిపారు. జేఏసీ రాష్ట్ర కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ మాట్లాడుతూ కాపులు సంచార వ్యాపారాలు చేసుకుంటూ దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నా ప్రభుత్వానికి పట్టడంలేదని ఆరోపించారు. నాయకులు సూదా గణపతి, మామిడిపల్లి రాము, గుర్రాల చందు, సలాది నాగేశ్వరరావు, అరిగెల నాని, కురసా ఆంజనేయులు, కొమ్ముల రాము, గుర్రాల వీరబాబు, నార్ని శ్రీరాములు, మామిడిపల్లి కల్యాణ్, తూము ఏసుబాబు పాల్గొన్నారు.


పూలు అమ్ముతూ నిరసన తెలుపుతున్న తాతాజీ, కాపు నేతలు


పండ్లు విక్రయిస్తున్న నల్లా పవన్ తదితరులు

ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతం


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం


పట్టణంలో యాజమాన్య ప్రతినిధుల భారీ ర్యాలీ

అమలాపురంటౌన్: కర్నూలు జిల్లాలో విద్యార్థిని పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లిన రాష్ట్ర అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(అపుస్మా) ప్రతినిధులపై విద్యార్థి సంఘం నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ అపుస్మా ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రస్థాయి ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీ నాయుడు తెలిపారు. అపుస్మా రాష్ట్ర నాయకులైన జనార్ధనరెడ్డి, పుల్లయ్య, శ్రీనివాసరెడ్డిపై దాడికి పాల్పడ్డవారిని తక్షణం అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. రాజోలు, కొత్తపేట, రావులపాలెం తదితర ప్రాంతాలకు చెందిన ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు, సిబ్బంది గురువారం ఉదయం అమలాపురం విద్యానిధి విద్యాసంస్థల ప్రాంగణం నుంచి ర్యాలీగా అమలాపురం ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. దాడికి పాల్పడ్డ వారిని తక్షణం అరెస్ట్ చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. ఆర్డీవో కార్యాలయం ప్రతినిధి పద్మనాభంకు వినతిపత్రం అందజేశారు. డీఎస్పీ కార్యాలయం సిబ్బందికి కూడా వినతిపత్రం అందించారు. ర్యాలీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీ నాయుడు, ఎగ్జిక్యూటివ్ రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.గోపీనాథ్, డివిజన్ సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి రత్నంరాజు, కోశాధికారి శ్రీనివాస్, అపుస్మా సభ్యులు మూర్తి, కృష్ణ పాల్గొన్నారు.

గ్రామాల్లో వినాయక చవితి సందడి

ఉప్పలగుప్తం: గ్రామాల్లో గురువారం ఉదయం నుంచి వినాయకచవితి సందడి ప్రారంభమైంది. రెండురోజులుగా పొలాలు, చెరువుల్లో కలువపువ్వులను పెద్ద సంఖ్యలో సేకరించుకుని మార్కెట్లకు తరలించారు. గురువారం మధ్యాహ్నం నుంచి గొల్లవిల్లి, కూనవరం, ఉప్పలగుప్తం, భీమనపల్లి, చల్లపల్లి, విలసవిల్లి గ్రామాల్లో పూజా సామగ్రి దుకాణాలు కిటకిటలాడాయి. ప్రధానంగా అన్నిరకాల పళ్లు, పువ్వులు కొనుగోలు చేసేందుకు జనం ఆసక్తి చూపడంతో వ్యాపారులకు లాభాల పంట పండింది.


పండ్ల అమ్మకాలు జరుగుతున్న దృశ్యం

హైకోర్టు ఉత్తర్వులపై న్యాయవాదుల అభ్యంతరం

రామచంద్రపురం: కోర్టుల్లో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన కేసులను సత్వరమే పరిష్కరించాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో న్యాయవాదులపై పని ఒత్తిడి పెరిగిపోతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాగాపు అమ్మిరాజు, కార్యదర్శి పిల్లి మురళి అన్నారు. గురువారం హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అభ్యంతరం తెలియజేస్తూ న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశలవారీగా కేసుల పరిష్కారానికి సమ్మతమేనని ఒకేసారి అన్ని కేసులు పరిష్కారమంటే న్యాయవాదుల ఆ ఒత్తిడిని తట్టుకోలేరని అన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సాలగ్రామ శ్రీనివాససుబ్రహ్మణ్యం, పలివెల సత్యనారాయణ, చింతపల్లి శ్రీనివాసు, కప్పల గోవింద, బొడ్డపాటి సురేష్‌కుమార్, ఇంత సుకుమార్, ఎస్.నారాయణ, దొమ్మలపాటి సత్యనారాయణ, బి.తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బండారులంక శ్రీనివాసా బాలమిత్ర సంఘం

మట్టి ప్రతిమల పంపిణీ


మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

అమలాపురంరూరల్: పర్యావరణ పరిరక్షణ కోసం బండారులంక శ్రీ శ్రీనివాసా బాలమిత్రసంఘం ఆధ్వర్యంలో గురువారం గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. బిళ్ల వారివీధిలో వెంకటేశ్వరస్వామి మందిరం వద్ద వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అంబాజీపేట ఎంపీడీవో తూతిక శ్రీనివాసవిశ్వనాథ్, కర్ణభక్త కుల రాష్ట్రసంఘం అధ్యక్షుడు శలా వీరకోటయ్య వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని ప్రతిమలనే వినియోగించాలని విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు. బాలమిత్రసంఘం ప్రతినిధులను అభినందించారు. మాజీ ఎంపీపీ ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, చేనేత సంఘం అధ్యక్షుడు పుత్సల వరదరాజులు, నాయకులు పీవీ కన్నా, ఉప్పుగంటి భాస్కరరావు, చందన శంకరరావు, కామిశెట్టి శ్రీనివాసరావు, వాసా దొరబాబు, బాలమిత్ర సంఘం ప్రతినిధులు నల్లా వెంకటసత్యం, పిల్లా మల్లేశ్వరరావు, నల్లా శేషయ్య, జాన గణేష్, బళ్ల సత్తిరాజు, ఉప్పుగంటి శ్రీధర్, బుట్టే ప్రసన్నలతోపాటు అధ్యక్ష, కార్యదర్శులు చింతపట్ల బాబు, లక్కింశెట్టి ఫణిరాజు పాల్గొన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

రేపటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

బిక్కవోలు: మండలంలో పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలను ఈ నెల 26 నుంచి వచ్చేనెల 22 వరకు వేయనున్నట్టు మం డల పశువైద్యాధికారి ఎ. జయభారతరెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. 25న బిక్కవోలు, 29న ఆర్ఎస్ పేట, 31న ఇళ్లపల్లి, తుమ్మలపల్లి, సెప్టెంబరు 2న రంగాపురం, 6న బలభద్రపురం, 8న కాపవరం, 11న కొమరిపాలెం, 13న తొస్సిపూడి, 15న పందలపాక, 18న ఊలపల్లి, 20న కొంకుదురు, 22న ఆరికరేవుల, మెళ్లూరు గ్రామాలలో టీకాలు వేయ నున్నట్టు తెలిపారు. రైతులందరూ తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



డ్వాక్రా మహిళల్లో చైతన్యం రావాలి

అనపర్తి:పర్యావరణ పరిరక్షణకు ఐకేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్టు వెలుగు ఏపీవో నారాయణరావు అన్నారు. గురువారం అనపర్తిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐకేపీ ద్వారా మండలంలో 2,400 మొక్కలను నాటాలన్నదే లక్ష్యమని, వీటి సంరక్షణ బాధ్యత డ్వాక్రా మహిళలకు అప్పగించనున్నట్టు తెలిపారు. గ్రామాలలో ప్రధాన రహదారుల వెంబడి ఐదు మీటర్లకు మొక్క చొప్పున నాటుతున్నామని అన్నారు. మామిడి, వేప, సీతాఫలం, నేరేడు వంటి మొక్కలను ఎంచుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వోగిరెడ్డి రాధాకృష్ణారెడ్డి, ఎంఎస్ అధ్యక్షురాలు మందనక్కలలిత, సీసీ పొట్టన్న, వీఓఏ వరలక్ష్మి, అనిత, సత్యవేణి, కె.స్వప్న దీప్తి పాల్గొన్నారు.



సైకాలజీ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

బిక్కవోలు: ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ఏర్పాటు చేస్తున్న సైకాలజీ క్యాంపును సద్వినియోగ చేసుకోవాలని ఎంఈవో వై.శివ రామకృష్ణయ్య తల్లిదండ్రులకు సూచించారు. బిక్కవోలు భవిత కేంద్రంలో గురువారం సైకాలజీ క్యాంపు జరిగింది. ఈ సందర్భంగా ఆయన కేం ద్రాన్ని సందర్శించి తల్లిదండ్రులకు పలు సూచనలిచ్చారు. సైకాలజిస్టు మేరీ సోనియా విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన ఐఈఆర్‌టీల విద్యా బోధనను పరిశీలించారు. ఐఈఆర్‌టీలు సన్యాసిరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చవితి పూజా పత్రికలతో సంపూర్ణ ఆరోగ్యం

బిక్కవోలు:జ వినాయకచవితి రోజున వినాయకునికి ప్రీతికరమైన పత్రికలతో పూజ చేస్తే పూజాఫలంతో పాటు సంపూర్ణఆరోగ్యం చేకూరుతుంది. పలువురు ఆయుర్వేద వైద్యులు పూజకు వినియోగించవలసిన పత్రికలను తెలియజేశారు.

• సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ **లై**

సత్యగౌరి **వివేకం**

పర్యావరణ పరిరక్షణకు పండుగలు దోహదం

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి : మానవ మనుగడకు పర్యావరణం ప్రధాన భూమికను పోషిస్తుందని, దీనిలో భాగంగానే హిందువుల పండుగలు ముడిపడి ఉన్నాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం అనపర్తిలోని శ్రీరామారెడ్డి జిల్లా పరిషత్ విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెమికల్‌తో కూడిన విగ్రహాల వల్ల మనుషులతోపాటు జల జీవరాశులు నశించే ప్రమా దం ఉందన్నారు. మట్టి ప్రతిమల వినియోగంపై ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. దీని కోసం విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి విద్యార్థులు ఉపాధ్యాయుల చేతుల మీదుగా మట్టి గణపతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాయిపెద్దిరాజు, హెచ్‌ఎం నల్లమిల్లి సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు వైబీఎస్ ఆచార్యులు, టీడీపీ మండల కార్యదర్శి మామిడిశెట్టి శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజిద్దాం

బిక్కవోలు: పర్యావరణ పరిరక్షణకు చవితి రోజున ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలం టూ బిక్కవోలు ఉన్నత పాఠశాల నేషనల్ గ్రీన్‌కోర్ కో-ఆర్డినేటర్, పీఈటీ ద్వారంపూడి యువరాజారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్‌జీసీ విద్యార్థులు ర్యాలీ జరిపారు. ర్యాలీని ప్రధానోపాధ్యాయుడు డి.వీర్రాఘవరెడ్డి ప్రారంభించి ప్రకృతిని పరిరక్షించవలసిన బాధ్యత అందరిపై ఉం దన్నారు. ర్యాలీలో ఉపాధ్యాయులు ఎన్‌జేకే సుభాకరరెడ్డి, పీఈటీ నరేంద్ర, సత్యనారాయణ పాల్గొన్నారు.

చుక్కలనంటిన పూజా సామగ్రి

బిక్కవోలు: వినాయకచవితి పూజా సామగ్రి, పత్రి ధరలు చుక్కలనంటాయి. పాలవెల్లికి కట్టే మొక్కజొన్న, సీతాఫలం, మారేడు, జామ, నారింజ, ఎలక్కాయలు ఒకొక్కటి పది రూపాయలు చొప్పున అమ్మారు. బత్తాయి, యాపిల్ పం డ్లు రూ. 20లు ధర పలికింది. పాలవెల్లి రూ. 50 నుంచి వంద రూపాయలు వరకు అమ్ముతున్నారు. రెండు రూపాయలకు దొరికే పత్రి పది రూపాయలకు అమ్మారు.

కిటకిటలాడిన మార్కెట్

అనపర్తి: వినాయక చవితి పూజా సామగ్రి కోసం ఏర్పాటు చేసిన దుకాణాలు కళకళలాడాయి. అయితే అమ్మకాలు లేక చిరు వ్యాపారులు డీలా పడ్డారు. అనపర్తి మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలతో మెయిన్‌రోడ్డు కిక్కిరిసింది. అయితే పండ్లు రేట్లు ఆకాశన్నంటడంతో విక్రయాలు మందకొడిగా సాగాయి. గతంలో పూజా సామగ్రికి రెండు మూడు వందలు మించేది కాదని భక్తులు వాపోతున్నారు. అయితే గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షం అమ్మకాలు తగ్గడానికి కారణమని పలువురు వ్యాపారులు వాపోతున్నారు.



ఎమ్మెల్యేకు మట్టి గణపతిని అందజేస్తున్న హెచ్‌ఎం సత్తిరెడ్డి



బిక్కవోలులో ర్యాలీ జరుపుతున్న ఎన్‌జీసీ విద్యార్థులు



దుకాణాలతో కళకళలాడుతున్న అనపర్తి మార్కెట్

అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న అడిషనల్ ఎస్ఐ రామకృష్ణ

అనపర్తి : వినాయక ఉత్సవాలలో అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ ఎస్ఐ పి.రామకృష్ణ హెచ్చరించారు. గురువారం అనపర్తి పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ వినా యక ఉత్సవాలకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మైక్ అనుమతులు డీఎస్పీ నుంచి పొందాలన్నారు. గణపతి ప్రతిమలు సాధారణ సైజులు ఉండే విధంగా కమిటీలు చూడాలన్నారు. ప్రతి మూడు గ్రామాలకు ఒక పోలీసును ఉత్సవాలపై నిఘా ఉంచుతామన్నారు. ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిమజ్జనం తేదీ సమయం, నిమజ్జనం చేసే ప్రదేశాన్ని ముందుగానే పోలీసులకు తెలియాజేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమంలో 15 సంవత్సరాల లోపు చిన్నారులను అనుమతించమని అన్నారు. సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రీస్కూల్‌లో విద్యార్థులు కరువు

రంగంపేట: ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ విద్యార్థులు అతి తక్కువగా హాజరవుతున్నా, అధికారులు పట్టించుకోక పోవటంతో పలుచోట్ల నామమాత్రంగా నడుస్తున్నాయి. వడిశలేరులోని అంగన్‌వాడీ కేం ద్రంలో విద్యార్థులు నామమాత్రంగా ఉన్నారు. ఈ సెంటర్‌లో ఆయా పిల్లలకు భోజనం పెడుతోంది. కార్యకర్త అనారోగ్య కారణంగా పర్మిషన్ తీసుకుందని ఆయా చెప్పింది. సూపర్‌వైజర్ ఎన్.నాగజయ లక్ష్మిని ఫోన్‌లో సంప్రదించగా తనకు ఏ విధమైన సమాచారం లేనందున, ఆ కార్యకర్త గైర్హాజరైనట్లేనని చెప్పారు. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో అన్న అమృత హస్తం పథకం నీరుగారుతోంది. ప్రతీ అంగన్‌వాడీ సెం టర్‌లో మధ్యాహ్నం 12 గంటలకు భోజనాలు అందించాలి. కానీ చాలాచోట్ల వీరు కనపడరు.

తూతూ మంత్రంగా విచారణ?

రంగంపేట: మండలంలోని జి దొంతమూరు అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిన కోడిగుడ్లను అంది స్తున్నారంటూ స్థానిక ఐసీడీఎస్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన విషయంలో గురువారం విచారణ జరిగింది. ఆంధ్రజ్యోతిలో అంగన్‌వాడీలో కుళ్లిన కోడిగుడ్లు సరఫరా అంటూ వచ్చిన వార్తకు ఐసీడీఎస్ నుంచి సూపర్‌వైజర్‌లు ఆ కేంద్రానికి విచారణకు వెళ్లారు. ఫిర్యాదు చేసిన వారిని పిలిపించి ఇక్కడ ఏమి జరుగుతుందో వివరంగా రాసి ఇవ్వాలని, విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పారు. ఈ విషయమై ఎమ్మార్పీఎస్ నాయకులు కుందేటి వెంకటరమణ, వి.వీర్రాజు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ కుళ్లిన గుడ్లతో సహా ఫిర్యాదును ఐసీడీఎస్ పీవోకు అందించారని, అయితే ఈ సెక్టార్ సూపర్‌వైజర్ ఎన్.నాగజయలక్ష్మి, రంగంపేట సెక్టార్ సూపర్‌వైజర్ పద్మావతితో కలిసి విచారణచేయటంఎంతవరకు సమంజసమన్నారు. కాగా,ఆంధ్రజ్యోతి వార్తకు స్పందించి విచారణ చేయగా ఆగస్టు 4న ఇచ్చిన గుడ్లు, ఉడికించకుండా ఆగస్టు 22 న పంపిణీ చేసినట్టు గుర్తించామని, కార్యకర్త గుడ్లు అందించకపోవటంతోనే పాడైపోయాయంటూ ఐసీడీఎస్ పీవో సంతకం లేకుండా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు



హర్షిణీదేవి

అనపర్తి(పెదపూడి) : విద్యార్థిని అదృశ్యంపై పెదపూడి పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ కిషోర్‌బాబు వివరాల ప్రకారం పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన కాద హర్షిణీదేవి ప్రయివేటు పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుంది. గురువారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన హర్షిణి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు విద్యార్థిని చదువుతున్న పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా, హర్షిణి బుధవారం కూడా పాఠశాలకు రాలేదని తెలిసింది. దీంతో వారు పెదపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. హర్షిణి తండ్రి కాద శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

కోటపాడు పాఠశాలలో కుళ్లిన కోడిగుడ్లు



రంగంపేట: పాఠశాలలకు సరఫరా చేసే గుడ్లు నాణ్యత లేమితో చిన్నసైజులో వస్తున్నాయని ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయులు విమర్శిస్తున్నారు. పాఠశాలలకు సరపరా చేసే గుడ్లు కనీసం వారం కూడా నిలువ ఉండటంలేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పి కోటపాడు యూపీస్కూల్‌లో రెండు వారాలుగా 265 గుడ్లు ఉడకపెట్టి కుళ్లిపోవటంతో పారవేసినట్టు ప్రధానోపాధ్యాయుడు మద్దిపాటి వెంకట్రావు తెలిపారు. గుడ్లు నాణ్యత లేకపోవటంతో గతంతో 100 గుడ్లు పాడైపోయాయని, సరఫరాదారునితో గొడవ పడితే తిరిగి అందించినట్టు తెలిపారు. ఇటీవల రెండుసార్లు ఉడకపెట్టిన గుడ్లు కుళ్లిపోవటంతో పారవేసి , విషయాన్ని ఎంఈవో కె.శ్రీనివాసరావు దృష్టికి తీసకువెళ్లిన్నట్టు హెచ్‌ఎం వెంకట్రావు తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

నంద్యాల పీఠం తెలుగుదేశం పార్టీదే

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



అనపర్తి : నంద్యాల ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి పీఠాన్ని కైవసం చేసుకుంటుందని, 20 నుంచి 25వేల మెజారిటీ ఖాయమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం అనపర్తిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి ఆదే శాల మేరకు నంద్యాల ఎన్నికలకు పార్టీ ఇన్‌చార్జిగా వెళ్లినట్టు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించినట్టు తెలిపారు. అయ్యలూరు, చాబోలు, పొన్నాపురం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించినట్టు తెలిపారు. అక్కడి ప్రజలు తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై ఉన్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులలో ఐక్యత తీసుకు రావడం ద్వారా ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేసినట్టు తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యల ద్వారా ప్రజల్లో విలువ పోగొట్టుకున్నారని అన్నారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని అన్నారు. భూమా కుటుంబంపై నంద్యాల ప్రజలకు ఉన్న అభిమానం కూడా ఈ ఎన్నికలలో విజయం చేకూర్చి పెడుతుందన్నారు. ఎన్నికల నియవావళికి అనుగుణంగా తాను ఎన్ని కల తేదీకి ముందుగానే కర్నూలు జిల్లా విడిచి కడపకు వచ్చినా తనపై ఈసీకి ఫిర్యాదు చేయడం సిగ్గు చేటని అన్నారు.

జీబీఆర్‌లో వినాయక చవితి పూజలు

అనపర్తి : వినాయక చతుర్దిని పురస్కరించుకుని అనపర్తిలోని జీబీ ఆర్ పాఠశాలలో గురువారం వినాయక చవితి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి మాట్లాడుతూ గణనాధుడి పూజించడం ద్వారా సరస్వతీ కటాక్షం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గణనాధుడికి మండపం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సలహాదారు ఆచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





గోదారి తీరాన..

పురాతన ఆలయం

167 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సిద్ధి లక్ష్మీ గణపతి ఆలయం

నేటి నుంచి గణపతి నవరాత్రి మహోత్సవాలు

గోదావరి సిటీ: చారిత్రక రాజమహేంద్రవరం నగరంలో పవిత్ర గోదావరి తీరంలో పురాతన కాలం నాటి దేవాలయాలన్నాయి. వీటితోపాటు శతాబ్దంన్నర క్రితం చిన్న ఆలయంగా ప్రతిష్ఠించి కాలక్రమేణా అభివృద్ధి చెంది నగరంలోనే ఉత్సవాలకు చిరునామాగా మారిన నాళం భీమరాజు వీధిలో వెలిసిన ఆనాటి విఘ్నేశ్వర ఆలయమే నేడు తేజోవంతంగా వెండి కాంతులతో దర్శనమిస్తున్న శ్రీసిద్ధి లక్ష్మీ గణపతి ఆలయం. గోదావరి గట్టు శ్రీ మార్కండేయేశ్వర దేవస్థానానికి అతిసమీపంలో చుట్టూ మార్కెట్ కూడలి కావడంవల్ల ఈ ఆలయం చిన్న ప్రాంగణంలో ఉన్నప్పటికీ ఉత్సవాలు మాత్రం దేవస్థానం ట్రస్టు బోర్డ్ కమిటీ శ్రీ సిద్ధి లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ, 30మంది యువ సైన్యంతో శ్రీ సిద్ధిలక్ష్మీగణపతి సేవా సమితి, మేము సైతం అంటూ శ్రీ లలితా మహిళా మండలి వారు వీరంతా ఆ గణనాథుడి సేవలో ముందుండి గణపతి నవరాత్రి మహోత్సవాలు 9రోజులపాటు అంగరంగ వైభవంగా భారీస్థాయిలో నిర్వహిస్తారు.

● వినాయకుడి విశిష్టత

ధ్వజస్తంభంతో వెలసిన వినాయక ఆలయం జిల్లాలో అయిన విల్లి గణపతి తర్వాత స్థానం ఈ ఆలయమే. గర్భాలయంలో ఎలుక వాహనంతో స్వామిని పక్కన సిద్ధిలక్ష్మీ అమ్మవారు, గణపతి శివుడి అంశ కావడంతో స్వామి ఎదురుగా నందీశ్వరుడు, శివలింగాన్ని పోలిన పానమట్టంతో కలిగిన వినాయకుడు గర్భాలయంలో దర్శనమివ్వడం ఈ ఆలయ విశిష్టత. 1858లో సర్ ఆర్థర్ కాటన్ బహుకరించిన గంట ఇప్పటికీ ఆలయంలో ఉంది.



గర్భాలయంలో స్వామి, అమ్మవార్లు

● సిద్ధి లక్ష్మీదేవి ప్రతిష్ట

1964, మార్చిలో స్వామి సన్నిధిలో శ్రీసిద్ధి లక్ష్మీదేవి ప్రతిష్ట జరిగింది. ఆనాటి నుంచి విఘ్నేశ్వర ఆలయం, అప్పటి నుంచి శ్రీ సిద్ధి లక్ష్మీగణపతి ఆలయంగా ప్రాచుర్యం పొందింది. ప్రతిఏడాది ఫాల్గుణ శుద్ధ తదియ రోజు స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అమ్మవారితో స్వామి దర్శనం రాష్ట్రంలో ఎక్కడ లేదు. నాలుగురోజులపాటు కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరుగుతాయి. మొదటిరోజు గణపతి కళ్యాణం, రెండోరోజు రుద్రాభిషేకం, గరిక పూజ, గణపతి హోమం, మూడో రోజు సదస్యం, నాలుగోరోజు శ్రీపుష్పయాగం జరుగుతాయి. ఆ రోజు అర్చన అనంతరం పువ్వులు, పండ్లతో విశేష అలంకరణలో స్వామి దర్శనమిస్తారు.



శ్రీసిద్ది లక్ష్మీగణపతి ఆలయం

ఆధ్యాత్మికం



1858 నాటి సర్ ఆర్థర్ కాటన్ బహుకరించిన గంట

● గణపతి నవరాత్రి మహోత్సవాలు

వినాయక చవితి మహాపర్వదినం సందర్భంగా ఈరోజు నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 26న ఏకాదశ రుద్రాభిషేక, గణపతి హోమం, గరికపూజ, సాయంత్రం చిన్నపిల్లలకి దైవ వేషధారణ పోటీ. 27న చందనాభిషేకం, చందనాలంకరణ, సాయంత్రం వెంకటేశ్వరస్వామివారి దివ్యకళ్యాణ మహోత్సవం, 28 సాయంత్రం సహస్ర దీపాలంకరణ, 29న ఉదయం 8 గంటలకు సహస్ర మోదక అర్చన, 30న ఉదయం ఏడు గంటలకు గణపతి హోమం, సాయంత్రం ఆరు గంటలకు గణపతి కళ్యాణం, 31న ఉదయం 8 గంటలకు నారికేళ అభిషేకం, అనంతరం పల్లకీ సేవ, కోలాటం, సెప్టెంబర్ 1న ఉదయం పది గంటలకు కుంకుమపూజ, 2న ఉదయం 8 గంటలకు స్వామివారికి పెన్నులతో పూజ, సాయంత్రం ఊంజల్ సేవ, అన్నమాచార్య సంకీర్తనలు జరుగుతాయి. ఈ నవరాత్రుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

● గణపతికి వెండి ముఖద్వారం ప్రారంభోత్సవం



నేడు ప్రారంభం కానున్న స్వామి వెండి ముఖ ద్వారాలు, తలుపులు

వినాయకచవితి పర్వదినం కావడంతో శ్రీసిద్ధి లక్ష్మీగణపతి స్వామికి ముఖద్వారం అంతరాలయం వెండి ద్వారం, గర్భాలయ వెండి ద్వారం ఈ రోజు అతిథుల సమక్షంలో ప్రారంభోత్సవం జరగనుంది. అంతరాలయం వెండి ద్వారం సిటీ శాసనసభ్యులు ఆకుల సత్యనారాయణ, గర్భాలయ వెండి ద్వారం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, శ్రీసిద్ధిలక్ష్మీ గణపతి ముఖ ద్వారా గుడా చైర్మన్ గన్నికృష్ణ, శ్రీగణపతి ఉత్సవ విగ్రహ ప్రారంభోత్సవం 22వ వార్డు కార్పొరేటర్ మాటూరి రంగారావు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇత్తడి నందీశ్వరుడ్ని కూడా ప్రారంభించనున్నారు.




గోదావరి గట్టున ఆలయ ముఖ ద్వారం



ధ్వజస్తంభం దగ్గర నేటి నుంచి ఇత్తడితో దర్శనమిస్తున్న నందీశ్వరుడు

● విఘ్నాలు తొలగించే స్వామి



అప్పట్లో చిత్రపు వెంకటాచలం దంపతులు ఈ ఆలయ ప్రతిష్ట సమయంలో పాల్గొన్నారనేది పెద్దలు చెప్పారు. మూడు తరాలుగా స్వామి సేవలో ఉన్నాం. నా కుమారుడు వినయ్‌శర్మ కూడా స్వామిసేవలో ఉన్నాడు. ప్రతినెల శుద్ధ చవితి రోజున విశేష గరిక పూజ, గణపతి హోమం, రుద్రాభిషేకం జరుగుతుంది. బహుళ చవితి శంకట హర చతుర్థి రోజు విశేష గరిక పూజ జరుగుతుంది. ఉదయం 6 నుంచి 11 వరకు, సాయంత్రం 5 నుంచి 8 వరకు స్వామి దర్శనం ఉంటుంది. సోమ, బుధవారాలు విశేష అభిషేకాలవల్ల భక్తులు అధిక సంఖ్యలో స్వామిని అమ్మవారిని దర్శించుకుంటారు. కళ్యాణ మహోత్సవాలు, చవితి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతాయి. విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చే వినాయకుడు ఈ పర్వదినాన్ని ప్రతిఒక్కరూ దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలి.

-కపిలవాయి వెంకటేశ్వరశర్మ, ఆలయ అర్చకులు

● భక్తుల సహాయ సహకారాలతోనే ఆలయ అభివృద్ధి



నేను రెండేళ్లుగా ఆలయ చైర్మన్‌గా స్వామి సేవలో ఉన్నాను. ఆ స్వామి కరుణ కటాక్షాలవల్ల దశాబ్ధకాలం నుంచి ఆలయంలోపల ముఖద్వారాలు, తలుపులు వెండితో ఏర్పాటు చేయాలనే సంకల్పం నా సమయంలో కార్యరూపం దాల్చింది. ఆలయ అర్చకులకు గతేడాది ఆలయం వెనుక క్వార్టర్స్ సువిశాలంగా నిర్మించి ఇచ్చాం. గోదావరి గట్టున ఆలయ ముఖద్వారం నిర్మించాం. ఈవో సీహెచ్‌వీ లక్ష్మి సహాయంతో ఈ ఆలయ అభివృద్ధి జరుగుతుంది. కోరిన కోర్కెలు తీర్చే ఆ గణనాథుడి సేవలో ఈ సంవత్సరం కూడా ఉత్సవ కమిటీ, గణపతి సేవా సమితి, లలితా మహిళా మండలి, మా ట్రస్ట్ సభ్యులు సహకారంతో ఉత్సవం నిర్వహిస్తున్నాం. భక్తులందరూ స్వామిని దర్శించుకుని ఆ స్వామి కరుణా కటాక్షానికి పాత్రులు కావాలని కోరుకుంటున్నాను. పూజా కార్యక్రమంలో పాల్గొనే వారు 9052055566, 9849542088, 9247461213 నెంబర్లలో సంప్రదించాలి.

-శెట్టి జగదీష్, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్

నేడు బీజేపీ నేత పురందేశ్వరి ప్రచారం

భానుగుడి: బీజేపీ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి బీజేపీ, టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా శుక్రవారం ప్రచారం చేయనున్నారని బీజేపీ జిల్లా, నగర అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య, పెద్దిరెడ్డి రవికిరణ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు 5వ డివిజన్, 10.45 గంటలకు 4వ డివిజన్, 11.30 గంటలకు 41వ డివిజన్, 12.15 గంటలకు 47వ డివిజన్, మధ్యాహ్నం 2.30 గంటలకు 39వ డివిజన్, 3.15 గంటలకు 36వ డివిజన్, 4 గంటలకు 29వ డివిజన్, 4.45 గంటలకు 9వ డివిజన్‌లో ప్రచారం చేస్తారు. ఆమె ప్రచారానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని కోరారు.

తెలుగింటి ఆడపడుచులకు టీడీపీలోనే సముచితస్థానం

మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



33వ డివిజన్ టీడీపీ అభ్యర్థి గుజ్జు దుర్గ ప్రచార సభలో మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, హాజరైన మహిళా కార్యకర్తలు



డైరీఫారం సెంటర్ (కార్పొరేషన్): తెలుగింటి ఆడపడుచులకు టీడీపీ హయాంలోనే సముచిత స్థానం లభించిందని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. 33వ డివిజన్ టీడీపీ అభ్యర్థి గుజ్జు దుర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కామేశ్వరీనగర్ కమ్యూనిటీ హాలులో జరిగిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. తాను కాకినాడలోనే ప్రాథమిక డిగ్రీ చదువుకున్నానన్నారు. తన 36ఏళ్ల రాజకీయ ప్రజా జీవితంలో కాకినాడతో ఎంతో అనుబంధం ఉందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కాకినాడను గెలిపించి కానుకగా ఇవ్వాలన్నారు. సమావేశంలో అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్, మాడుగుల మాజీ ఎమ్మెల్యే రామానాయుడు, టీడీపీ నాయకులు గుజ్జు లక్ష్మణరావు పాల్గొన్నారు. అనంతరం కామేశ్వరీనగర్, అచ్చిరాజు వీధి తదితర ప్రాంతాల్లో మంత్రి, నాయకులు పర్యటించారు.

ఏటిమొగలో వైసీపీ ఇంటింటా ప్రచారం

పాల్గొన్న ఎంపీ విజయసాయిరెడ్డి



33వ డివిజన్ టీడీపీ అభ్యర్థి గుజ్జు దుర్గ ప్రచార సభలో మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్

జగన్నాథపురం (పోర్టు సిటీ): టీడీపీ ఎన్నికలకు ముందు హామీలిచ్చేసి అధికారంలోకి వచ్చాక ప్రజలను ఏమార్చడం అలవాటు చేసుకుందని, కాకినాడలో అభివృద్ధి చూస్తే ఆ విషయం అర్థమవుతుందని వైసీపీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, నాయకుడు మోపిదేవి వెంకటరమణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వారు 14, 15 డివిజన్లలో పర్యటించారు. అభ్యర్థులు అంకాడి సత్తిబాబు, పినపోతు సత్తిబాబులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో మాజీ మంత్రి ముత్తా గోపాలకృష్ణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధి కాంక్షించే టీడీపీని గెలిపించండి

మంత్రులు ప్రత్తిపాటి, కొల్లు, పితాని



11వ డివిజన్ టీడీపీ అభ్యర్థి గద్దేపల్లి దానమ్మ ప్రచార ర్యాలీలో మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, పితాని సత్యనారాయణ

డైరీఫారం సెంటర్ (కార్పొరేషన్): నగరాభివృద్ధిని కాంక్షించే టీడీపీని కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిపించాలని మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, పితాని సత్యనారాయణ ఓటర్లను కోరారు. 11వ డివిజన్ టీడీపీ అభ్యర్థి గద్దేపల్లి దానమ్మను గెలిపించాలని గురువారం డైరీఫారం అపార్ట్‌మెంట్ల ఏరియాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలతో ఏర్పాటు చేసిన ర్యాలీలో మంత్రులు ప్రసంగించారు. టీడీపీకి కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతంలో పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలన్నారు. కాకినాడను స్మార్ట్ సిటీగా ఎంపిక చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.400 కోట్లు మంజూరు చేయించారన్నారు. ప్రచారంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, టీడీపీ నాయకులు గుత్తుల సాయి, గద్దేపల్లి దాను, దిబ్బాడ పోలరాజు పాల్గొన్నారు. అనంతరం వారు డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు.

రామరాజ్యమా! రౌడీ రాజ్యమా?

హోం మంత్రి రాజప్ప

గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం రామరాజ్యానికా! రౌడీ రాజ్యానికా అని హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఓటర్లను ఆలోచింపజేసేలా మాట్లాడారు. టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు. 38వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి మాకినీడి శేషుకుమారి మద్దతుగా గురువారం చినరాజప్ప, రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వావిలాల సరళాదేవి, పోతుల విశ్వం ప్రచారం చేశారు. కాకినాడను స్మార్ట్ సిటీగా ప్రకటించి అభివృద్ధి చేస్తున్న టీడీపీ మున్ముందు తీరాన్ని మరింత అభివృద్ధి చేస్తుందన్నారు.

39వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి ప్రచారం



గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): 39వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి మల్లిపూడి నాగ సూర్యదీపిక గురువారం పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అందరికీ అందుబాటులో ఉండి డివిజన్‌లోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇస్తూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆమె వెంట మల్లిపూడి వీరేంద్ర (వీరు), పలువురు నాయకులు ఉన్నారు.



23 డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న నరసాపురం ఎమ్మెల్యే బండారుమాధవరావు తదితరులు



15వడివిజన్‌లో టీడీపీ అభ్యర్థితో కలిసి ప్రచారం చేస్తున్న గాజువాక ఎమ్మెల్యే వాసుపల్లి గణపతిరావు

జగన్నాథపురం డివిజనల్‌లో ఇంటింటా ప్రచారంలో నేతలు

జగన్నాథపురం (పోర్టు సిటీ): ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రచారం ఊపందుకుంటోంది. టీడీపీ, వైసీపీ నేతలు డివిజన్ల వారీగా ఇన్‌చార్జిల హోదాలో అభ్యర్థుల గెలుపు బాధ్యతను తమ భుజాలపై వేసుకుని ప్రతి ఇంటికీ తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గురువారం జగన్నాథపురం పరిధిలోని 14, 15వ డివిజన్లలో టీడీపీ అభ్యర్థులు వనమాడి ఉమాశంకర్, అరదాడి శివలకు మద్దతుగా గాజువాక ఎమ్మెల్యే వాసుపల్లి గణపతిరావు పాల్గొన్నారు. ఆయన అభ్యర్థిని వెంట పెట్టుకుని ఇంటింటికీ తిరిగి టీడీపీ చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం సాగించారు. కాటేనికోన, ఐ.పోలవరం జడ్పీటీసీలు నాగిడి నాగేశ్వరరావు, పేరాబత్తుల రాజశేఖర్, మత్స్యకార కో-ఆపరేటివ్ చైర్మన్ బలసాడి రంగారావు, విశాఖ జిల్లా మత్స్యకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

23వ డివిజన్ టీడీపీ అభ్యర్థి గుత్తుల జగదాంబ, 22వ డివిజన్ అభ్యర్థి వనమాడి శివప్రసాద్‌లకు మద్దతుగా నరసాపురం ఎమ్మెల్యే బండారు మాధవరావు, తుని నియోజకవర్గ ఇన్‌చార్జి యనమల కృష్ణుడు, అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడు ఎడ్ల రాజా (భేతాళుడు), బీజేపీ కార్యదర్శి ముసలగంటి సురేష్, టీడీపీ కార్యదర్శి కోట్ని వీరబాబు, కొల్లిపేట, కేశవదాసుపాలెం, రెల్లిపేట, కేశనవారిదొడ్డిలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో పార్టీకి పెరుగుతున్న మద్దతుపై ఆరా తీసిన నాయకులు ఉదయం డివిజన్ నాయకులతో సమీక్ష నిర్వహించారు.

33వ డివిజన్‌లో మంత్రి ప్రత్తిపాటి ప్రచారం

కాకినాడ సిటీ: 33వ డివిజన్‌లో పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. టీడీపీ, బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్, పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ కేవీవీ సత్యనారాయణరాజు, అభ్యర్థి బుజ్జి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

24 గంటలూ అందుబాటులో ఉంటాను: సూర్మ

గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): కార్పొరేషన్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే 24 గంటలూ అందుబాటులో ఉంటానని 38వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పొన్నకాయల సూరమ్మ తెలిపారు. శివసేన బలపర్చిన ఆమె గురువారం ఓటర్లను ఆకట్టుకున్నారు. కొత్త రాజకీయ ఒడంబడికకు తెరతీసి స్వతంత్ర అభ్యర్థిని గెలిపిస్తే 38వ వార్డు అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తామన్నారు. ఓటర్లు మంచి, చెడు ఆలోచించి ఎప్పుడు అందుబాటులో ఉంటే అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోటేశ్వరరావు కోరారు.

38వ డివిజన్‌లో పళ్లంరాజు ప్రచారం

గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): 38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీతల కమలాదేవి ప్రచారంలో గురువారం మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజు పాల్గొన్నారు. డివిజన్‌లోని ఓటర్లను కలిసి తమ అభ్యర్థికి ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, డివిజన్ ఇన్‌చార్జి కురెళ్ల గంగరాజు, అంకం గోపి, లోవరాజు పాల్గొన్నారు.

ఉద్యోగ సంక్షేమానికి పెద్ద పీట

ఉద్యోగ సంఘాల నాయకుల సమావేశంలో టీడీపీ నేతలు

కాకినాడ సిటీ: టీడీపీ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు అనేక చర్యలు చేపట్టారని టీడీపీ నేతలు తెలిపారు. గురువారం మాజీ ఎమ్మెల్సీ చైతన్యరాజు ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో భాగంగా 43 శాతం ఫిట్‌మెంట్, 21 అంశాల సమస్యల పరిష్కారం వంటివి ప్రభుత్వం చేపట్టిందన్నారు. సమావేశంలో టీడీపీ 50వ డివిజన్ అభ్యర్థి పలివెల వెంకటత్రిమూర్తులు, ఎన్జీవో సంఘ అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం, ఎమ్మెల్సీ రవికిరణ్‌వర్మ, 49వ డివిజన్ టీడీపీ అభ్యర్థి పాలిక ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆ డివిజన్లలో జోరుగా టీడీపీ ప్రచారం

నాగమల్లితోట జంక్షన్: కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ ప్రచారం జోరందుకుంది. 22, 23 డివిజన్లలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, 8, 39 డివిజన్లలో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు ప్రచారం చేశారు. 46వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి కోరుమిల్లి బాలప్రసాద్‌కు మద్దతుగా కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ, 41వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి గోడి సత్యవతి తరపున మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ఓటు వేసి గెలిపించాలని కోరారు.

43వ డివిజన్‌లో వేగుళ్ల ప్రచారం

డైరీఫారం సెంటర్ (కార్పొరేషన్): 43వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి జేడీ పవన్‌కుమార్‌కు మద్దతుగా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రతాప్‌నగర్ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఆయనతోపాటు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఈ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. డివిజన్ టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సినీ నటుడు విజయ్‌చందర్ ప్రచారం

గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): 38వ డివిజన్ వైసీపీ అభ్యర్థి యార్లగడ్డ పద్మజ ప్రచారంలో సినీ నటుడు విజయ్‌చందర్ సాయిబాబా వేషధారణలో ఓటర్లను దీవిస్తూ వినూత్న రీతిలో ప్రచారం సాగించారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో వైపీపీని గెలిపించాలని, యువ నాయకురాలికి మద్దతు తెలిపాలని కోరారు.

మట్టి విగ్రహాలు వాడదాం.. స్వచ్ఛభారత్‌ను ప్రోత్సహిద్దాం..


ఐడియల్ కాలేజ్‌లో విగ్రహం అందజేస్తున్న దృశ్యం


విద్యాంజలిలో వినాయకులను చేస్తున్న విద్యార్థులు


ఆదిత్య విద్యార్థుల ర్యాలీ


ఎన్ఎఫ్‌సీఎల్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

నాగమల్లితోట జంక్షన్: ఆధ్యాత్మిక విషయాలు పర్యావరణానికి మేలు చేసేవిగా ఉండాలి కాని కీడు చేసేవిగా ఉండకూడదనే నినాదంతో వినాయక చవితికి మట్టి విగ్రహాలు వాడదాం స్వచ్ఛభారత్‌ను ప్రోత్సహిద్దాం అంటూ ఐడియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం టూటౌన్ నూకాలమ్మ గుడి వద్ద మట్టి విగ్రహాలను ఇస్తూ కరపత్రాలను పంచారు. అధ్యాపకురాలు నిర్మలారాణి మాట్లాడుతూ పాస్టర్ ఆఫ్ పారిస్‌తో, రసాయనాలతో, విషతుల్యమైన రంగుతో చేసే విగ్రహాలు పర్యావరణానికి ప్రమాదకరమన్నారు. మట్టి విగ్రహాలతోనే వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు.

ప్రతాప్‌నగర్ (కాకినాడ): విద్యాంజలి పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా అగ్ని, ఆకాష్, త్రిశూల్, పృథ్వీ, హౌస్ విద్యార్థుల మధ్య వినాయక విగ్రహాల తయారీలో పోటీ నిర్వహించారు. ఆకాష్ హౌస్ విద్యార్థులు విలువలను అందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియజేసే వినాయకుడిని మట్టి, ఊలు ఉపయోగించి తయారు చేశారు. సగ్గుబియ్యం, పసుపు, కుంకుమ ఉపయోగించి వినాయకుని చిత్రాన్ని రూపొందించి సబ్బులతో రంగురంగుల వినాయకులను తయారు చేశారని పాఠశాల కార్యదర్శి వి.సంధ్య తెలిపారు. పృథ్వీ హౌస్ విద్యార్థులు ప్రధాని మోదీ ఇచ్చిన మేక్ ఇండియా నినాదాన్ని బలపరుస్తూ చైనా వస్తువులను వాడకుండా నిషేధించాలని తెలిపే వినాయకుడిని తయారు చేశారు. సృజనాత్మకతతో వివిధ రకాల గణపతి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులను పాఠశాల అకడమిక్ డైరెక్టర్ జయబాబు అభినందించారు.

ప్రతాప్‌నగర్ (కాకినాడ): మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు గురువారం ర్యాలీ నిర్వహించారు. మట్టిబొమ్మల ప్రాముఖ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్ కరుణ తెలిపారు. విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను ప్రతి ఇంటికీ పంచుతూ కరపత్రాలను అందజేశారు. ర్యాలీలో ఎన్ఎస్ఎస్ సలహా కమిటీ సభ్యుడు సత్యనారాయణ, కో-ఆర్డినేటర్ బీఈవీఎల్ నాయుడు, ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు పాల్గొన్నారు.

భానుగుడి: పర్యావరణానికి హాని కలగకుండా ఉండాలనే లక్ష్యంతో సాధన ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్వీ మాధవరావు మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజకు వినియోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగమల్లితోట జంక్షన్: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ఎన్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ హెడ్ జీవీఎస్ ఆనంద్ పిలుపునిచ్చారు. కర్మాగారం ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. నాగార్జున కర్మాగారం ఉద్యోగులకు కూడా మట్టి విగ్రహాలను పత్రి, గొడుగులను అందించారు. కార్యక్రమంలో ల్యాబ్ డీజీఎం జేకే ప్రసాద్, జీఎం జీవీఆర్‌కే రాజు, డాక్టర్ కేవీఎస్ మూర్తి, పీఆర్వో వి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్షిత సాగుపై శిక్షణా కార్యక్రమం

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎన్టీఆర్ స్మారక సమావేశ మందిరంలో గురువారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పాలిహౌస్, ఫీడ్‌నెట్ హౌస్‌లలో రక్షిత సాగుపై శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జేసీ-2 రాధాకృష్ణమూర్తి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఉద్యానవన శాఖ గుంటూరు ఏడీ శర్వణన్ పాలిహౌస్, గ్రీన్‌హౌస్ టెక్నాలజీలకు సంబంధించిన పథకాలను గూర్చి వివరించారు. జిల్లాలో 20 మంది రైతులను సిద్ధం చేశామని, ఒక ఎకరానికి రూ.54 లక్షల వరకు వ్యయం అవుతుందని తెలిపారు. ఉద్యానవన శాఖ కాకినాడ ఏడీ గోపీకుమార్ మాట్లాడుతూ ఈ పథకానికి సంబంధించి పూర్తి వివరాలు తెలిపారు. శిక్షణలో 20 మంది రైతులు, 30 మంది ఉద్యానవన శాఖ అధికారులు, 50 మంది ఎంపీఈవోలు, పెద్దాపురం ఉద్యానవనశాఖ అధికారి సిరిల్ పాల్గొన్నారు.

వర్షంలోనూ టీడీపీ ప్రచారం

గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): వర్షంలో సైతం టీడీపీ నాయకులు ప్రచారం కొనసాగించారు. 40వ డివిజన్ టీడీపీ అభ్యర్థి సుంకర శివప్రసన్నకు ఓటు వేసి గెలిపించాలని ఎంపీ తోట నరసింహం గురువారం ఓటర్లను అభ్యర్థించారు. అభివృద్ధే మంత్రంగా ముందుకెళుతున్న శివప్రసన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

• సినిమా గైడ్

ఆనంద్	అర్జున్‌రెడ్డి
అంజని	ఆనందో బ్రహ్మ
గీత్	జంటిల్‌మెన్ (హిందీ)
సంగీత్	లై
దేవీస్క్రీన్1	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్ 2	ఫిదా
దేవీస్క్రీన్ 3	వివేకం
శ్రీప్రియ	వీఐపీ-2
పద్మప్రియ	వివేకం
సీ1	జయ జానకి నాయక
సీ2	జయ జానకి నాయక
మయూరి	వీఐపీ-2
సత్యగౌరి	గౌతమ్‌నంద
తిరుమల	అర్జున్‌రెడ్డి
వీర్‌కమల్	జయ జానకి నాయక
లక్ష్మి	వివేకం

కర్నూలు సంఘటనపై

కాకినాడ ప్రైవేట్ స్కూల్స్ సంఘం బంద్

నాగమల్లితోట జంక్షన్: కర్నూలులోని ఒక ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులపై విద్యార్థి సంఘం నాయకుల దాడిని ఖండిస్తూ కాకినాడ ప్రైవేట్ స్కూల్స్ సంఘం గురువారం బంద్ నిర్వహించి పాఠశాలలకు సెలవు ప్రకటించి నిరసన తెలిపింది. కాకినాడ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు శ్రీనగర్‌లో గల ఆదిత్య స్కూలు ఆవరణలో సమావేశం నిర్వహించాయి. దీనికి ఆదిత్య స్కూలు డైరెక్టర్ దీపికరెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థి సంఘ నాయకులు చేసిన దాడిని ఖండించారు. ప్రైవేట్ స్కూల్స్ సంఘ అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ కర్నూలులో జరిగిన సంఘటనలు భవిష్యత్‌లో జరగకుండా విద్యార్థి సంఘ నాయకులు జాగ్రత్త పడాలని, వారితో క్షమాపణ చెప్పించాలని, దాడికి కారకులైన వారిని న్యాయపరంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో సామాస్కూలు ఈశ్వర్, దుర్గాప్రసాద్, సురేష్, ప్రగతి పూర్ణచంద్రరావు, ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ శేషారెడ్డి, నగరంలోని వివిధ పాఠశాలల యాజమానులు తదితరులు పాల్గొన్నారు.


ఆదిత్య స్కూల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సంఘ అధ్యక్షుడు విజయ్

రేపు ఉద్యోగ మేళా

భానుగుడి: వికాస ఆధ్వర్యంలో పెద్దాపురం మహారాణి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో పేటీఎం, రిలయన్స్, వినిండో కంపెనీల్లో ఉద్యోగాలకు ఈ నెల 26న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు వికాస పథక సంచాలకుడు వీఎన్ రావ్ తెలిపారు. ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఎంసీఏ (ఫ్రెషర్స్) విద్యార్హత కలిగిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు వేతనంతో కూడిన నియామక పత్రాలను అదే రోజు అందజేస్తారని తెలిపారు. ఆసక్తి, అర్హత గలవారు ఆ రోజు ఉదయం 8 గంటలకు బయోడేటా, జిరాక్స్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకి హాజరు కావాలన్నారు. పూర్తి వివరాల కోసం W వెబ్‌సైట్Wసంప్రదించాలని సూచించారు.



సాగులో మెళకువలు పాటించి సత్ఫలితాలు సాధించాలి

కరప: రైతులు సాగులో మెళకువలు పాటించి సత్ఫలితాలు సాధించాలని ఏఈవో ఎస్.సత్యనారాయణస్వామి సూచించారు. కొరుపల్లి గ్రామంలో గురువారం ఆయన చంద్రన్న రైతు క్షేత్రాన్ని సందర్శించి సంబంధిత రైతులతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రెడ్డి వీర వెంకట సత్యనారాయణ ఆజోస్పైల్లం బయో ఫెర్టిలైజర్ మందును రైతులకు అందజేశారు.





2వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి కేఎస్ఎస్‌బీ సత్తిబాబు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
అదే డివిజన్‌లో వైసీపీ అభ్యర్థి సంగిశెట్టి జాహ్నవి తరపున ప్రచారం చేస్తున్న చలమలశెట్టి సునీల్

అభ్యర్థుల పోటాపోటీ ప్రచారం

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలో గల 1,2,3,49,50 డివిజన్లలో వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు గురువారం పోటీపోటీగా ప్రచారం నిర్వహించారు. 49వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థిని పాలిక ఉషారాణికి, 50వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి త్రిమూర్తులుకు మద్దతుగా మద్దతుగా ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్యే అనంతలక్ష్మి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 2వ డివిజన్‌లో వైసీపీ అభ్యర్థి సంగిశెట్టి జాహ్నవికి మద్దతుగా చలమలశెట్టి సునీల్, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ తదితరులు ప్రచారం చేపట్టారు. 2వ డివిజన్ టీడీపీ అభ్యర్థి కేబీఎస్ సత్తిబాబుకు మద్దతు తెలుపుతూ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఇతర నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 50వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి చింతపల్లి చంద్రశేఖర్‌కు మద్దతుగా రాష్ట్ర బీసీ ఉద్యమ నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు పలువురు బీసీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. 3వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి గుత్తుల అచ్చియ్యమ్మ పలువురు మహిళలతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.



49వ డివిజన్‌లో
టీడీపీ అభ్యర్థి పాలిక ఉషారాణి ప్రచారం





3వ డివిజన్ ప్రచారంలో భాగంగా ఓటు అభ్యర్థిస్తున్న టీడీపీ అభ్యర్థి గుత్తుల అచ్చియమ్మ, 50వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి చింతపల్లి చంద్రశేఖర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీసీ ఉద్యమ నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు

బ్రాందీషాపు ఏర్పాటును వ్యతిరేకిస్తూ గొర్రిపూడిలో ఆందోళన

కరప: గొర్రిపూడి తుల్యభాగ డ్రైన్ గట్టుపై బ్రాందీషాపు ఏర్పాటును వ్యతిరేకిస్తూ గురువారం పలువురు గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామంలో ఇప్పటికే ఉన్న మద్యం షాపుతో పలు ఇబ్బందులు పడుతున్నామని, మరలా ఇప్పుడు మరో షాపును తుల్యభాగ స్నానఘట్టం వద్ద పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆందోళనకు నేతృత్వం వహించిన ఎంపీటీసీ భర్త, వైసీపీ నాయకుడు చీకాల సుబ్బారావు తెలిపారు. ఇక్కడ షాపు ఏర్పాటుచేస్తే స్నానఘట్టం వద్ద మహిళలు స్నానం చేయడానికి వీలులేకుండా పవిత్ర జలాలు అపవిత్రమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని బ్రాందీ షాపులపై ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అయినా నిర్వాహకులు ఏమాత్రం పట్టించుకోకుండా షాపు ఏర్పాటుచేస్తున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడకు చేరుకుని ఆందోళనకారులతో చర్చించి శాంతింపజేశారు. ఆందోళనలో వాసంశెట్టి శ్రీనివాస్, కేతా వెంకటరమణ, మీసాల రాజు, గండి వెంకట్రాజు, యర్రంనీడి సత్యనారాయణ, ఊబా కిషోర్, పుణ్యమంతుల తాతాజీ, మల్లాడి నూకరాజు, పలువురు మహిళలు పాల్గొన్నారు.



బ్రాందీ షాపు ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న గొర్రిపూడి గ్రామస్తులు

• సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	వివేకం
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	రారండోయ్ వేడుక చూద్దాం

నలుగురి సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా జేఎన్టీయూకే ఆమోదం

జేఎన్టీయూకే: పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు ఎం.కిషోర్, కె.రమణ్‌లాల్, ప్రసాదరావు, పి.రాము సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా జేఎన్టీయూగా ఆమోద ముద్ర లభించినట్టు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. కిషోర్, రమణ్‌లాల్, ప్రసాదరావులకు ఫార్మసీ విభాగంలోను, రాముకు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలోను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డులు లభించాయన్నారు.

యానాం సమాచారం





నారాయణ స్కూలులో తయారు చేసిన భారీ పాలవెల్లి వద్ద విద్యార్థులు

మట్టి గణపతే మహా గణపతి

యానాం: యర్రా గార్డెన్స్‌లోని నల్లం రెసిడెన్షియల్ కాన్సెప్ట్ స్కూలులో సుమారు 500 మంది విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలను ఛైర్మన్ నల్లం నాగబాబు అందజేశారు. కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ లక్ష్మీసుధ, ప్రధానోపాధ్యాయురాలు పి.ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. నారాయణ స్కూలు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి గణపతే మహా గణపతి అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ పాలవెల్లి తయారు చేసి పాఠశాల ప్రాంగణంలో పూజలు చేశారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఉదయం వినాయక ఆలయంలో మట్టి ప్రతిమలు, కొబ్బరికాయలు, అరటి పళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామారావు, నల్లా వెంకన్న, సూర్యప్రకాష్, అరుణ్‌రాజ్, సుబ్బారావు, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. కాగా వినాయక చవితి ఉత్సవాలకు ఆయా కమిటీల నేతృత్వంలో వేదికలు ఏర్పాటుచేశారు. గణపతి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబరు మూడో తేదీ వరకు పిల్లారాయుని ఆలయం వద్ద జరిగే పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్ కోరారు. ప్రతీరోజూ స్వామివారిని వివిధ వాహనాలపై ఊరేగించనున్నారు. వినాయక చవితి సామగ్రిని కొనుగోలు చేసుకునేందుకు అధిక సంఖ్యలో ప్రజలు రావడంతో విష్ణాలయం వీధి, చిన్నా సెంటరు కిక్కిరిశాయి. పోలీసు శాఖ నిబంధనలను పాటించి ఉత్సవదారులు ఏర్పాట్లు చేసుకోవాలని సీఐ ఖైదాజం సూచించారు.





నల్లం స్కూలులో విద్యార్థికి మట్టి విగ్రహం అందజేస్తున్న ఛైర్మన్ నాగబాబు,
ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న దృశ్యం

53 ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహాల తయారీ



యానాం: యానాం నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట అగ్రహారానికి చెందిన విశ్రాంత ఉద్యోగి మహదేవ నాగేశ్వరరావు 53 సంవత్సరాలుగా మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను తయారు చేస్తూ ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. 1964వ సంవత్సరం నుంచి పూర్తిగా ఇసుక, నల్లజిగురు, మట్టి వెదురు బద్దల సహకారంతో వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. అదే విధంగా అగ్రహారం, కొత్తపేట, తోటవారి వీధిలలో అత్యంత వైభవంగా నిర్వహించే ఉత్సవాలకు ఆయన పెద్ద వినాయక విగ్రహాలను తయారు చేసి ఇస్తున్నారు. కుమారులు గణేశ్వరరావు, నూకరాజు, ఏసుబాబు సహకారంతో ప్రతీ సంవత్సరం విగ్రహాల తయారు చేస్తున్నట్టు నాగేశ్వరరావు చెప్పారు.

ప్రత్యేక ఆకర్షణగా వినాయక లడ్డూలు



యానాం: వినాయకచవితి సందర్భంగా సుబ్రహ్మణ్య భారతి వీధి, విష్ణాలయం వీధిల్లో గల వసుంధర స్వీట్ స్టాల్స్ యజమానులు నాయుడు, బంగారం నేతృత్వంలో ప్రత్యేక లడ్డూలను తయారుచేశారు. వినాయకచవితి ఉత్సవదారులు ఇచ్చిన ఆర్డర్ల మేరకు వీటిని ఒక్కొక్కటి 20 నుంచి 50 కిలోల వరకు తయారు చేశారు. ప్రత్యేక ఆకర్షణగా వున్న వీటిని స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.



ఆకట్టుకున్న మట్టి వినాయక ప్రతిమ

కొత్తపేట: కొత్తపేట పొట్టిశ్రీరాములువీధికి చెందిన నల్లా మంజుశ్రీ అంగుళం సైజులో మట్టి వినాయకుని ప్రతిమ తయారుచేసింది. ఈ సైజులో మట్టి వినాయకుడు చాలా అందంగా అబ్బురపరిచేలా ప్రతిమ ఆకర్షణీయంగా ఉంది. వానపల్లి పీహెచ్‌సీలో పనిచేస్తున్న నల్లా బాబి కుమార్తె అయిన మంజుశ్రీ ఇంటర్ ఫస్ట్‌ఇయర్ చదువుతుంది.

వినాయక చవితి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



వినాయక మండపాలకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం



రావులపాలెం కళావెంకట్రావు సెంటర్‌లో సందడి

రావులపాలెం రూరల్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రావులపాలెం కళావెంకట్రావు సెంటర్ సందడి వాతావరణం నెలకొంది. మండల ప్రజలు పాలవెల్లిలు, పత్రి, పువ్వులు కొనుగోలు చేసేందుకు తరలిరావడంతో కళావెంకట్రావు సెంటర్ సందడి వాతావరణం నెలకొంది. రద్దీతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వినాయకచవితి సందర్భంగా రావులపాలెం మండలంలోని ఆలయాల్లో ప్రత్యేక మండపాల వద్ద గణపతి నవరాత్రులు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

●సిద్ధార్థలో చవితిపూజలు

రావులపాలెం రూరల్: రావులపాలెం సిద్ధార్థ పాఠశాలలో డైరెక్టర్ కె.ముల్లారావు ఆధ్వర్యంలో విద్యార్థులు వినాయక చవితి పూజలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు పలు నృత్యాలు ప్రదర్శించారు. వినాయకచవితి విశిష్టత నాటక ప్రదర్శన ఇచ్చారు. అనంతరం విద్యార్థులందరికీ మట్టి ప్రతిమలను అందజేశారు. కార్యక్రమంలో ఏవో ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెదిరేశ్వరం జడ్పీ పాఠశాలలో రూరల్ సైంటిఫిక్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ అధ్యక్షుడు సీహెచ్ మోహనరావు ఆధ్వ ర్యంలో విద్యార్థులకు మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు కె.వీరవేణి, కె.హారిక, ఎస్‌వీఎస్ఎన్ పద్మావతి, కరుణశ్రీ, అనసూయ, చిన్నమ్మి, పద్మావతి, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలు

ఆలమూరు: వినాయక చవితి ఉత్స వాలలో భాగంగా గురువారం ఆలమూరు శ్రీసిద్ధార్థ హైస్కూల్‌లో విద్యార్థులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్సవాలను స్కూల్ డైరెక్టర్ కె.ముల్లారావు ప్రారంభించి వినాయక చవితి ఉత్సవాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పరిపాలనాధికారి శివరావు, ప్రిన్సిపాల్ ప్రమోద్, భావన తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి

రావులపాలెం రూరల్: ప్రతి విద్యార్థి వినాయకచవితిని పురస్కరించుకుని పూజా మందిరం వద్ద ఏర్పాటుచేసే వినాయక ప్రతిమలను మట్టివి వినియోగించుకోవాలని హెచ్ఎం పి.వెంకటరెడ్డి అన్నారు. స్థానిక జడ్పీ బాలికల పాఠశాలలో డీవీ మధుమూర్తి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు.

మట్టి ప్రతిమలు పంపిణీ:

రావులపాలెంలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ సీహెచ్ ఉదయభాస్కర్ వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఛాంబర్ అధ్యక్షుడు కర్రి సుబ్బారెడ్డి, పవన్ మణికంఠ పాల్గొన్నారు.



మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

కొత్తపేట: కొత్తపేట విద్యాబాలమందిర్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలను పాఠశాల కరస్పాండెంట్ ఆర్.అనూరాధ పంపిణీ చేశారు. ఈసందర్భంగా డైరెక్టర్ ఆర్‌కే ఆచార్యులు మాట్లాడుతూ మట్టి ప్రతిమలను వినియోగించడం వల్ల కాలుష్యం ఉండదని, ప్రజల ఆరోగ్యానికి ప్రతిఒక్కరూ మట్టి ప్రతిమలనే ఉపయోగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్‌కోత

కొత్తపేట: కొత్తపేట మండలంలో శనివారం విద్యుత్ కోత విధిస్తున్నట్టు అమలాపురం ఆపరేషన్స్ డీఈ సాల్మన్‌రాజు తెలిపారు. శనివారం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 3గంటలవరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని సబ్‌స్టేషన్‌లో మరమ్మతులతో పాటు మెయింటెనెన్స్ పనులు చేయనున్నట్టు విద్యుత్‌శాఖ ఏఈ సీహెచ్ సూర్యారావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న కాపుల నిరసనలు

ఆలమూరు:కాపులను బీసీలలో చేర్చాలని కోరుతూ కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేస్తున్న ఆందోళనకు మద్దతుగా ఆలమూరులో కాపులు గురువారం నిరసనలు కొనసాగించారు. కాపు సంఘం మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో స్థానిక కూరగాయల మార్కెట్లో కూరగాయలు అమ్మకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ముద్రగడ చేపట్టిన పాదయాత్రను అడ్డుకోవడం అన్యాయమని, కాపులను బీసీలలో చేర్చడానికి టీడీపీ ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు చల్లా నానాజీ, డీపీ రావు, మెండు శ్రీనివాస్, చిన్నం చిన్న, చల్లా భూషణం తదితరులు పాల్గొన్నారు.



బాబా ఆలయాల్లో పూజలు

ఆత్రేయపురం: షిరిడీసాయినాధుని మందిరాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్రేయపురం, ర్యాలీ, వెలిచేరు తదితర గ్రామాల్లోని సాయి మందిరాలు భక్తజనంతో కిటకిటలాడాయి. బాబాకు క్షీరాభిషేకం నిర్వహించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలు కిటకిటలాడాయి.

చవితికి ఏర్పాట్లు

వినాయకచవితి పర్వదినం సందర్భంగా వినాయకుని ఆలయాల వద్ద ఏర్పాట్లు చేశారు. మట్టి వినాయకుడి విగ్రహాలను నిత్యకూడళ్ల వద్ద ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చురుగ్గా నిర్వహిస్తున్నారు. శుక్రవారం వినాయక మందిరాల్లో ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. పత్రి, పండ్లు కొనుగోలు చేసుకుని ఇళ్ల వద్ద వినాయకచవితికి ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

నూరు శాతం ప్రగతి సాధించాలి

ఆత్రేయపురం: ఓడీఎఫ్ గ్రామాల్లో నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ ఎస్.రాజేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఆత్రేయపురం, మెర్లపాలెం తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. గ్రామాలను సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఓడీఎఫ్ గ్రామాలను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ నెలాఖరునాటికి నూరుశాతం ప్రగతి సాధించాలని కోరారు. ఆత్రేయపురం మండలంలోని రెండవ విడత తొమ్మిది గ్రామాల్లో 1557 మరుగుదొడ్లు నిర్మించాలని సూచించారు. అనంతరం మండలపరిషత్ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు, ఎంపీడీవో ఝాన్సీ, ఇన్‌చార్జి డీఎల్‌పీవో డీవై నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ లక్ష్మీపతిరావు, డీఈ రామలింగప్రసాద్, ఏఈ వీరభద్రరాజుతో ఆయన సమీక్షించారు.



ఆత్రేయపురంలో సమీక్షిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ



రైతులకు సాగు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న ఏవో జె.భార్గవమహేష్

సాగు ధృవీకరణ పత్రాలతో రైతులకు మేలు

రావులపాలెం రూరల్జ సాగు ధృవీకరణ పత్రాలు తీసుకుని రైతులు తమ పంటపొలాలకు పెట్టుబడి నిమిత్తం బ్యాంకుల్లో రుణాలు పొందవచ్చునన్నారు. తద్వారా రైతులకు మేలు కలుగుతుందన్నారు. ఈసందర్భంగా ఈతకోటలో రైతులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ సాగు ధృవీకరణ పత్రాలు పొందిన రైతులను వ్యవసాయశాఖ సిబ్బంది సహకారంతో బ్యాంకురుణాలు పొందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పొడగట్లపల్లిలో పంటపొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నానిబాబు, నందిని, గోవిందు, మణికంఠ పాల్గొన్నారు.

పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన



అవగాహన నిర్వహిస్తున్న దృశ్యం

రావులపాలెం రూరల్: రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత క్రమశిక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ఎన్.సునీత అధ్యక్షతన జరిగింది. కన్వీనర్ ఎన్.సునీత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు సమిష్టికృషి ఎంతో అవసరమన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అవలంభించాలన్నారు. విద్యార్థులు వారికి వచ్చే రిజర్వేషన్ పొందాలన్నారు. కార్యక్రమంలో ఎ.రాజేశ్వరి, జి.సుజ్ఞాని, హేమలత, దుర్గాభవానీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



బకాయిల వసూళ్లకు స్పెషల్‌డ్రైవ్

ఆత్రేయపురం: నీటి తీరువా బకాయిలు వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆత్రేయపురం, మెర్లపాలెం గ్రామాల్లో ల్యాండ్ కన్వర్షన్ భూములను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమలాపురం డివిజన్‌లో రూ.5.52కోట్లు నీటి తీరువా వసూళ్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 46శాతం వసూళ్లు నిర్వహించారన్నారు. ఈ నెలాఖరులోగా నూరుశాతం వసూళ్లు నిర్వహించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తారని తెలిపారు. ఈయనవెంట తహసీల్దార్ వరదా సుబ్బారావు, ఆర్ఐ పద్మ పాల్గొన్నారు.

చంద్రన్న రైతు క్షేత్రం

ఆత్రేయపురం: చంద్రన్న రైతు క్షేత్రాన్ని ఏర్పాటుచేసి రైతులకు ఎంతో ప్రయోజనాలు అందిస్తున్నట్టు వ్యవసాయ శాఖ ఏడీఏ బాబూరావు పేర్కొన్నారు. గురువారం వసంతవాడలో చంద్రన్న రైతుక్షేత్రం నిర్వహించారు. వసంతవాడలో సుమారు 25 ఎకరాల్లో చంద్రన్న రైతు క్షేత్రానికి ఎంపికచేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుత వరిసాగులో వ్యాధులు అక్కడక్కడా వ్యాపించాయన్నారు. చీడపీడల నివారణ కోసం చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. వ్యవసాయాధికారిణి కె.సునీత, విస్తరణాధికారులు మృదుల, అశోక్ పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల పోస్టర్ ఆవిష్కరణ

ఆత్రేయపురం సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్నారు. దీనికి సంబంధించి మిలీనియం మార్చ్ పోస్టర్‌ను గురువారం ఎంపీడీవో ఝాన్సీ తహసీ ల్దార్ వరదా సుబ్బారావు ఆవిష్కరించారు. సెప్టెంబరు 1న విజయవాడలో సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ ఆందోళనకు సన్నద్ధమవుతున్నారు. సీపీఎస్ ఉద్యోగులంతా తరలిరావాలని పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



★★★★★

పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ ర్యాలీ



కపిలేశ్వరపురం: మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ మండలంలోని అంగర విద్యార్థులు గురువారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వినాయక చవితి పురస్కరించుకుని విద్యార్థులు ఫ్ల కార్డులతో నినాదాలు చేస్తూ వీధుల్లో ర్యాలీ చేస్తూ మట్టి విగ్రహాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యాన్ని తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మట్టివినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ పరమహంస

'పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడి ప్రతిమను వాడాలి'

రాయవరం: ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలతో వినాయకచవితి చేసుకోవాలని సోమేశ్వరం మాజీ సర్పంచ్ వై.ఆర్కే. పరమహంస పిలుపునిచ్చారు. గురువారం సోమేశ్వరంలో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం వద్ద తయారుచేసిన మట్టివినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పరమహంస మాట్లాడుతూ రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలవల్ల పర్యావణానికి ఏర్పడే ముప్పుపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, గ్రామస్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ వనరుల కేంద్రం జిల్లారిసోర్సుపర్సన్ మేడపాటి సత్యనారాయణరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మండపేటలో తరలిస్తున్న భారీ గణనాధుని ప్రతిమలు

ఉండ్రాలయ్య పండగకు సర్వం సిద్ధం





రాయవరంలో చవితికి మండపం సన్నద్ధం చేస్తున్నగ్రామస్థులు, కపిలేశ్వరపురంలో వెలవెలబోతున్న దుకాణాలు

రాయవరం/మండపేట/కపిలేశ్వరపురం: భాద్రపద శుద్ధ చవితి(వినాయక) పురస్కరించుకుని పండ్లు, పూజా సామగ్రి, పువ్వుల కొనుగోలుతో గురువారం మార్కెట్లు కిటకిటలాడాయి. వినాయకుడిన్ని పూజిస్తే సర్వవిఘ్నాలు తొలగుతాయనే విశ్వాసంతో భక్తులు చవితి జరుపుకునేందుకు సన్నద్ధమయ్యారు. వివిధ రకాల పత్రి, పువ్వులు, పండ్లు, వినాయకుడి మట్టి ప్రతిమలు, పూలదండలతో రాయవరం బస్టాండ్ సెంటర్‌లో స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. మండలంలోని 12 గ్రామాల్లో చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లను పూర్తిచేశాయి. ప్రత్యేక చలువ పందిళ్లలో నవరాత్రులు నిర్వహించేందుకు ఏర్పాటుచేశారు. రాయవరం, వి.సావరం, నదురుబాద, వెదురుపాక, లొల్ల, మాచవరం, సోమేశ్వరం, పసలపూడి, చెల్లూరు, వెంటూరు, కూర్మాపురం, కురకాళ్ళపల్లిల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండపేటలోని గొల్లపుంత, కొండపల్లి వీధి, రావులపేట, సైదులపేట, గాంధీనగర్, ఎస్సీ కాలనీ, పాటిమీద, మహిళానగర్, చిన్నకారుల స్టాండ్, వల్లూరి వారి వీధి తదితర ప్రాంతాలలో చలువ పందిళ్లు నిర్మించి విద్యుత్ దీపాల అలంకరణ కోసం ముస్తాబు చేశారు. రోడ్డుపై విద్యుత్ దీపాలు, రంగురంగు తోరణాలతో అంగరంగ వైభంగా వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

కపిలేశ్వరపురంలో వెలవెల

కపిలేశ్వరపురం మండలంలోని గ్రామాల్లో పువ్వులు, పండ్లు, పత్రులు, పాలవెల్లులు, కొనుగోలుతో దుకాణాలు రద్దీగా మారాయి. కపిలేశ్వరపురంలో చవితి బేరాలులేక వ్యాపారులు అయోమయానికి గురయ్యారు. ఎంతో పెట్టుబడి పెట్టి ఆశగా పండ్ల దుకాణాలు, గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసినప్పటికీ కొనుగోలుదారులు కరువయ్యారని వాపోయారు. పువ్వులు, పండ్లు అధిక ధరలకు విక్రయించడంతో కొనుగోలు దారులు నిరాశకు గురయ్యారు. గణనాధుని ప్రతిమలు కూడా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం చవితి సందర్భంగా ఆల యాలను రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. చలువ పందిర్లు ఏర్పాటు చేశారు.

శ్రీధర్ సేవలు ప్రశంసనీయం



వల్లూరులో శ్రీధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కపిలేశ్వరపురం: ఉపాధ్యాయునిగా చిట్టూరి శ్రీధర్ పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధి చేసిన సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం మండలంలోని వల్లూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లిన శ్రీధర్‌కు సన్మానసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ గుత్తుల శ్రీనివాస్, తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా శ్రీధర్ కష్టించి పనిచేసి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారన్నారు. అనంతరం శ్రీధర్‌కు ఆత్మీయతా సత్కారం ఇచ్చి పూలమాలలతో సాలువాలు కప్పి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పుట్టా అమ్మిరాజు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



వల్లూరులో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కపిలేశ్వరపురం: ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రుణాలకు సంబంధించి గురువారం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రతాప్ ఆధ్వర్యంలో వల్లూరు చైతన్య గోదావరి గ్రామీణబ్యాంక్ ఇన్‌చార్జ్ బ్రాంచ్ మేనేజర్ మణికంఠ సమక్షంలో ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి 78 మందికి, బీసీ కార్పొరేషన్ 73 మందికి, కాపు కార్పొరేషన్‌కు సంబంధించి 103 మందికి మొత్తం 254 మందికి ఇంటర్వ్యూలు జరిపారు. అంగర ఎస్‌బీఐలో మండలపరిషత్ సీనియర్ అసిస్టెంట్ త్యాగరాజు ఆధ్వర్యంలో, బ్రాంచ్ మేనేజర్ పి. రాజేష్ సమక్షంలో ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి 58 మందికి, బీసీ కార్పొరేషన్ 139 మందికి, కాపు కార్పొరేషన్‌కు సంబంధించి 441 మందికి మొత్తం 638 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమాల్లో కమిటీ మెంబర్లు కొండేటి నాగేశ్వర్రావు, వంగా శ్రీనివాస్, సర్పంచ్‌లు గుత్తుల శ్రీనివాస్, బట్టా షణ్ముఖ శ్రీనివాస్, ఎంపీటీసీ సూరంపూడి సత్యనారాయణ, తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



సత్యా ఆర్ట్స్ కుంచెతో రంగులద్దుకున్న ఖైరతాబాద్ గణపతి

ఖైరతాబాద్ గణేశుడికి కాజులూరు రంగు



తెలుగురాష్ట్రాల్లోనే అత్యంత ప్రాధాన్యం కలిగిన ఖైరతాబాద్ గణనాధుడికి ఎనిమిదేళ్లుగా సత్యాఆర్ట్స్ వారు రంగులు వేస్తున్నారు. ఎన్నో ప్రత్యేకతలున్న గణపతి విగ్రహానికి అద్దిన రంగులే ప్రధాన భూమికను పోషిస్తాయనడంలో సందేహం లేదు. బొజ్జగణపయ్యకి ఆకర్షణీయమైన రంగులు వేసేదీ మన జిల్లావాసులే కావడం గమనార్హం. కాజులూరు మండలం గొల్లపాలేనికి చెందిన సత్యాఆర్ట్స్ వ్యవస్థాపకుడు గీసాల వీర వెంకట సత్యనారాయణ(సత్య) 8 సంవత్సరాల నుంచి ఖైరతాబాద్ వినాయకుడికి రంగులు వేయడం ప్రారంభించారు. కొంత కాలం తర్వాత ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆయనకి ఎంతో ఇష్ట మైన ఈ రంగాన్ని ఆయన సోదరుడు ఇతరులతో కలిసి కొనసాగిస్తున్నాడు. వినాయకచవితికి 15రోజుల ముందుగానే 15 మంది కళాకారులు హైదరాబాద్ బయలేద్దరి వెళ్లారు. చవితికి రెండు రోజుల ముందుగానే 57 అడుగుల గణపతికి రంగులు వేయడం పూర్తి చేశారు. దిల్‌సుఖ్‌నగర్‌లో మరో 27అడుగుల విగ్రహానికి సత్యాఆర్ట్స్ సిబ్బంది రంగులు వేసి జిల్లాకు చేరుకున్నారు. ప్రతిష్టాత్మక ఖైరతాబాద్ గణపతికి రంగులు వేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు గీసాల భీమేష్ తెలిపారు. తన అన్నయ్య సత్య ఆశయ సాధన కోసం కళారంగాన్ని కొనసాగించనున్నట్టు ఆయన వివరించారు.

● సినిమా గైడ్

మండపేట	
సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా
కపిలేశ్వరపురం	
అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

మట్టి విగ్రహాలు శ్రేయస్కరం

మండపేట: పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు శ్రేయస్కరమని మండపేట రూరల్ సీఐ కోనా లక్ష్మణరెడ్డి అన్నారు. మండపేట నియోజకవర్గ ఎలక్ట్రినిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో గురువారం స్థానిక కలువపువ్వు సెంటర్ వద్ద మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ప్రతీ ఏడాది మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉచితంగా అందజేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేసోకతంది. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సీఐ లక్ష్మణరెడ్డి, టౌన్ ఎస్ఐ ఎండీ నసీరుల్లా, కపిలేశ్వరపురం మండల తహసీల్దార్ నరసింహులు, ఎలక్ట్రానిక్ మీడిమా ప్రతినిధులు రెడ్డి ఉమేష్, ఎన్.నరేష్, బిఎస్‌కెబీఎన్.మల్లేశ్వర్, కె.సత్యనారాయణ, అడ్డగళ్ల రాము, సిహెచ్.లక్ష్మినారాయణరాజు, ఎన్ఎన్.సూర్యప్రకాష్, నరాల రమేష్, కెవీసి.కుమార్ పాల్గొన్నారు.



మండపేటలో మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న దృశ్యం

★★★★

ఆంధ్రజ్యోతి

5

ముమ్మిడివరం

శుక్రవారం 25/8/2017

ముమ్మిడివరం । కాట్రేనికోన । ఐ.పోలవరం । తాళ్లరేవు

అనాథ ఆశ్రమ బ్రాహ్మణులకు చేయూత

ఐ.పోలవరం: కశ్యప పథకంలో భాగంగా అనాథ ఆశ్రమ బ్రాహ్మణులకు ఆర్థికచేయూతను అందించే మరో కొత్తపథకాన్ని ప్రారంభించనున్నట్టు కార్పొరేషన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగాభట్ల రవిప్రసాద్‌శర్మ తెలిపారు. కశ్యప ఆహార, ఆశ్రమం పథకంలో భాగంగా మరో రెండు పథకాలు అమలుచేయనున్నారు. అనాథ ఆశ్రమంలో కాలం వెల్లదీస్తున్న బ్రాహ్మణులకు, భర్త వదిలేసి ఆదరణ లేకుండా జీవిస్తున్న మహిళలకు నెలకు రూ.2వేలు అందించనున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఇటువంటి లబ్ధిదారులు కశ్యప పథకంలో నెలకు రూ.వెయ్యి పొందుతున్నారన్నారు. ఇందుకు సంబంధించి లబ్ధిదారులు ఈనెల 31లోగా సంబంధిత పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకోవాలని ఆయన సూచించారు.



రుణాలకు దరఖాస్తులు అందిస్తున్న లబ్ధిదారులు

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ఐ.పోలవరం: కార్పొరేషన్ రుణ సౌకర్యం పొందే లబ్ధిదారులకు గురువారం మండలపరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణ సౌకర్యం పొందేందుకు దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులకు బ్యాంకు అధికారుల సమక్షంలో ఎంపిక నిర్వహించారు. మండల స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో కార్య క్రమం జరిగింది. ఎంపీపీ ఇందుకూరి పద్మ, మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, ఇందుకూరి కేశవరామరాజు, ఎంపీడీవో కేసీహెచ్ అప్పారావు, వైస్ ఎంపీపీ నల్లా మోహనరావు, జన్మభూమి కమిటీ సభ్యులు రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, కాశి పరివాజ్‌కుమార్, కాకర్లపూడి రాజేష్, వనచర్ల వెంకటేశ్వరరావు, బ్యాంకు మేనేజర్లు పురుషోత్తమకుమార్, ఉదయకుమార్, శ్రీనివాస్, సూపరింటెండెంట్ సీహెచ్‌ఎస్ఆర్ సుబ్రహ్మణ్యం, ఈవోపీఆర్‌డీ పి.హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియుల సంఘం హర్షం

ముమ్మిడివరం: ఓబీసీ కమిషన్ నియమించి బీసీ కులాలను ఏ,బీ,సీ,డీ వర్గీకరణ చేయడానికి కేంద్రం నిర్ణయం తీసుకోవడం పట్ల ముమ్మిడివరం అగ్నికుల క్షత్రియసంఘం హర్షం వ్యక్తం చేసింది. ముమ్మిడివరంలో నాట్ర వీర్రాజు అధ్యక్షతన గురువారం కుల సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నిర్ణయం వల్ల వెనుకబడిన తరగతులకు చెందిన అనేక ఉపకులాల వారికి సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. కమిషన్ కాలపరిమితి గడువు 12 వారాలు విధించడం హర్షణీయమన్నారు. సమావేశంలో ఓలేటి సూర్యప్రకాశరావు, ఇస్నేపల్లి ఆదినారాయణ, అంగాని కన్న మహారాజు, రచ్చా ప్రకాశరావు పాల్గొన్నారు.

'ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'



తాళ్లరేవు: కర్నూలు జిల్లాలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాళ్లరేవు మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పలువురు కరస్పాండెంట్‌లు మండల ప్రజాపరిషత్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బీవీఏ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి నిరుద్యోగులు భారం కాకుండా పాఠశాలలను ఏర్పాటుచేసుకుని గౌరవప్రదంగా జీవిస్తున్న యాజమాన్యంపై దాడులు అన్యాయ మని ఖండించారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుం డా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి పితాని బాలవెంకటరమణ, గౌరవాధ్యక్షుడు పట్టా ఆదినారాయణవర్మ, గుబ్బల శ్రీనివాస్, ముద్దుకృష్ణ పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	లై

చవితి సామాగ్రి విక్రయాలతో మార్కెట్ కళకళ



ముమ్మిడివరంలో పూజా సామగ్రి అమ్మకాలతో సందడిగా ఉన్న దుకాణాలు

ముమ్మిడివరం: వినాయక చవితి సందర్భంగా చవితి పూజా సామగ్రి విక్రయ దుకాణాలతో ముమ్మిడివరం మార్కెట్ కళకళలాడింది. బళ్లగేటు, హైస్కూల్ సెంటర్‌లలో పూజాసామగ్రి దుకాణాలు ఏర్పాటుచేశారు. భక్తులు పూజాసామగ్రి కొనుగోలుకు బారులుతీరారు. రోడ్లన్నీ రద్దీగా మారాయి.

మార్కెట్ సెంటర్‌లోని లక్ష్మీగణపతి, బళ్లగేటు సెంటర్‌లోని త్రిముఖగణపతి, పోలీస్‌స్టేషన్ సెంటర్‌లోని విజయలక్ష్మి గణపతి, కొండాలమ్మ చింత తదితర ప్రాంతాలలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీలు భారీ ఏర్పాట్లు చేపట్టాయి. ఆయా ఆలయాల వద్ద పందిళ్లు వేసి విద్యుత్‌దీపాలతో అలంకరించారు. వినాయక ఉత్సవ విగ్రహాలను సిద్ధం చేశారు. ఆలయాలను రంగులతో ముస్తాబు చేశారు.



కాట్రేనికోనలో పూజా సామగ్రి అమ్మకాలతో సందడిగా ఉన్న దుకాణాలు

వినాయక చవితి సందడి

కాట్రేనికోన: కాట్రేనికోన గేట్ సెంటర్‌లో గురువారం వినాయకచవితి సామగ్రి విక్రయాలు జోరుగా జరిగాయి. పరిసర ప్రాంతాలకు ప్రధాన వాణిజ్యకేంద్రంగా ఉన్న కాట్రేనికోనలో అధికసంఖ్యలో చవితి సామగ్రి దుకాణాలు ఏర్పాటుచేశారు. దీనితో గురువారం మధ్యాహ్నం నుంచి సామగ్రి కొనుగోలు చేసేందుకు పలు గ్రామాల నుంచి జనం తరలివచ్చారు. ఈ కారణంగా కాట్రేనికోన గేట్ సెంటర్ జనంతో కిటకిటలాడింది.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

తాళ్లరేవు: తాళ్లరేవు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెన్మెత్స శ్రీనివాసరాజు(శ్రీధర్) ఆధ్వర్యంలో 300 మట్టి వినాయక విగ్రహాలను గురువారం సంతపేట సెంటరులో ప్రజలకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిక్షణలో భాగంగా రంగుల విగ్రహాలు వాడరాదన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సతీష్‌కుమార్, కోశాధికారి తొగరు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలతోనే పర్యావరణ రక్షణ

ఐ.పోలవరం: ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని మురమళ్ల శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ జి.వెంకట్రాజు సూచించారు. వినాయకచవితి సందర్భంగా విద్యార్థులకు మట్టి ప్రతిమల తయారీ పోటీలు నిర్వహించారు. మట్టి ప్రతిమలు తయారుచేసి విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. వినాయకచవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి బొమ్మలను పూజించాలని విద్యార్థులు పిలుపునిచ్చారు.



మురమళ్లలో విద్యార్థులు తయారుచేసిన మట్టి గణపతులు

మాలకొండయ్యను గెలిపించండి

ఎమ్మెల్యేదాట్ల సుబ్బరాజు

తాళ్లరేవు: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో 9వ డివిజన్ టీడీపీ, బీజేపీ అభ్యర్థిగా యెనిమిరెడ్డి మాలకొండయ్యను గెలిపించాలని ముమ్మిడివరం ఎమ్మెల్యేదాట్ల సుబ్బరాజు కార్యకర్తలను కోరారు. గురువారం బీజేపీ కాకినాడ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ సోము వీర్రాజు అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సూర్యనారాయణరాజు, కర్రి చిట్టిబాబు, తాళ్లరేవు అధ్యక్షుడు కముజు ఉమామహేశ్వరరావు, కాజులూరు మండలాధ్యక్షుడు దూడల శంకరనారాయణ, ఎస్సీ మోర్చా నాయకుడు రొక్కాల సత్తిబాబు, జనరల్ సెక్రటరీలు దేవు పట్టాభి, సలాది సత్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాట్ల



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీఎస్ఎన్ మూర్తి

'విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి'

ఐ.పోలవరం: విద్యార్థులు డిగ్రీల కోసం కాకుండా విజ్ఞానం పెంపొందించుకునేలా విద్యను అభ్యసించాలని మాజీ ఆధార్ అడిషనల్ డైరెక్టర్ పీఎస్ఎన్‌మూర్తి సూచించారు. ఐ.పోలవరం జడ్పీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. భవిష్యత్‌లో ప్రపంచాన్ని శాసించే శక్తి ఒక్క విజ్ఞానానికి మాత్రమే ఉంటుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచి కంప్యూటర్, ఇంటర్నెట్ అంశాలవైపు దృష్టిసారించాలని సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వజన కళామండలి అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, పి.సుభాష్‌చంద్రబోస్, ఇన్‌చార్జి హెచ్‌ఎం పాపారావు, యలమంచిలి బాలరాజు, పెయ్యల పరశురాముడు, యువీ వెంకట్రావు, పి.సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.



చోరీ జరిగిన తీరును పరిశీలిస్తున్న పోలీసులు

దొంతికుర్రులో దొంగతనం

రూ.2 వేలు, కెమెరా చోరీ

కాట్రేనికోన: దొంతికుర్రుకు చెందిన తాడి సన్యాసిరావు ఇంట్లో దొంగలు పడి రూ.2వేలు, కెమేరా దొంగిలించారు. సన్యాసిరావు వ్యక్తిగత పనులపై ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి 15 రోజుల క్రితం పూణె వెళ్లారు. గురువారం ఇల్లు శుభ్రపర్చడానికి వచ్చిన పనిమనిషి ఇంటి తాళం తీసి వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో ఇరుగుపొరుగువారికి విషయం తెలిపింది. సన్యాసిరావు సోదరుడు సూర్యప్రకాష్ ఫిర్యాదుమేరకు ముమ్మిడివరం ఇన్‌చార్జి ఎస్ఐ బి.ప్రభాకరరావు సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. కాకినాడ నుంచి క్లూస్ టీమ్‌ను రప్పిస్తున్నట్టు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ప్రభాకరరావు తెలిపారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

ప్రతీ ఇంటి వద్ద మొక్కలను నాటాలి

సర్పంచ్ శ్రీనివాస్

తాళ్లరేవు: ప్రతీ ఇంటి వద్ద మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరికీ ఉందని సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించే బాధ్యత కూడా చేపట్టాల న్నారు. మొక్కనిలబడే వరకు సంరక్షిస్తే తరువాత మనలను కాపాడుతుందన్నారు. అనంతరం ప్రజలకు మొక్కలను పంపి ణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి విజెవి. రమణ, బొంతు శ్రీనివాస్, ప్రజలు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త నందకిశోర్



బెల్లంపూడిలో చంద్రన్న రైతుక్షేత్రం వద్ద రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త ఎం.నందకిశోర్

పి.గన్నవరం రూరల్: ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రతిరైతు నీటియాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం.నందకిశోర్ చెప్పారు. బెల్లంపూడిలో చంద్రన్న రైతుక్షేత్రం వద్ద సబ్‌డివిజన్ ఏడీ బి.నాగకుమార్ అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తు తం మండెపురుగు, ఆకుముడత ఎక్కువగా ఉందని, వీటి నివారణకు వ్యవసాయాధికారుల సూచనలతో మందులను పిచికారీ చే యాలని ఆయన సూచించారు. అలాగే ఏడీ బి.నాగకుమార్ మాట్లాడుతూ ఏరు వ్యవస్థ ను పటిష్ట పరిచేందుకు ఆఖరిదమ్ములో భాస్వ రం వేయాలని ఆయన సూచించారు. అనంతరం క్లస్టర్ రిసోర్స్‌పర్సన్స్ రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సీహెచ్‌డీ విజయకుమార్, క్లస్టర్ రిసోర్స్‌పర్సన్లు సన్నిబాబు, మహిత, ఏఈవో ఎస్‌వీ సూరిబాబు, ఎంపీఈవోలు సీహెచ్ సాగర్, డి.సుబ్బారాయుడు, బి.శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు



పి.గన్నవరంలో పూజాసామగ్రితో ఏర్పాటుచేసిన షాపులు



మామిడికుదురులో మట్టి విగ్రహాలను అందిస్తున్న సత్యనారాయణ

పి.గన్నవరం రూరల్: వినాయకచవితిని పురస్కరించుకుని గణనాథుడి ఉత్సవాలకు వాడవాడలా ఘనంగా ఏర్పాట్లు చేశారు. పి.గన్నవరం, నరేంద్రపురం, మొండెపులంక, లంకల గన్నవరం, ఆటోయూనియన్ల ఆధ్వర్యంలో ఆలయాల వద్ద చలువపందిళ్లు ఏర్పాటుచేసి విద్యుద్దీపాలంకరణలతో ఉత్సవ ఏర్పాట్లు ఘనంగా చేశారు. గురువారం వినాయక చవితి పూజాసామగ్రిని కొనుగోలు చేసేందుకు వినియోగదారులతో ప్రధాన సెంటర్లు కళకళలాడాయి. పర్యావరణ పరిరక్షణ నిమిత్తం మట్టి వినాయకుల ప్రతిమలకు అధిక ప్రాధాన్యతనివ్వడంతో వినియోగదారులు మట్టి వినాయకుని కొనుగోలుకు ఆసక్తి కనబరిచారు.

మామిడికుదురు: గ్రామాల్లో వినాయకచవితి సందడి నెలకొంది. చవితిని పురస్కరించుకుని పలు గ్రామాల్లో భారీస్థాయి నుంచి ఒక మోస్తరు వరకు గణనాథుడి విగ్రహాలు వెలిసాయి. చవితికి ఉపయోగించే పండ్లు, పత్రుల దుకాణాలతో గురువారం మార్కెట్లు కళకళలాడాయి. మామిడికుదురు, పాశర్లపూడి, జగ్గన్నపేట మార్కెట్లు కొనుగోలుదారులతో నిండిపోయాయి. శుక్రవారం వినాయకచవితిని ఘనంగా నిర్వహించుకోవడానికి భక్తులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

మట్టి ప్రతిమల పంపిణీ

మామిడికుదురు: మట్టి విగ్రహాలను వాడి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని దీప్తి కళాశాలల కరస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం దీప్తి కళాశాలల ప్రాంగణంలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కళాశాల సిబ్బందితోపాటు విద్యార్థులకు కరస్పాండెంట్ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాలు వాడడం వల్ల పర్యావరణం పాడవకుండా ఉంటుందని తెలిపారు.

నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

పి.గన్నవరం రూరల్: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రవాణాశాఖ నూతనంగా సవరించిన చట్టం ప్రకారం వాహనదారులు కచ్చితమైన నియమనిబంధనలు పాటించాలని సీఐ బి.పెద్దిరాజు అన్నారు. పి.గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిబంధనల ప్రకారం వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే వాహనాలను సీజ్‌చేసి వారిపై ఐపీసీ 336 మోటారువాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. రవాణా వాహనాలు నడిపే వ్యక్తులకు లైసెన్స్‌తోపాటు బ్యాడ్జ్ ఉండాలని సూచించారు. హెవీ మోటారు వెహికల్స్ అయితే హెవీలైసెన్స్ తప్పనిరి అని ఆయన చెప్పారు. అలాగే పోలీసు, రవాణా అధికారు లు వాహనాలు తనిఖీ చేసేటపుడు బండి సీబుక్, ఇన్స్యూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ చూపించాలన్నారు. డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ ఆదేశాలతో తనిఖీలు నిర్వ హిస్తామని, ప్రతిఒక్కరూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన హెచ్చరించారు.

మామిడికుదురు: ఆటో, మోటారు యూనియన్లు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలుంటాయని నగరం ఎస్‌ఐ జి.వెంకటేశ్వరరావు తెలియజేశారు. పాశర్లపూడి పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం మండలంలోని ఆటో, టాటా ఏస్ వాహనాల యూనియన్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎస్‌ఐ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధికసంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించా రు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారికి సహకారం అందిస్తే చర్యలు తప్పవని చెప్పారు. కార్యక్రమంలో వివిధ యూనియన్ నాయకులు, హెడ్‌కానిస్టేబుల్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ఆటోయూనియన్ మాట్లాడుతున్న నగరం ఎస్‌ఐ

1న మిలీనియం మార్చ్

తహసీల్దార్ జి.చిన్నిబాబు

మామిడికుదురు: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలంటూ నిర్వహించే మిలీనియం మార్చ్‌కు సంబంధించిన పోస్టర్లను గురువారం మామిడికుదురు రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.చిన్నిబాబు ఆవిష్కరించారు. మిలీనియం మార్చ్ కార్యక్రమాన్ని సెప్టెంబరు 1న విజయవాడలో ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వై.రాంబాబు, ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు కోన శ్రీనివాసరావు, కమ్యూనిటీ మొబలైజర్ కాండ్రేగుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	వివేకం
శ్రీనివాస	అర్జున్‌రెడ్డి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



అయినవిల్లి ఎస్‌బీఐ వద్ద కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

అయినవిల్లి: అయినవిల్లి మండలంలో కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. గురువారం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కార్పొరేషన్ రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో వై.లక్ష్మయ్యబాబు, బ్యాంకు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు సక్రమంగా నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

'ప్రైవేటు యాజమాన్యాలపై దాడులు తగవు'

పి.గన్నవరం రూరల్: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై దాడులు చేయడం బాధాకరమని, ఇటువంటి దాడుల నుంచి ప్రభుత్వం రక్షణ కల్పించాలని పి.గన్నవరం మండల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం నిరసన వ్యక్తం చేసింది. ఇటీవల కర్నూలులో ప్రైవేటు పాఠశాలపై జరిగిన దాడికి పి.గన్నవరంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య కోసం ప్రభుత్వం నిధులు ఇవ్వాలని, ఫీజు రాయితీలను, ఈఎస్‌ఐ ప్రభుత్వమే భరించాలని, కమర్షియల్ పన్నులు రద్దుచేయాలని డిమాండు చేశారు. పి.గన్నవరం సెంటర్‌లో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. పి.గన్నవరం పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి డిమాండ్లతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గోపీనాథ్, ఏవీఆర్ హనుమాన్, గూటం రత్నంరాజు, ఎన్.శ్రీనివాస్, గోపాలకృష్ణ, ఎస్‌వీ కృష్ణ, ఎన్.ప్రసన్న కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

అంబాజీపేట: ర్యాగింగ్‌లకు పాల్పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, చదువుపై శ్రద్ధ వహించి ప్రతిభావంతులు కావాలని అంబాజీపేట ఎస్.ఐ రుద్రరాజు భీమరాజు సూచించారు. మండలంలోని పుల్లేటికుర్రు ఆదర్శ విద్యాసమితి జూనియర్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే ప్రభుత్వం కఠినమైన సెక్షన్ విధిస్తోందన్నారు. నేరాలు రుజువైతే జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తారని చెప్పారు. ప్రతి విద్యార్థి, తోటి వారి పట్ల సోదరభావంతో మెలగాలన్నారు. కేసు నమోదైన విద్యార్థికి ప్రభుత్వోద్యోగం, విదేశీ ప్రయాణం వంటి అవకాశాలు ఉండవని స్పష్టం చేశారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.చంద్రరావు, అధ్యాపకులు సలాది శ్రీరామచంద్రమూర్తి, ఎవీఎస్.ఫణిరాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అంబాజీపేట: వర్షాకాలంలో వచ్చేవ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి వి.పద్మదీపిక సూచించారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ మేడిద రంగాజానకీప్రసాద్(చిన్న) అధ్యక్షతన అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రులలో ప్రసవాలు జరిగేలా సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. పీహెచ్‌సీలో రోగులకు అందుబాటులో వైద్యులు ఉంటున్నారన్నారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉన్నాయన్నారు. రోగులకు మెరుగైన సేవలందించేందుకు సిబ్బంది కృషిచేయాలని సూచించారు. సమావేశంలో కమిటీసభ్యులు నేదునూరి దుర్గాదేవి, వంకా విజయలక్ష్మి, ముత్తాబత్తుల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అరటి గెలలు విక్రయిస్తూ కాపుల నిరసన



అరటిగెలలు విక్రయిస్తూ నిరసన తెలపుతున్న కాపులు

అంబాజీపేట: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ కాపునేతలు స్థానిక మార్కెట్ యార్డులో అరటి గెలలు విక్రయిస్తూ నిరసన తెలిపారు. కాపు ఉద్యమ నేత కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ ముద్రగడ పాదయాత్రకు భంగం కలిగేలా పోలీసులు, ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. కాపులకు ఇచ్చిన హామీల కోసమే ముద్రగడ పాదయాత్ర చేస్తున్నారని, తక్షణమే హామీలన్నింటిని నేరవేరిస్తే పాదయాత్రను విరమిస్తారన్నారు. పోలీసులు పాదయాత్రపై ఉక్కుపాదం మోపడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో శిరిగినీడి వెంకటేశ్వరరావు, అప్పన శ్రీను, మైపాల తాతాజీ, వంగా రామకృష్ణ, అరిగెల సూరిబాబు, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, నందెపు శ్రీను, సుంకర నాయుడు, బండారు కొండ పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో చేనేతలకు పెద్దపీట

రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ పంచుమర్తి అనురాధ



కాకినాడ సిటీ: వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో చేనేతల సంక్షేమానికి ఏ విధమైన చర్యలు చేపట్టలేదని టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు చేనేత కార్మికులకు పింఛన్ల మంజూరు చేపట్టారని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనురాధ పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంక్రాంతి కానుకల పథకంలో ఈ ఏడాది నుంచి చేనేతలను ప్రోత్సహించే విధంగా చేనేత వస్త్రాలను పంపిణీ చేస్తామన్నారు.చేనేతలకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. సమావేశంలో టీఎన్‌టీయూసీ నాయకుడు గళ్లా రాము, కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే..దళితుల సంక్షేమం

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపుడి ప్రభాకరరావు

కాకినాడ సిటీ: దళితుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు పేర్కొన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీలో దళితులకు ప్రాధాన్యంలేదన్నారు. దళితుల సమస్యలపై జగన్ ఎప్పుడూ అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. విభజన అనంతరం రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు 125 అడుగుల ఎత్తులో అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నారన్నారు. అంబేద్కర్ ఆశయాలను దళితుల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు ఆచరణలోకి తీసుకువస్తున్నారన్నారు. దేశ, విదేశాల్లో పర్యటిస్తూ రాష్ట్రాన్ని అబివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు వ్యాపారవేత్తలను ప్రోత్సహిస్తూ పెట్టుబడులు తీసుకువస్తున్నారన్నారు.దళిత సంక్షేమంలో భాగంగా లబ్ధిదారులకు ఎన్నో అందజేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అభివృద్ధికి సంక్షేమానికి టీడీపీ చిరునామా అన్నారు. అరాచకాలకు వైసీపీ నిదర్శనమన్నారు.

అక్కడ.. ఇక్కడ..ఎక్కడైనా గెలుపుమాదే..

రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ వర్ల రామయ్య


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ వర్ల రామయ్య

కాకినాడ సిటీ: అభివృద్ధి మంత్రంగా సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రజాదరణ పథకాలతో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం దక్కేది టీడీపీకేనని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ వర్ల రామయ్య అన్నారు. నంద్యాలలో టీడీపీ 10వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తుందన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆయన గురువారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మాట్లాడారు. కాకినాడలో ప్రచారం నిర్వహించగా టీడీపీ, బీజేపీలకు విశేష ఆదరణ లభిస్తున్నదన్నారు. అరాచకాలకు, అక్రమాలకు ప్రజాస్వామ్యంలో తావులేదన్నారు.వైసీపీ నాయకులు జగన్ మాదిరిగా వివాదాస్పద వ్యాఖ్యలకు, అరాచకాలకు దిగితే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, నాయకుడు బోళ్ల కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది..

కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు


38వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంనిర్వహిస్తున్న కేంద్ర మాజీ మంత్రి పళ్ళంరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంతం నానాజీ

డైరీఫారం సెంటర్ (కార్పొరేషన్): ప్రచారంలో ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని, కాంగ్రెస్ ఓటు బ్యాంకు భద్రంగా ఉందని కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు పేర్కొన్నారు. గురువారం ఆయన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 9,11,13,23,38 డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. నానాజీ మాట్లాడుతూ 17 డివిజన్లలో అభ్యర్థులను బరిలో నిలిపామని, వారికి ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తున్నదన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ బీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వర్రావు, మాజీ ఎంపీ ఏజేబీ బుచ్చిమహేశ్వరరావు, పీపీసీ అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్, పీసీసీ కార్యదర్శులు మార్టిన్‌లూథర్, తూము బన్ను, నాయకులు మచ్చా అప్పాజీ, రాయుడు సతీష్, ఆకుల వెంకటరమణ, చినబాబు, అంకం గోపి, బి.రవిరాజు, చిరంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు మాట


గోడారిగంటలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

దీర్ఘకాలిక సమస్యలు.. పరిష్కరించే వారికే ఓట్లు

ప్రతాప్‌నగర్ (రమణయ్యపేట): అభ్యర్థి ఏపార్టీ వారైనప్పటికీ ప్రజాసమస్యల పట్ల సానుకూలంగా స్పందించే వారికే ఓట్లేస్తామని కాకినాడ కార్పోరేషన్‌లో పలు డివిజన్లో ఓటర్లు స్పష్టం చేశారు. గురువారం 1,2,3,49,50 డివిజన్లలో టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారాలను హోరెత్తించారు. ఏ అభ్యర్థి, ఏ హామీ ఇచ్చినా తమ ప్రాంతాల్లో గత కొన్నేళ్లుగా తిష్టవేసుకుని ఉన్న సమస్యలను పరిష్కరించిన వారికే ఓట్లేస్తామని ఓటర్లు చెబుతున్నారు.

స్థానికులకే పూర్తి మద్దతు: పాలిక శ్రీనివాస్



ఒకటో డివిజన్‌కు జరిగే ఎన్నికల్లో స్థానిక అభ్యర్థికే ఓటర్ల మద్దతు ఉంటుంది. డివిజన్లో చాలా కాలంగా ఎన్నోసమస్యలు పేరుకొని ఉన్నాయి. స్థానిక సమస్యల పట్ల అవగాహన ఉండి, ప్రజాసమస్యల పట్ల చురుకుగా స్పందించే అభ్యర్థి ఏపార్టీ వారికైనా ఓట్లువేసేందుకు సిద్ధంగా ఉన్నాం. అయితే వారు ఎపట్పిలా హామీలు ఇస్తే కాదు.. సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి చూపించాలి. గెలిచిన తర్వాత మరిచిపోతే..ఆయన చెప్పిన హామీ..ఆయనకే చూపిస్తాం..అదీ సంగతి..

● ఇళ్ల స్థలాలు మంజూరుచేయాలి: అనంతదేవి లక్ష్మి



3వ డివిజన్లో అనేక మంది నిరుపేదలు ఉన్నారు. వీరిలో సగానికి పైన అద్దె ఇళ్ళల్లో నివాసం ఉంటున్నారు. అదే విదంగా డివిజన్లో మురుగుకాలువల నిర్వాహణ అస్తవ్యస్తంగా ఉంది. దీంతో మురుగునీరు రోడ్లుపై ప్రవహిస్తోంది. స్థానిక సమస్యలను పరిష్కరించే అభ్యర్థినే ఎన్నుకోవాలని మహిళలు నిర్ణయించాం. పార్టీలతో బేధంలేకుండా ఎవరైతే ప్రజాసమస్యల పట్ల అవగాహన కలిగి పరిష్కారానికి కృషిచేసే అభ్యర్థికే ఓట్లువేస్తాం. చాలా మందికి పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు కాలేదు. అభ్యర్థి ఎవరైనా సమస్యల పరిష్కారానికి కృషిచేసే వ్యక్తినే ఎన్నుకొంటాం.

ప్రచార పర్వం


38వ డివిజన్ ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యరావు మంతనాలు


1వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి లోవబాబు ప్రచారం


38వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడు, మంత్రి పితాని సత్యనారాయణ

డైరీఫారం సెంటర్ (కార్పొరేషన్): టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధి నిరోధక శక్తులకు తావు ఇవ్వరాదని శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్‌నాయుడు, కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ పేర్కొన్నారు.28వ డివిజన్ టీడీపీ అభ్యర్థికి మద్దతుగా గురువారం వారు నెల్లి అప్పన్న సెంటర్, రంగయ్యనాయుడు వీధిలో ఇంటింటికీ వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలూ శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కాకినాడ అన్ని విధాలా తీర్చిదిద్దేందుకు స్మార్ట్ సిటీగా ఎంపిక చేయించారన్నారు. దాదాపు రూ.400 కోట్లు నిధులు మంజూరయ్యాయని కాకినాడ మేయర్‌గా టీడీపీ అధికారం చేపడితే అన్ని విధాలా ప్రగతిపథంలో పయనిస్తుందన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కటకంశెట్టి వెంకట సత్యప్రభాకర్ (బాబి), టీడీపీ నగర అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్, మాజీ కార్పొరేటర్ కంపర ప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.


స్థానిక 28వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిసున్న శ్రీకాకుళం ఎంపీ, కింజరపు రామ్మెహన నాయుడు, మంత్రి పితాని సత్యనారాయణ

బావిలో పడిన వ్యక్తి.. రక్షించిన ఫైర్ సిబ్బంది



పిఠాపురం: బావిలో పడిన వ్యక్తిని ఫైర్ సిబ్బంది రక్షించారు. పిఠాపురం పట్టణం కత్తులగూడెంలో నివాసముంటున్న ఎండీ వజీర్ ప్రమాదావశాత్తు కాలు జారిలో నూతిలో పడ్డారు. సమాచారం అందుకున్న పిఠాపురం అగ్నిమాపక అధికారి రాంబాబు ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడకు చేరుకున అతన్ని స్థానికుల సహాయంతో రక్షించారు.

గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు



పిఠాపురం పట్టణంలోని వినాయక విగ్రహాన్ని ప్రదర్శనగా తీసుకువస్తున్న దృశ్యం

పిఠాపురం: పట్టణంలోని మార్కెట్లకు చవితి శోభ చేకూరింది. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా పూజా సామగ్రి, విగ్రహాలు కొనుగోలు చేసేవారితో గురువారం పిఠాపురంలోని రహదారులన్నీ జనసంద్రంగా మారాయి. ఉదయం నుంచి రాత్రి ఇదే పరిస్థితి కొనసాగింది. వర్షం పడుతున్నా లెక్కచేయకుండా ప్రజలు వినాయక విగ్రహాలు, పండ్లు, పాలవెల్లులు, పువ్వులు, తదితర పూజాసామగ్రిని కొనుగోలు చేశారు. పలు విద్యాసంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి విగ్రహాలు అందజేశారు. మట్టి వినాయకులనే పూజించాలంటూ అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోని చవితి పందిర్లలో వినాయక విగ్రహాలను నిలిపేందుకు సిద్ధం చేశారు. సాయంత్రం కురిసిన వర్షంతో కొంత ఇబ్బంది పడ్డారు. మార్కెట్‌సెంటర్, కోటగుమ్మం సెంటర్ తదితర ప్రాంతాల్లో నెలకొన్న రద్దీతో ట్రాఫిక్ నిలిచి పోయి ప్రజలు అవస్థలకు గురయ్యారు.

గొల్లప్రోలులో..

గొల్లప్రోలు: పట్టణం, మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి సందడి నెలకొంది. వీధివీధినా వినాయకులను నిలిపేందుకు ఆయా ప్రాంతాల ప్రజలు సన్నద్ధమవుతున్నారు. గొల్లప్రోలు ఈబీసీ కాలనీ, కొత్తపేట, కరణంగారితోట, గాంధీనగర్, మార్కండేయపురం, శివాలయం వీధి, దేవినగర్, పాపయ్యచావిడి వీధి, స్టేషన్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు నెలకొల్పి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. మార్కెట్లలో పండ్లు, పుష్పాలు, ఇతర పూజా సామగ్రి విక్రయించే దుకాణాలు వెలసాయి. గొల్లప్రోలులో రెండు గంటల పాటు కురిసిన వర్షంతో పందిర్ల ఏర్పాట్లకు అంతరాయం కలిగింది.

మట్టి వినాయకులనే పూజించాలంటూ ర్యాలీ

పిఠాపురం: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణనాథులనే పూజించాలంటూ పిఠాపురం పట్టణంలోని భాష్యం పాఠశాల విద్యార్థులు గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మట్టి వినాయక విగ్రహాలనే వినియోగించాలంటూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి విద్యార్థులు వెళ్లి విగ్రహాలను అందజేశారు. అనంతరం భాష్యం పాఠశాల ఆవరణలో వినాయక చవితి వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాష్యం జోనల్ ప్రిన్సిపాల్ వి.గోవిందరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ పి.వేణు, లిటిల్‌చాంప్స్ ప్రిన్సిపాల్ బి.సునీత తదితరులు పాల్గొన్నారు.

జైగణేష్ ఆలయంలో చవితి ఏర్పాట్లు

పట్టణంలోని కోటగుమ్మం సెంటర్‌లో వెంచేసి ఉన్న జైగణేష్ ఆలయంలో చవితి నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాలవెల్లిని నిర్మించేందుకు పత్రి సిద్ధం చేస్తున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కోడిగుడ్ల పెదబాబు, ఈవో సీహెచ్‌వీ రమణమూర్తి, ధర్మకర్తలమండలి సభ్యులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం

ఆదర్శ్ కళాశాల ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

గొల్లప్రోలు రూరల్: పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలనే పూజిద్దామని చేబ్రోలు ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ బుర్రా అనుబాబు సూచించారు. ఆదర్శ్ కళాశాల విద్యార్థులు పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాలతో పాటు చేబ్రోలులో గురువారం ప్రజలకు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలనే లక్ష్యంతో అయిదువేలకు పైగా మట్టి గణనాథులను ప్రజలకు అందజేశామని అనుబాబు తెలిపారు.

గొల్లప్రోలులో...

గొల్లప్రోలు: ప్రకృతిని కాపాడేందుకు అందరూ మట్టి వినాయకులనే పూజించాలని పలువురు వక్తలు అన్నారు. గొల్లప్రోలు పట్టణంలో గురువారం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసా ఏజెన్సీస్ అధినేత కేదారశెట్టి నానాజీ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు 300 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏలేరు నీటి సంఘం అధ్యక్షుడు కడారి బాబ్జి, టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం మండలంలో...

పిఠాపురం రూరల్: మట్టి వినాయకులను పూజించాలంటూ విగ్రహాలతో పిఠాపురం మండలం నరసింగపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సీహెచ్‌వీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పి.తిమ్మాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఇంటింటా మట్టి విగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించి పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం ఎం.రామారావు, సీసీఆర్‌టీ రిసోర్స్‌పర్సన్ ప్రసాద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మార్కెట్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథులు



పిఠాపురం పట్టణంలోని భాష్యం పాఠశాలలో వినాయక చవితి వేడుకలు



మట్టి విగ్రహాలతో పిఠాపురం మండలం పి.తిమ్మాపురం పాఠశాల విద్యార్థులు

కుమారపురంలో చోరీ



పిఠాపురం రూరల్: మండలంలోని కుమారపురం గ్రామంలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కేఎస్ఎస్ శేఖర్ గ్రూప్-1పరీక్ష రాసేందుకు విశాఖపట్టణం వెళ్లగా, భార్య డెలివరి నిమిత్తం రాజమండ్రి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేకపోవడాన్ని గమనించిన దుండగులు ఇంటి తాళాలు బద్దలు కొట్టి బీరువాలోని కిలోకు పైగా వెండి వస్తువులు, అరు గ్రాముల బంగారు నగలను అపహరించారు. వీటి విలువ రూ.60వేలు ఉంటుంది. పిఠాపురం రూరల్ ఎస్ఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. శేఖర్ సోదరుడు చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

• సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

పిఠాపురంలో ఎంపవర్ ఇండియా ర్యాలీ



ఎంపవర్ ఇండియా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



పిఠాపురం: పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూలు విద్యార్థులు గురువారం ఎంపవర్ ఇండియా ర్యాలీ నిర్వహించారు. విదేశీ వస్తువులను బహిష్కరించాలని, స్వదేశీ వస్తువులను వినియోగించాలని, దేశ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని, మన జ్ఞానాన్ని మన దేశం కోసం ఉపయోగిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఉప్పాడ సెంటర్‌లో మానవహారం నిర్మించారు. కార్యక్రమంలో పాఠశాల ఆర్ఐ పి.శ్రీనివాస్, హెచ్ఎం ఏ.సురేంద్ర, డీన్ ఎస్.శ్రీను, ఏవో ఎమ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి'

గొల్లప్రోలు రూరల్: పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న మొక్కలు నాటే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పిలుపునిచ్చారు. ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 13కిలోమీటర్ల మేర నీడనిచ్చే మొక్కల పెంపకంలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలులో ఆయన గురువారం మొక్కలు నాటారు. మొక్కల పెంపకానికి అరకిలోమీటరుకు ఒక వృక్షసేవక్ వంతున మూడేళ్ల కాలానికి రూ.1.50 లక్షలు చెల్లించే విధంగా నియమించామన్నారు. మొక్కలను నాటడమే కాకుండా సంరక్షించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందన్నారు. కార్యక్రమంలో గొల్లప్రోలు ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు బవిరిశెట్టి సత్యనారాయణలక్ష్మీరాంబాబు, బర్ల అప్పారావు, సర్పంచ్ వడ్లమూరి నాగరత్నం, ఉలవకాయల దేవేంద్రుడు, ఒరుగంటి రాము, మల్లిపూడి వీరబాబు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ముత్యాల లక్ష్మి, ఏపీఎమ్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఎమ్మెల్యే

చేబ్రోలు ఈబీసీ కాలనీలో ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వర్మ పర్యటించారు. అధ్వానంగా ఉన్న రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డీఈ వెంకట్రావును ఆదేశించారు. గ్రామంలో రూ.5కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించగా, ఈబీసీ కాలనీని రూ.1.30కోట్లతో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



వినియోగదారులకు అందుబాటులో విద్యుత్ సేవలు

ఎమ్మెల్యే వర్మ



విద్యుత్ బిల్లుల కలెక్షన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పిఠాపురం: వినియోగదారులకు అందుబాటులో విద్యుత్ శాఖ సేవలు ఉండేలా చర్యలు తీసుకున్నామని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలోని ఈఆర్‌వో కార్యాలయాన్ని పిఠాపురం విద్యుత్‌సబ్‌స్టేషన్‌కు మార్చడంతో బిల్లుల చెల్లింపులో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే వర్మ సూచనల మేరకు పిఠాపురం పట్టణంలోని ఆర్ఆర్‌పార్కు ఆవరణలో కలెక్షన్ సెంటర్ (విద్యుత్‌బిల్లుల చెల్లింపు కేంద్రం)ను ఏర్పాటు చేశారు. ఈకేంద్రాన్ని ఎమ్మెల్యే వర్మ గురువారం ప్రారంభించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ పి.సాల్మన్‌రాజు, ఏడీఈ తిరుమలరావు, ఏఈ సుబ్రహ్మణ్యం, పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చవితి పూజలకు ఆలయాలు సిద్ధం

కె.గంగవరం: చవితి ఉత్సవాలకు వినాయక ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలంకరణ చేశారు. చలువ పందిళ్లు వేశారు. పలు కూడళ్లలో తాత్కాలిక ఆలయాలు నిర్మించి వినాయకునికి ప్రత్యేక పూజలు చేయనున్నారు.



ఉత్సవాలకు సిద్ధమైన ఆలయం

మార్కెట్‌కు వినాయక చవితి శోభ

- పూజా సామగ్రి దుకాణాలతో మెయిన్‌రోడ్డులో సందడి
- ట్రాఫిక్‌కు అంతరాయం

రామచంద్రపురం: పట్టణంలో వినాయక చవితి సందడి మొదలైంది. మెయిన్‌రోడ్డంతా జనంతో కిటకిటలాడింది. గురువారం ఉదయం నుంచి పూజా సామగ్రి దుకాణాలు కొనుగోలుదారులతో రద్దీగా మారాయి. మెయిన్‌రోడ్డు పొడవునా దుకాణాలు వెలిసాయి. మార్కెట్ సెంటర్, రాజగోపాల్ సెంటర్, రామకృష్ణా సెంటర్లలో ఈ దుకాణాలు అధికంగానే ఏర్పాటు చేశారు. దీంతో మెయిన్‌రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ముచ్చుమిల్లిరోడ్డు, రాజగోపాల్ సెంటర్‌లోను పూజా సామగ్రి దుకాణాలు వెలిశాయి. అదే విధంగా డిపేదార్ నూతిసెంటర్‌లో బాలభక్త సమాజం ఆధ్వర్యంలోను, మెయిన్‌రోడ్డులో మహేంద్ర మేదర్ల సంఘం, సూర్యా కాంప్లెక్సు వద్ద రెడీమేడ్ వర్తక సంఘం ఆధ్వర్యంలోనూ, లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోను, పార్కు వద్ద ఉన్న శ్రీలక్ష్మీ గణపతి ఆలయం వద్ద ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.



పూజా సామగ్రి దుకాణాలు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

అగ్నిప్రమాద బాధితులకు సాయం

కె.గంగవరం: అముజూరులో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మచగిరి లక్ష్మయ్య కుటుంబానికి పామర్రు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందించారు. ఉపాధ్యాయులు రూ. రెండు వేలను సేకరించి బాధిత కుటుంబానికి చెందిన మాచగిరి లక్ష్మణ్ణ, గొల్లయ్యకు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు చిట్టూరి రామ్మోహన్ రావు 25 కిలోల బియ్యం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాయి దయామణి, ఉపాధ్యాయులు నందూరి భీమారాజు, వాకలపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సాయమందిస్తున్న దయామణి

వివిధ పాఠశాలల్లో చవితి సందడి

రామచంద్రపురం: పట్టణంలోని పలు పాఠశాలలలో వినాయక చవితి సందడి నెలకొంది. మోడరన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇంటింటికీ తిరిగి మట్టి వినాయక విగ్రహాల వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వీధుల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ అధినేత జీవీ రావు, ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ అధికారులు జి.మాణిక్యం, జి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు. శ్రీ జవహర్‌లాల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో (పిల్లావారి స్కూల్) గణపతి ఉత్సవాన్ని సంబరంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేగొండి శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు వినాయక వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గరగ ఈశ్వరరావు, బాష్యం స్కూల్‌లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు వినాయక వేషధారణలతో అలరించారు. ప్రిన్సిపాల్ కె.చక్రధర్, జోనల్ ఇన్‌చార్జి గోవిందరాజులు, లిటిల్ చాంప్స్ ఇన్‌చార్జి బి.దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీ చైతన్య స్కూల్‌లో వినాయక చవితిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయక పంపిణీని ప్రారంభిస్తున్న మోడరన్ విద్యార్థులు

హైకోర్టు ఉత్తర్వులపై న్యాయవాదుల అభ్యంతరం

రామచంద్రపురం: కోర్టుల్లో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన కేసులను సత్వరమే పరిష్కరించాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో న్యాయవాదులపై పని ఒత్తిడి పెరిగిపోతోందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాగాపు అమ్మిరాజు, కార్యదర్శి పిల్లి మురళి అన్నారు. గురువారం హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అభ్యంతరం తెలియజేస్తూ న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశలవారీగా కేసుల పరిష్కారానికి సమ్మతమేనని ఒకేసారి అన్ని కేసులు పరిష్కారమంటే న్యాయవాదుల ఆ ఒత్తిడిని తట్టుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సొలగ్రామ శ్రీనివాససుబ్రహ్మణ్యం, పలివెల సత్యనారాయణ, చింతపల్లి శ్రీనివాసు, కప్పల గోవిందు, బొడ్డపాటి సురేష్‌కుమార్, ఇంత సుకుమార్, ఎస్.నారాయణ, దొమ్మలపాటి సత్యనారాయణ, బి.తారకేశ్వరరావు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

చవితి ఉత్సవాలకు సర్వం సిద్ధం

ద్రాక్షారామ: గణపతి నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వాడవాడలా చవితి పందిళ్లు వేశారు. శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకుని గురువారం మార్కెట్‌లో చవితి సందడి నెలకొంది. పూలు, పండ్ల దుకాణాలు రద్దీగా మారాయి. పందిళ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ద్రాక్షారామ భీమేశ్వరాలయ బాహ్య ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చవితి పందిరి ఆకట్టుకుంది. జడ్పీటీసీ సభ్యుడు జోగా వీరభద్రరావు సోదరులు ఏర్పాటుచేసిన చవితి పందిరిని శోభాయమానంగా తీర్చిదిద్దారు. అదే విధంగా బియ్యంపేట, కంబాల చెరువు, బుద్రావీధి, సున్న వారి వీధి, కర్రి వారి వీధి తదితర ప్రాంతాల్లో చవితి పందిళ్లు వెలిశాయి. మండలంలో పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి పందిర్లు ఏర్పాటు చేశారు.



మార్కెట్‌లో సందడి

మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

రామచంద్రపురం: మట్టి వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి మణిదీప్ అన్నారు. మెయిన్ రోడ్డులోని శ్రీలక్ష్మీగణపతి ఏజెన్సీస్ ఎరువులు, పురుగుల మందుల వ్యాపార సంస్థ (నాగార్జున ఆగ్రికెమ్ లిమిటెడ్) వెయ్యి మట్టి వినాయకుల విగ్రహాలను, వినాయక వ్రత కల్ప పూజా పుస్తకాలను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమాన్ని మణిదీప్ ప్రారంభించారు. అందరికీ వాటిని అందించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ అధినేత మేకా సువర్ణపుష్పాసురేష్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ఉచితంగా విగ్రహాలను అందజేస్తున్నామని ముఖ్యంగా రామచంద్రపురం పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు వాటిని ఎక్కువగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. విజయా బ్యాంక్ మేనేజర్ ఎం.లక్ష్మీగణేష్, అధికారి సౌజన్య, రైతులు, కంపెనీ ప్రతినిధులు చిక్కాల నారాయణ, బిక్కిన శ్రీనివాస్, రమేష్‌నాయుడు, నేమాని వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



ద్రాక్షారామ: వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న సీఐ

ద్రాక్షారామ: వినాయక చవితిని పురస్కరించుకుని ద్రాక్షారామలో గురువారం పలువురు మట్టివినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. భీమేశ్వర దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను సీఐ కె.శ్రీధర్‌కుమార్, ఎస్ఐ సతీష్‌బాబు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలకు పూజలు చేయాలని సీఐ కోరారు. కార్యక్రమంలో భీమేశ్వర దంత వైద్య కళాశాల వైద్యులు డాక్టర్ క్రాంతికుమార్ పాల్గొన్నారు. అదే విధంగా వీర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 500 మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. మట్టి వినాయక ప్రతిమలు పూజించాలని సాయం పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.



కె.గంగవరం: దంగేరులో మట్టి విగ్రహాల పంపిణీ

హెచ్ఎం అజ్జరపు విజయ లక్ష్మి, పీఈటీ ఆని శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో

యర్రపోతవరంలోని బాలాదిత్యా పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి గ్రామంలో పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ గోవిందరాజు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దంగేరులో విద్యార్థులు తయారుచేసిన మట్టి విగ్రహాలను గ్రామంలో పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలనే పూజించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు రావిపాటి వెంకట దుర్గా ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు కేవీవీ సత్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు గుణాత్మక విద్యనందించాలి

కె.గంగవరం: విద్యార్థులకు గుణాత్మక విద్యనందించడంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈవో ఎ. నాగరాజు అన్నారు. ఎంఆర్‌సీ కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండీఎం యాప్ గురించి, పుస్తకాల నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎన్.వి.రమణ, విజయకృష్ణ, గుణవంతుడు, కె.ఆర్.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం:

అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	---
సూర్య స్క్రీన్-1	నేనే రాజు నేనే మంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా
ద్రాక్షారామ:	
శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సూర్య	లై

ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

కోరుకొండ: కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో 40రోజులపాటు ఉచిత కుట్టుమిషన్ శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు బత్తిన ప్రసాదరావు తెలిపారు. గ్రామంలో ఇమ్మానుయేల్ చర్చిలో ప్రసాద రావు ఫౌండేషన్ ద్వారా వచ్చేనెల ఒకటి నుంచి శిక్షణ ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకుడు ప్రసాదరావు తెలి పారు. ఈ శిక్షణలో పాల్గొనేవారు ఈనెల 25 తేదీలోగా దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని ఆయన తెలిపారు. అభ్యర్థి 5వ తరగతి చదివి ఉండాలని ఆధార్‌కార్డు న కలు, రెండుపాస్‌పోర్టుసైజ్ ఫొటోలతో చర్చిలో సంప్ర దించాలని ప్రసాదరావు తెలిపారు.

జైజై గణేశా!

ఉత్సవాలకు ఊరు వాడా సిద్ధం

పాఠశాలలు, విద్యాసంస్థల్లో వివిధ రూపాల్లో వినాయక ప్రతిరూపాలు

మట్టి విగ్రహాలను పూజించాలంటూ విద్యార్థుల చైతన్యబాట





రాజానగరం : మార్కెట్లో పూజా సామగ్రి విక్రయాలు



రాజానగరం: లంబోధరునికి సిద్ధం చేసిన లడ్డూలు



రాజానగరం: లంబోధరునికి సిద్ధం చేసిన లడ్డూలు



సీతానగరం: రాపాక ప్రాథమిక పాఠశాలలో మట్టి వినాయకులను తయారుచేస్తున్న విద్యార్థులు



సీతానగరం: రాపాక ప్రాథమిక పాఠశాలలో తయారుచేసిన మట్టి వినాయకుల ప్రదర్శన

'గైట్'లో ఎకోఫ్రెండ్లీ వినాయక విగ్రహాల పోటీలు

రాజానగరం: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరిం చుకుని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎకోఫ్రెండ్లీ వినా యక విగ్రహాలు తయారీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు బంక మట్టి, నిరుపయోగంగా ఉన్న పాత ఎలక్ట్రికల్ సామగ్రి, వాహనాలు, యాంత్రీకరణ విడి విభాగాలు, ఎలక్ట్రానిక్ తుక్కు, కంప్యూటర్ హార్డ్‌వేర్ విడి భాగాలు ఉపయోగించి చక్కగా వినాయకుడి 25 విగ్రహా లు తయారుచేశారు. రీసైక్లింగ్, రీజనరేషన్ వంటి సాంకే తిక ప్రక్రియలకు ఈ తయారీ ఉదాహరణగా నిలిచింది. విగ్రహాల తయారీలో ఉపయోగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, వివిధ రకాలైన రసాయనాలు, జల, వాయు కాలుష్యానికి దారితీయడం వల్ల ప్రతి ఒక్కరూ ఇటువంటి విషయాలపై దృష్టి సారించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సూర్య నారాయణరాజు పిలుపునిచ్చారు. తక్కువ సమయంలో చక్కగా విగ్రహాలు తీర్చిదిద్దడం కళాశాలలోని ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్యానికి నిదర్శనమని ప్రిన్సిపాల్ చెప్పారు. మన్ను గణపతి, వెజిటబుల్ గణపతి, కాగితం గణపతి, విద్యుత్ గణపతి, మొబైల్ గణపతి, యంత్ర గణపతి, ఐటీ గణపతి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండు గలు, సంప్రదాయాలు పర్యావరణ రక్షణకు దోహదపడ తాయన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని, సంప్ర దాయాలకు విలువనిస్తూ వివిధ రకాలు ఎకోఫ్రెండ్లీ వినాయక విగ్రహాలు తయారీ పోటీని నిర్వహించామన్నా రు. ఈపోటీల్లో కె.తేజారావు ప్రథమ బహుమతి లభించిం ది. ఎన్.సూర్యప్రశాంత్ గ్రూపునకు ద్వితీయ బహుమతి లభించగా అనూష గ్రూపునకు తృతీయ బహుమతి లభిం చినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. ఈసందర్భంగా విజేతలైన విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు.

మట్టి వినాయకుడ్ని పూజిద్దాం

రాపాక ప్రాథమిక పాఠశాల
హెచ్ఎం మల్లికార్జునరావు

సీతానగరం: మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవలసిన ఆవశ్యకత ఎం తైనా ఉందని రాపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యుడు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ముండూరి మల్లికార్జునరావు అన్నారు. రాపాక ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలు, రంగులతో తయారైన బొమ్మలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీరు విషపూరితమై జలచరా లకు, మానవవాళికి ఎంతో ముప్పు వాటిల్లుతుందని మట్టి ప్రతిమలు వాడడం వల్ల జలకాలుష్యాన్ని తగ్గించి పర్యావ రణాన్ని కాపాడుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు రాజ్యలక్ష్మి, ఎన్.సుధాకరరావు, బీఎస్ గోపాలకృష్ణ, బి.జగదీశ్వరి, డ్వాక్రా మహిళలు తులసి సావిత్రి తదిత రులు పాల్గొన్నారు.

గ్రామాల్లో చవితి సందడి

దివాన్‌చెరువు: వినాయక చవితి పర్వదినం కార ణంగా గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. వినా యక ప్రతిమలతోపాటు పాలవెల్లి, అలంకరణకు అవసర మైన వివిధ రకాల పండ్లు, కాయలను పూజలకు అవస రమైన పత్రిని సమకూర్చుకోవడంలో పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా తలమునకలయ్యారు. అలాగే ఈ పండ్లు, కాయలను, మొక్కజొన్న పొత్తులు వంటి వాటిని విక్ర యించే దుకాణాలు గురువారం ఉదయం నుంచే పలు చోట్ల దర్శనమిస్తున్నాయి. అలాగే గ్రామగ్రామాన వాడవాడలా ప్రత్యేకంగా పందిళ్లు వేసి గణనాథులకు చేస్తున్న ఏర్పాట్లు దాదాపు పూర్తి కావచ్చాయి. దివాన్‌చె రువు గ్రామంలో శ్రీలక్ష్మీగణపతి, లాలాచెరువు హౌసింగ్ బోర్డులో వరసిద్ధి వినాయకుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు గాను రంగురంగుల విద్యు త్ అలంకరణ చేశారు. కాగా వినాయక ప్రతిమలు, పం డ్ల ధరలు గత ఏడాది కంటే 30నుంచి 40శాతం కూడా పెరిగాయని పలువురు అంటున్నారు.



ఘనంగా గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు

కోరుకొండ: ఈనెల 25వ తేదీ శుక్రవారం నుంచి అంగరంగ వైభవంగా జరగనున్న గణపతి నవరాత్రి మహోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లుజరిగాయి. ఈసంద ర్భంగా మండలంలోని 22గ్రామాల్లోనూ ముఖ్యమైన కూడలి ప్రాంతాల్లోనూ, ప్రధాన వీధుల్లోనూ, గణేష్ ఉత్స వాల నిర్వహణకు భారీఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా గణేష్ ఆలయాలను అందంగా రంగురంగుల విద్యుద్దీపా లతో అలంకరించారు. ఒక్కో గ్రామంలో 4, 5 చోట్ల భారీ పందిళ్లు, విద్యుద్దీపాలు, కటౌట్లు, ఫ్లెక్సీలు అమర్చారు.

మార్కెట్లు కళకళ

చుక్కలు నంటిన పూజా సామగ్రి ధరలు

వర్షంతో వ్యాపారుల ఇక్కట్లు

రాజానగరం: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రమైన రాజానగరం మార్కెట్ గురువారం చవితి శోభను సంతరించు కుంది. విఘ్నరాజును పూజించేందుకు అవసరమైన పూజా సామగ్రి కొనుగోలు కోసం మండలంలోని పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు తరలిరావడంతో రాజానగరం మార్కెట్ కిటకిటలాడింది. మధ్యాహ్నం వరకు మందకొడిగా ఉన్న మార్కెట్ సాయంత్రం సమయానికి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో కిక్కిరిసింది. నిత్యంరద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో పూజాసామగ్రి విక్రయాలతో మరింతరద్దీగా మారింది.

చుక్కల్లో ధరలు

వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకుని పూజాసామగ్రి ధరలు చుక్కలు నంటాయి. సాధారణ రోజుల్లో స్వల్పంగా ఉండే ఆపిల్, బత్తాయి, అరటి పళ్లు, కొబ్బరికాయల ధరలను వ్యాపారులు అమాం తంగా పెంపుచేశారు. డజను బత్తాయి కాయలను రూ.120, ఆపిల్స్ రూ.200 వంతున విక్రయాలు సాగించారు. మొక్కజొన్న పొత్తులకు కూడా ఎక్కడ లేని రెక్కలు వచ్చాయి. నిత్యం వ్యాపారులు సాగించే వారికంటే చవితి పేరుతో దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వివిధ రకాల ఆకులతో కూడిన పత్రిని రూ.10లకు విక్రయించారు.

వ్యాపారులకు వర్షం దెబ్బ

మధ్యాహ్నం వరకు వ్యాపారాల్లేక దిగాలుగా ఉన్న వ్యాపారులకు సాయంత్రం సమయానికి జోరుగా సాగింది. పరిసర గ్రామాలు నుంచి అధికసంఖ్యలో తరలివచ్చిన భక్తులతో మార్కెట్ రద్దీగా మారింది. ఇదే సమయంలో చిరుజల్లులతో కూడిన వర్షం పడటంతో అటు వ్యాపారుల, ఇటు పూజాసామగ్రి కోసం తరలివచ్చిన వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



రాజానగరం మార్కెట్లో వినాయకుడి ప్రతిమలు

ఆకర్షించిన బొజ్జ గణపయ్యలు

భక్తుల పూజలందుకునేందుకు మార్కెట్లో ఆకర్షణీ యమైన రంగులతో రూపుదిద్దుకున్న బొజ్జ గణపయ్య లు చూపరులను ఆకట్టుకున్నాయి. భారీవిగ్రహాలతో పాటు చిన్నపాటి సైజులో రూపొందించిన గణనాథుని విగ్రహాలు, మట్టివిగ్రహాల విక్రయాలు భారీగా సాగాయి.

లంబోధరుని లడ్డూలు..

లంబోదరునికి సమర్పించేందుకు స్థానిక భక్తాంజ నేయ స్వీట్‌స్టాల్ నిర్వాహకులు ఆర్డరుపై తయారు చేసి ఉంచిన ప్రత్యేక లడ్డూలు అందరినీ ఆకర్షిం చాయి. ఐదు, పది కిలోలు నుంచి 58కిలోలు వరకు మిఠాయి లడ్డూలను తయారుచేశారు. చవితి ఉత్సవా ల్లో భాగంగా వివిధ గ్రామాల్లో నెలకొల్పనున్న గణనా థునికి లడ్డూలు సమర్పించుకుంటారు.

ముద్రగడకు సంఘీభావంగా తరలివెళ్లిన కాపునాయకులు

కోరుకొండ: మాజీ మంత్రి కాపుఉద్యమనాయకులు ముద్రగడ పద్మనాభానికి సంఘీభావంగా రాజానగరం నియోజకవర్గం నుంచి అనేక మంది కాపునాయకులు పెద్దఎత్తున కిర్లంపూడికి తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాలకు చెందిన 200మంది కాపు నాయకులు జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో 30 కారుల్లో కిర్లంపూడికి బయలుదేరి వెళ్లారు. కాపులకు రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతుడు నాగార్జున

రాజానగరం: ఏడీబీరోడ్డుపై రాజానగరం సమీపంలోని రామస్వామిపేట వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందాడు. ఇందుకు సంబంధించిన రాజానగరం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రంగంపేట మండలం వడిశలేరు గ్రామానికి చెందిన ఇజ్జిన నాగార్జున(25) అనే యువకుడు బుధవారం రాత్రి 11గంటలు సమయంలో మోటార్ సైకిల్‌పై రాజమహేంద్రవరం బయలుదేరారు. రామస్వామిపేట శివారులోకి వచ్చేసరికి వెనుక వైపు నుంచి వస్తున్న లారీమోటార్ సైకిల్‌ను ఓవర్‌టేక్ చేస్తూ మోటార్‌సైకిల్‌ను ఢీకొన్నది. దీంతో మోటార్ అదుపుతప్పడంతో నాగార్జున తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈమేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు.

ఏఎన్ఎంలు గ్రామాల్లో అందుబాటులో ఉండాలి



రాజానగరం: గ్రామాల్లో విధులు నిర్వర్తించే ఏఎన్ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండాలని రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ తోటకూర నాగేశ్వరరావు పేర్కొన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని వైద్యసిబ్బందితో గురువారం స్థానిక పీహెచ్‌సీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులపట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మీజిల్స్- రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్భంగా వైద్యసిబ్బందిని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఆకుల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

సీతానగరం:

గీతా బాలాజీ : నక్షత్రం

రామదుర్గ : పటేల్ సార్

కోరుకొండ:

రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

ప్రపంచ శాంతిలో యువత పాత్ర కీలకం

ఉపకులపతి ముత్యాలనాయుడు

దివాన్‌చెరువు: నేటి సమాజంలో వివిధ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు దేశాభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. ఈ క్రమంలో ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి యువత నడుం బిగించాలని ఆయన కోరారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ఆహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచశాంతి - పరమత సహనంలో యువత పాత్ర అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని మన స్ఫూర్తిగా ఆచరించాలని కోరారు. తను కోరినదే ఇతరులకు కోరినచో ప్రపంచశాంతిలో శాంతి స్థాపన సాధ్యం అవుతుందన్నారు. ప్రపంచ దేశాలలో యువత ఎక్కువగా ఉన్న దేశం భారత్ అని కాబట్టి యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ముఖ్యంగా యువతరం దేశంలో శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేయాలని కోరారు. కులాలతోను, మతాల తోను, ప్రాంతాలతోనూ హింసకు పాల్పడకుండా దేశ భక్తిని కలిగి శాంతి కారకులుగా యువత దేశాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. ఈనేపథ్యంలో దేశంలో శాంతిని నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో ఈ సంస్థ గొప్ప ప్రయత్నం చేస్తోందన్నారు. అనంతరం నేషనల్ తెలుగు డెస్క్ ఇన్‌చార్జి హఫీజ్ సయ్యద్ రసూల్ నియాజ్ మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి స్థాపన కోసం న్యాయం సమానత్వం, మత సామరస్యం కీలకమన్నారు. అహ్మదీయ సంస్థ అందరినీ ప్రేమించు ఎవరినీ ద్వేషించకు అను నినాదంతో ప్రపంచ శాంతికి కృషి చేస్తోందని తెలిపారు. సంస్థ అంతర్జాతీయ ఆధ్మాత్మిక అధ్యక్షుడు మీర్జామస్ రూర్ అహ్మద్ సందేశాన్ని వివిధ దేశాల పార్లమెంట్‌లో ప్రపంచ శాంతి స్థాపన ఆవశ్యకతను అందుకు అనుసరించాల్సిన వ్యూహాలను డాక్యుమెంటరీ ద్వారా విద్యార్థులకు వివరించారు.

ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.శ్రీరమేష్, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, ఎ.పెర్సిస్, డీన్ వెంకటేశ్వరరావు, సంస్థ ముఖ్య సభ్యులు మహ్మద్ మహబూబ్ అలీ, ఆత్మతుల్లా, ఖలీమ్ ఖాన్, సుల్తాన్ అల్లాడీన్, షబీర్ అహ్మద్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

బ్రేకులు ఫెయిల్..

అదుపు తప్పిన 'ఆదిత్య' బస్సు



జాతీయ రహదారిపై గైట్ కళాశాల సమీపంలో అదుపుతప్పిన బస్సు

రాజానగరం: విద్యార్థుల్లో ప్రయాణిస్తున్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల బస్సుకు గురువారం త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. రాజమహేంద్రవరం నుంచి విద్యార్థులతో కళాశాల వస్తున్న తరుణంలో మార్గమధ్యలో గైట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపానికి వచ్చే సరికి బస్సు బ్రేకులు ఫెయిల్ అయినట్లు డ్రైవర్ గుర్తించాడు. దీంతో ఆందోళన చెందిన బస్సుడ్రైవర్ బస్సును చాకచక్యంగా బస్సును రహదారి నుంచి పక్కకు మళ్లించి, మట్టి గుట్టను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ఏవిధమైన ప్రమాదం సంభవించకపోవడంతో విద్యార్థులంతా ఊపిరి పీల్చుకున్నారు.

2 నుంచి వికాస్‌లో జాతీయస్థాయి సమావేశాలు

కోరుకొండ: కోరుకొండ మండలం నిడిగట్ల సమీపంలో గల వికాస్ ఫార్మసీ కళాశాలలో వచ్చేనెల 2, 3 తేదీల్లో ఫార్మసీ విద్యార్థుల జాతీయ సమావేశాలు జరగనున్నాయని, ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోషియేషన్ విద్యావిభాగం (ఐపీఏ) చైర్మన్ డాక్టర్ టీవీ నారాయణ తెలిపారు. సమావేశాల నిర్వాహణపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఐపీఏ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం లోకల్ బ్రాంచ్ సారథ్యంలో భవిష్యత్ ఫార్మసిస్టు సాధికారిత అనే అంశంపై కార్య క్రమం జరగనుందని ఆయన తెలిపారు. దేశం నలుమూలల నుంచి వివిధ రాష్ట్రాలకు చెందిన 5వేలమంది ఫార్మసీ విద్యార్థులు ఈ సదస్సుకు హాజరౌతున్నారన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు రూ.లక్ష విలువ చేసే బహుమతులు అందజేయనున్నట్లు డాక్టర్ నారాయణ తెలిపారు. లోకల్ బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కేపీఆర్ చౌదరి, డాక్టర్ జి.సుమలత నేతృత్వంలో జరిగే ఈ సదస్సులో పీసీఐ అధ్యక్షుడు బి.సురేష్, ఐపీఏ అధ్యక్షుడు వర్లమూడిరావు తదితర జాతీయ స్థాయి నాయకులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

కోరుకొండ: కోరుకొండ మండలం బూరుగుపూడి ద్వారకా షిరిడీ సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు అర్చనలు, నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ గురుదేవులు మామిడిపల్లి రామారావు లక్ష్మీదంపతుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ కంటే నాగకేశవరావు 108 లీటర్ల పాలతో సాయిబాబావారికి ప్రత్యేక పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం సహస్ర తులసీదళాలతో సాయిబాబాకు అర్చన చేశారు. ఈసందర్భంగా సాయి చాలీసా, పారాయణ, సాయిసచరిత్ర పారాయణ జరిగింది. అనంతరం సాయిబాబాకి పంచ హారతులు ఇచ్చారు. సాధువులకు, సన్యాసులకు, నిరుపేదలకు, సాయిభక్తులకు పెద్దఎత్తున అన్నసమారాధనా కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా గాదరాడ ఓంశివశక్తిపీఠంలో గల సాయిబాబా ఆలయం, స్థానిక పెట్రోల్‌బంక్ శివాలయంరోడ్డు లోగల సాయిబాబా ఆలయాలనందు గురువారం అభిషేకాలు, అర్చనలు, అన్నసమారాధనలు జరిగాయి.

పదోన్నతులు చేపట్టాలి : ఎస్టీయూ

దివాన్‌చెరువు: జిల్లాలో మూడున్నర సంవత్సరాలుగా నిలిచిపోయిన పదోన్నతులను చెపట్టాలని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పి.సుబ్బరాజు, ప్రధానకార్యదర్శి కేవీ శేఖర్ కోరారు. గురువారం దివాన్‌చెరువులో విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం, విధ్యాశాఖా ఉదాసీన వైఖరి కారణంగా పలువురు ఉపాధ్యాయులు పదోన్నతి పొందకుండానే పదవీ విరమణ చేస్తున్నార న్నారు. దాదాపు 3వేలమంది ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఏజెన్సీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతోపాటు బదిలీ అయిన ఉపా ధ్యాయులందరినీ తక్షణమే రిలీవ్ చేయాలని కోరారు. డీఈవో వద్ద ఉన్న పీఈడీలు భాషా పండితులకు జీతా లు చెల్లింపుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. పంచాయతీరాజ్, ఎయిడెడ్, మున్సిపల్ ఉపాధ్యాయులకు అర్థ వేతన శెలవును నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. గతంలో నిలుపుదలచేసిన తేదీ నుంచి ఈ ఉత్తర్వులను అమలుచేస్తూ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

ఆర్టీసీ కార్మికులకు వరాలపై టీఎన్‌టీయూసీ హర్షం

రాజమహేంద్రవరం అర్బన్: ఆర్టీసీ కార్మికులకు ఉపయోగకరంగా ఉండేలా సీఎం చంద్రబాబు తీసుకున్న పలు నిర్ణయాలపై తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాజమహేంద్రవరం రీజియన్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నక్కా చిట్టిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

వరి చేలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం



హుండేశ్వరపురం వరిచేలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

సీతానగరం: మారుతేరు ప్రాంతీయ వరి పరిశోధన సంస్థ నుంచి వచ్చిన శాస్త్రవేత్తల బృందం మండలంలోని హుండేశ్వరపురం నాగంపల్లి, చినకొండేపూడి గ్రామాల్లోని వరి, ఉద్యాన వన పంటలను గురువారం పరిశీలించింది. వరిచేలలో ఆకుముడత తెగులు ఉందని గుర్తించారు. దీని నివారణకు ప్రొఫినోఫాస్, 2 మిల్లిలీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి క్లోరోఫైరిఫాస్ 2మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్తలు ప్రిన్సిపల్ సైంటిస్ట్ సి.వెంకటరెడ్డి, కోఆర్డినేటర్ పీఎల్ఆర్‌జే ప్రవీణ్, సైంటిస్ట్ ఎన్.శ్రీనివాసరావు, పీవీ రామారావు, మండల వ్యవసాయాధికారి రాజరాజేశ్వరి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరిలో దూకి 'పశ్చిమ' వాసి మృతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం గోదావరిలో దూకి పశ్చిమగోదావరి జిల్లా చాగల్లుకు చెందిన ఒక వ్యక్తి మృతి చెందాడు. చాగల్లుకు చెందిన అల్లం నరేష్(29) వెల్డర్‌గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. భార్యభర్తల మధ్య గొడవలు జరగడంతో మనస్తాపం చెందిన నరేష్ రాజమహేంద్రవరం రోడ్డుకంరైలు వంతెన పై నుంచి గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. గురువారం అతడి మృతదేహం దొరికింది. దీంతో ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

● మినీ ఇంటర్వ్యూ



ఉద్యోగాల కోసం దళారులను ఆశ్రయించవద్దు

టి.రమేష్‌కిషోర్, జిల్లా వైద్యసేవల సమన్వయాధికారి

ప్రశ్న: నర్సింగ్ పోస్టుల భర్తీలో వస్తున్న ఆరోపణలమాటేమిటి ?

జిల్లాలోని వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రులకు 50నర్సు పోస్టులు మంజూరయ్యాయి. వీటిని త్వరలోనే భర్తీ చేయబోతున్నాం. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తయింది. అభ్యర్థుల మార్కుల పర్సంటేజీలు, కుల, విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. వీలైనంత వేగంగా రోస్టర్, రిజర్వేషన్లు తదితర నిబంధనలను అనుసరించి ఉద్యోగఖాళీలను భర్తీ చేస్తాం. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దళారీలు చెప్పేవారి మాటలు నమ్మి మోసపోవద్దు. నియామకాలు పూర్తి పారదర్శకంగా జరుగుతాయి.

ప్రశ్న: ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ ఆక్సిజన్ సరఫరా ఎలా ఉంది ?

ప్రభుత్వాస్పత్రిలో త్వరలోనే లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. దీనిపై వైద్యశాఖ ఉన్నతాధికారులకు ప్రపోజల్‌పంపించాం. ప్రస్తుతం సిలిండర్ల ద్వారా మెడికల్ ఆక్సిజన్ సరఫరా చేస్తున్నాం. 24 గంటలూ సరఫరా ఉంటుంది. ట్రామాకేర్, క్యాజువాలిటీ, ఐసీయూ విభాగాలతోపాటు ఎంసీహెచ్ బ్లాకు, సెమీ ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లకు పూర్తిస్థాయి సరఫరా పాయింట్లు ఉన్నాయి.

ప్రశ్న: రోగులకు వైద్యసేవల మాటేమిటి ?

ఇటీవల రోగుల సంఖ్య బాగా పెరిగింది. అవుట్‌పేషెంట్ విభాగం(ఓపీ) రోగుల సంఖ్య రోజూ వెయ్యిపైనే ఉంటోంది. దీంతో రోగులకు వైద్యసేవలపై ప్రత్యేక దృష్టిసారించాం. కొన్నివిభాగాలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. పారిశుధ్యంపైనా ప్రత్యేక దృష్టిపెడుతున్నాం.

● రాజమహేంద్రవరం అర్బన్

● సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్‌బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	అర్జున్‌రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	వివేకం

పోలీసుల పిల్లలకు ప్రతిభా పురస్కారాలు



పోలీసుల పిల్లలకు ప్రతిభా పురస్కారాన్ని అందిస్తున్న ఎస్పీ రాజకుమారి



ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఎస్పీ

రాజమహేంద్రవరం సిటీ: 2016-17 విద్యా సంవత్సరంలో పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అర్బన్ జిల్లా పోలీసు కానిస్టేబుళ్ల పిల్లలకు ఎస్పీ రాజకుమారి ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన నగదు పురస్కార ప్రదానోత్సవంలో ఎస్పీ రాజకుమారి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ప్రతిఏడాది అత్యుత్తమ ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, తద్వారా డిపార్ట్‌మెంట్‌కు మంచిపేరు తేవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగం పొంది సమాజానికి సేవ చేయాలన్నారు. అనంతరం ఇంటర్‌లో 983 మార్కులు సాధించిన హెడ్‌కానిస్టేబుల్ వైవీజీ రావు కుమార్తె వైఎస్‌టీశ్రీ, వీఎస్‌రావు కుమార్తె వి.శైలజా, కెఎస్‌రావు కుమారుడు హేమంత్, ఎండీ జనీలుద్దీన్ కుమార్తె ఎండీ హెచ్ రిజ్వానా తదితర 11మంది ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ.రెండు వేల చొప్పున పురస్కారాన్ని ఎస్పీ అందజేశారు. పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ ఎన్‌వి.రామయ్య కుమార్తె ఎన్‌బి.పల్లవి, ఏవీవీఎస్ నారాయణ కుమార్తె ఏఎస్.భవ్య, వైఎస్‌రావు కుమార్తె వైఎస్ఆర్ నిషిత తదితర 26మంది పోలీస్ కానిస్టేబుళ్ల పిల్లల్లో 9.7నుంచి 10 పాయింట్లు సాధించిన వారికి రూ.2వేలు, 9లోపు పాయింట్లు సాధించినవారికి రూ.1500 చొప్పున నగదు పురస్కారాన్ని అందజేశారు. మొత్తంమీద పోలీసుల పిల్లలకు నగదు పురస్కారాలను ఎస్పీ రాజకుమారి అందించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఎం.రజనీకాంత్‌రెడ్డి, డీఎస్పీ రామకృష్ణ, ఆర్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్‌యూనియన్ అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్, కోశాధికారి బాలసత్యకుమార్, సంయుక్త కార్యదర్శి వసంతరావు, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.సాంబిరెడ్డి పాల్గొన్నారు.

గణపతి ఉపాసనతోనే విజయం సాధ్యం

హిమాలయ స్వామి సూర్య భాస్కరేంద్ర



శ్రీగణేష్ ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన దృశ్యం

గోదావరి సిటీ: గణపతి ఉపాసనతో ఎటువంటి విజయాన్ని అయినా సాధించవచ్చని హిమాలయ ఉత్తర కాశీ స్వామి సూర్య భాస్కరేంద్ర సరస్వతి స్వామి ఉద్బోధించారు. ఆధ్యాత్మిక వారపత్రిక శ్రీసన్నిధానం ప్రచురించిన శ్రీగణేశ ప్రత్యేక సంచికను గురువారం గౌతమీ ఘాట్‌లోని శ్రీవ్యాసాశ్రమంలో హిమాలయస్వామి విడుదల చేశారు. పంచమవేదం అయిన మహా భారతాన్ని వ్యాసుడు చెబితే వినాయకుడు రాసినప్పుడే దాని ధర్మసూక్ష్మం అవగతం అవుతుందన్నారు. సృష్టి స్థితి లయకారకుడైన గణేశుడు సృష్టికి ఆధారభూతుడన్నారు. అధర్వణవేదంలోని గణపతి అధర్వ శ్రీర్ష ఉపనిషత్‌లో సృష్టికి గణపతి ఆధారం ఏంటో వివరించాలని హిమాలయ స్వామి తెలిపారు. శ్రీసన్నిధానం సంపాదకులు సన్నిధానం శాస్త్రి, బీవీఎస్ ఫణికుమార్, తాడోజు హరికృష్ణ పాల్గొన్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

24-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	20-00
తెల్ల వంకాయలు	26-00
దొమ్మేరు వంకాయలు	28-00
పచ్చిమిర్చి	20-00
బెండకాయలు	22-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	20-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	18-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	24-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	38-00
బొబ్బర్లు	24-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	44-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

వినాయక చవితికి కిక్కిరిసిన మార్కెట్



కిక్కిరిసిన కంబాలచెరువు మార్కెట్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం మార్కెట్ వినాయక చవితికి కిక్కిరిసింది. శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకుని పూజకు అవసరమైన పత్రులు, పువ్వులు, పండ్లు, పాలవెల్లులు, గొడుగులు, ప్రతిమలు కొనుగోలు చేసేందుకు గురువారం సాయంత్రం భక్తజనం పెద్దఎత్తున రాజమహేంద్రవరంలోని కంబాలచెరువు, దేవీచౌక్, గణేష్‌చౌక్, సీతంపేట, ఏవీఏ రోడ్డు, జేఎన్‌రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, సేడియంరోడ్డు, గోదావరిబండ్‌రోడ్డు, పుష్కరాలరేవు, ఐదుబళ్లమార్కెట్ తదితర ప్రాంతాల్లోని రోడ్లకు ఇరువైపులా తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న పూజా సామాగ్రి దుకాణాలు, పండ్లు, పువ్వుల, కొబ్బరికాయలు సైకిళ్ల వద్దకు చేరుకుని అవసరమైన వాటిని కొనుగోలు చేసుకుని ఇళ్లకు తిరిగివెళ్లారు. దీంతో ఆయా మార్గాలు భక్తులతో కిటకిటలాడాయి. పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ కావడంతో ఆయా ప్రాంతాల్లో వాహనాలను పోలీసులు దారి మళ్లించారు.

గోదావరిలో దూకి 'పశ్చిమ' వాసి మృతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం గోదావరిలో దూకి పశ్చిమగోదావరి జిల్లా చాగల్లుకు చెందిన ఒక వ్యక్తి మృతి చెందాడు. చాగల్లుకు చెందిన అల్లం నరేష్(29) వెల్డర్‌గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. భార్యభర్తల మధ్య గొడవలు జరగడంతో మనస్తాపం చెందిన నరేష్ రాజమహేంద్రవరం రోడ్డుకంరైలు వంతెన పై నుంచి గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. గురువారం అతడి మృతదేహం దొరికింది. దీంతో ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

● మినీ ఇంటర్వ్యూ



ఉద్యోగాల కోసం దళారులను ఆశ్రయించవద్దు

టి.రమేష్‌కిషోర్, జిల్లా వైద్యసేవల సమన్వయాధికారి

ప్రశ్న: నర్సింగ్ పోస్టుల భర్తీలో వస్తున్న ఆరోపణలమాటేమిటి ?

జిల్లాలోని వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రులకు 50నర్సు పోస్టులు మంజూరయ్యాయి. వీటిని త్వరలోనే భర్తీ చేయబోతున్నాం. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తయింది. అభ్యర్థుల మార్కుల పర్సంటేజీలు, కుల, విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. వీలైనంత వేగంగా రోస్టర్, రిజర్వేషన్లు తదితర నిబంధనలను అనుసరించి ఉద్యోగఖాళీలను భర్తీ చేస్తాం. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దళారీలు చెప్పేవారి మాటలు నమ్మి మోసపోవద్దు. నియామకాలు పూర్తి పారదర్శకంగా జరుగుతాయి.

ప్రశ్న: ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ ఆక్సిజన్ సరఫరా ఎలా ఉంది ?

ప్రభుత్వాస్పత్రిలో త్వరలోనే లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. దీనిపై వైద్యశాఖ ఉన్నతాధికారులకు ప్రపోజల్‌పంపించాం. ప్రస్తుతం సిలిండర్ల ద్వారా మెడికల్ ఆక్సిజన్ సరఫరా చేస్తున్నాం. 24 గంటలూ సరఫరా ఉంటుంది. ట్రామాకేర్, క్యాజువాలిటీ, ఐసీయూ విభాగాలతోపాటు ఎంసీహెచ్ బ్లాకు, సెమీ ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లకు పూర్తిస్థాయి సరఫరా పాయింట్లు ఉన్నాయి.

ప్రశ్న: రోగులకు వైద్యసేవల మాటేమిటి ?

ఇటీవల రోగుల సంఖ్య బాగా పెరిగింది. అవుట్‌పేషెంట్ విభాగం(ఓపీ) రోగుల సంఖ్య రోజూ వెయ్యిపైనే ఉంటోంది. దీంతో రోగులకు వైద్యసేవలపై ప్రత్యేక దృష్టిసారించాం. కొన్నివిభాగాలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. పారిశుధ్యంపైనా ప్రత్యేక దృష్టిపెడుతున్నాం.

● రాజమహేంద్రవరం అర్బన్

● సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్‌బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	అర్జున్‌రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	వివేకం

పోలీసుల పిల్లలకు ప్రతిభా పురస్కారాలు



పోలీసుల పిల్లలకు ప్రతిభా పురస్కారాన్ని అందిస్తున్న ఎస్పీ రాజకుమారి



ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఎస్పీ

రాజమహేంద్రవరం సిటీ: 2016-17 విద్యా సంవత్సరంలో పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అర్బన్ జిల్లా పోలీసు కానిస్టేబుళ్ల పిల్లలకు ఎస్పీ రాజకుమారి ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన నగదు పురస్కార ప్రదానోత్సవంలో ఎస్పీ రాజకుమారి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ప్రతిఏడాది అత్యుత్తమ ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, తద్వారా డిపార్ట్‌మెంట్‌కు మంచిపేరు తేవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగం పొంది సమాజానికి సేవ చేయాలన్నారు. అనంతరం ఇంటర్‌లో 983 మార్కులు సాధించిన హెడ్‌కానిస్టేబుల్ వైవీజీ రావు కుమార్తె వైఎస్‌టీశ్రీ, వీఎస్‌రావు కుమార్తె వి.శైలజా, కెఎస్‌రావు కుమారుడు హేమంత్, ఎండీ జనీలుద్దీన్ కుమార్తె ఎండీ హెచ్ రిజ్వానా తదితర 11మంది ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ.రెండు వేల చొప్పున పురస్కారాన్ని ఎస్పీ అందజేశారు. పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ ఎన్‌వి.రామయ్య కుమార్తె ఎన్‌బి.పల్లవి, ఏవీవీఎస్ నారాయణ కుమార్తె ఏఎస్.భవ్య, వైఎస్‌రావు కుమార్తె వైఎస్‌ఆర్ నిషిత తదితర 26మంది పోలీస్ కానిస్టేబుళ్ల పిల్లల్లో 9.7నుంచి 10 పాయింట్లు సాధించిన వారికి రూ.2వేలు, 9లోపు పాయింట్లు సాధించినవారికి రూ.1500 చొప్పున నగదు పురస్కారాన్ని అందజేశారు. మొత్తంమీద పోలీసుల పిల్లలకు నగదు పురస్కారాలను ఎస్పీ రాజకుమారి అందించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఎం.రజనీకాంత్‌రెడ్డి, డీఎస్పీ రామకృష్ణ, ఆర్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్‌యూనియన్ అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్, కోశాధికారి బాలసత్యకుమార్, సంయుక్త కార్యదర్శి వసంతరావు, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.సాంబిరెడ్డి పాల్గొన్నారు.

గణపతి ఉపాసనతోనే విజయం సాధ్యం



శ్రీగణేష్ ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన దృశ్యం

హిమాలయ స్వామి సూర్య భాస్కరేంద్ర

గోదావరి సిటీ: గణపతి ఉపాసనతో ఎటువంటి విజయాన్ని అయినా సాధించవచ్చని హిమాలయ ఉత్తర కాశీ స్వామి సూర్య భాస్కరేంద్ర సరస్వతి స్వామి ఉద్బోధించారు. ఆధ్యాత్మిక వారపత్రిక శ్రీసన్నిధానం ప్రచురించిన శ్రీగణేశ ప్రత్యేక సంచికను గురువారం గౌతమీ ఘాట్‌లోని శ్రీవ్యాసాశ్రమంలో హిమాలయస్వామి విడుదల చేశారు. పంచమవేదం అయిన మహాభారతాన్ని వ్యాసుడు చెబితే వినాయకుడు రాసినప్పుడే దాని ధర్మసూక్ష్మం అవగతం అవుతుందన్నారు. సృష్టి స్థితి లయకారకుడైన గణేశుడు సృష్టికి ఆధారభూతుడన్నారు. అధర్వణవేదంలోని గణపతి అధర్వ శీర్ష ఉపనిషత్‌లో సృష్టికి గణపతి ఆధారం ఏంటో వివరించాలని హిమాలయ స్వామి తెలిపారు. శ్రీసన్నిధానం సంపాదకులు సన్నిధానం శాస్త్రి, బీవీఎస్ ఫణికుమార్, తాడోజు హరికృష్ణ పాల్గొన్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

24-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	20-00
తెల్ల వంకాయలు	26-00
దొమ్మేరు వంకాయలు	28-00
పచ్చిమిర్చి	20-00
బెండకాయలు	22-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	20-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	18-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	24-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	38-00
బొబ్బర్లు	24-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	44-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

వినాయక చవితికి కిక్కిరిసిన మార్కెట్



కిక్కిరిసిన కంబాలచెరువు మార్కెట్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం మార్కెట్ వినాయక చవితికి కిక్కిరిసింది. శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకుని పూజకు అవసరమైన పత్రులు, పువ్వులు, పండ్లు, పాలవిల్లులు, గొడుగులు, ప్రతిమలు కొనుగోలు చేసేందుకు గురువారం సాయంత్రం భక్తజనం పెద్దఎత్తున రాజమహేంద్రవరంలోని కంబాలచెరువు, దేవీచౌక్, గణేష్‌చౌక్, సీతంపేట, ఏవీఏ రోడ్డు, జేఎన్‌రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, సేడియంరోడ్డు, గోదావరిబండ్‌రోడ్డు, పుష్కరాలరేవు, ఐదుబళ్లమార్కెట్ తదితర ప్రాంతాల్లోని రోడ్లకు ఇరువైపులా తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న పూజా సామాగ్రి దుకాణాలు, పండ్లు, పువ్వుల, కొబ్బరికాయలు సైకిళ్ల వద్దకు చేరుకుని అవసరమైన వాటిని కొనుగోలు చేసుకుని ఇళ్లకు తిరిగివెళ్లారు. దీంతో ఆయా మార్గాలు భక్తులతో కిటకిటలాడాయి. పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ కావడంతో ఆయా ప్రాంతాల్లో వాహనాలను పోలీసులు దారి మళ్లించారు.

పాఠశాలలో మంచినీరు అందించండి

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో ప్రధాన పాఠశాలలో మంచినీరు సక్రమంగా అందడం లేదని అంతర్వేది హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు కోలా వీరాస్వామి అన్నారు. తీరప్రాంత గ్రామాలతోపాటు పాఠశాల విద్యార్థులకు తాగునీరందక పోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికే గ్రామసర్పంచ్, పెద్దలకు ఫిర్యాదు చేశామని, వారు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చినట్టు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు సక్రమంగా అందకపోతే ఆర్డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.




మలికిపురం సెంటర్‌లో కొనుగోలుదారుల రద్దీ

వినాయకచవితికి ఏర్పాట్లు పూర్తి

●వాడవాడలా చవితి పందిళ్లు ● కొనుగోలుదారులతో కిటకిటలాడిన మార్కెట్లు ● ముస్తాబైన ఆలయాలు

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో వినాయకచవితికి ఏర్పాట్లు చేస్తున్నారు. వాడవాడలా వినాయకుని మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసి చలువపందిళ్లు వేయడంలో భక్తులు నిమగ్నమయ్యారు. సఖినేటిపల్లి, అంతర్వేది తదితర ప్రధానకూడళ్లలో వినాయక పూజాసామగ్రి, పండ్ల విక్రయాలతో రద్దీగా మారింది. ప్రతీ గ్రామంలో వినాయకచవితి మహోత్సవాల్లో భాగంగా ఆలయాల వద్ద విద్యుద్దీపాలంకరణలు ఏర్పాటు చేశారు.

●మట్టి విగ్రహాల పంపిణీ

మలికిపురం: లక్కవరం ప్రగతి స్కూలులో వినాయచవితిని పురస్కరించుకుని 200 మందికి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సూర్యకళ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

●కిక్కిరిసిన దుకాణాలు



అమ్మకానికి సిద్ధమైన మట్టివినాయకుడి విగ్రహాలు

మలికిపురం: వినాయకచవితి సందర్భంగా మండల కేంద్రమైన మలికిపురం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. పూజాసామగ్రి దుకాణాలు, పండ్ల దుకాణాలు, మట్టి విగ్రహాలు అమ్మే దుకాణాలు కొనుగోలు దారులతో రద్దీగా మారాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో చవితి ఏర్పాట్లలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. ఒకరికి మించి ఒకరు పోటీపోటీగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు.

ఫిజియోథెరపీ కేంద్రాన్ని వినియోగించుకోవాలి



మండలంలో ఫిజియోథెరపీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ పవన్‌కుమార్,

అంతర్వేది: సఖినేటిపల్లి మండల వనరుల కేంద్రంలో ఫిజియోథెరపీ కేంద్రాన్ని ఎస్‌ఐ పవన్‌కుమార్ గురువారం సందర్శించారు. సర్వశిక్షాభియాన్ ద్వారా దివ్యాంగులకు అందించే కార్యక్రమాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే సేవల్లో ఒకటైన ఫిజియోథెరపీ విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు ఎన్.ప్రసన్న, ఉపాధ్యాయులు మధుపణి పాల్గొన్నారు.

'విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏఐఎస్‌ఎఫ్ కృషి'

మలికిపురం: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడేది ఏఐఎస్‌ఎఫ్ మాత్రమేనని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి దేవ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం మలికిపురం పూలే, అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను బలపరచడం మాని కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా మలికిపురం మండలం ఏఐఎస్‌ఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావి శుభాకర్, కార్యదర్శిగా కె.మనోహర్, ఉపాధ్యక్షునిగా నల్లి రాజులతోపాటు మరో తొమ్మిది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి



రాజోలులో మొక్కలు నాటుతున్న తహసీల్దారు

రాజోలు: ప్రతి ఒక్కరూ మొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని రాజోలు తహసీల్దార్ జి.లక్ష్మీపతి, ఎంపీడీవో డి.వి. చంద్రశేఖర రావు కోరారు. రాజోలులో పశువుల ఆసుపత్రి వీధిలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గురువారం తహసీల్దార్ లక్ష్మీపతి, ఎంపీడీవో చంద్రశేఖరరావు సీసీ రోడ్డుకు ఇరువైపులా 400మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యులు చెల్లింగి జాంబవతి, రాజోలు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్, ఉపసర్పంచ్ ముదునూరి అక్కిరాజు, మట్టా ఏడుకొండలు, ఏపీఎం మల్లిఖార్జున్, ఏపీవో కె.రవి, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



రాజోలులో మిలీనియం మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో గోపాలకృష్ణ

మిలీనియం మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

రాజోలు: రాజోలులో మండల రిసోర్స్‌సెంటర్ వద్ద మిలీనియం మార్చ్ పోస్టర్‌ను ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలంటూ సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించే మిలీనియం మార్చ్‌కు అధిక సంఖ్యలో తరలివెళ్లాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్, ఎస్టీయూ, పీఆర్‌టీయూ సంఘ నాయకులు ఉండవల్లి శ్రీనివాస్, కోరుకొండ శ్రీకాంత్‌శర్మ, కోరుకొండ సువర్ణరాజు, ప్రసాద్, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

రాజోలు: గణపతి ఉత్సవాలకు ప్రతిఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను వాడాలని పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీ సీనియర్ కార్యకర్త నాగిరెడ్డి తారకప్రభు పిలుపునిచ్చారు. తాటిపాక సెంటర్‌లో తారకప్రభు ఆధ్వర్యంలో 200 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

● సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఏపీ విఐపి2
శంకర్	అర్జున్‌రెడ్డి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	ఫిదా

లక్కవరం:

వేణుగోపాల	వివేకం

ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించాలి



రాజోలు: ప్రజలకు ఇబ్బంది లేకుండా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలని ఎస్‌ఐ ఎస్.లక్ష్మణరావు కోరారు. రాజోలు పోలీస్‌స్టేషన్‌లో గురువారం జరిగిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలకు మైక్ పర్మిషన్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రాజోలులో పుష్కరాల రేవువద్ద సెప్టెంబరు 3వ తేదీన గణేష్ నిమజ్జనాలు జరగనున్నట్టు తెలిపారు. పోలీసులు నిర్దేశించిన ప్రదేశాల్లోనే నిమజ్జనం నిర్వహించాలన్నారు. ఆటోల్లో ప్రయాణికులను అధికసంఖ్యలో తీసుకెళ్లినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్రవాహనాలకు లైసెన్సులేని వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. కార్లలో తప్పనిసరిగా సీటుబెల్టు వాడాలన్నారు.

'కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ'

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్లి మోహన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతుందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీకే ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. మండల స్థాయిలో కాం గ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కలగత మురళీకృష్ణకుమార్, కూనపరెడ్డి రాంబాబు, గోపాలకృష్ణంరాజు, దీపాటి సత్తిబాబు, భాస్కర్ పాల్గొన్నారు.

అక్షయపాత్ర ఫౌండేషన్ చైర్మన్ పూజలు

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో గురువారం అక్షయ పాత్ర ఫౌండేషన్ సౌత్ ఇండియన్ చైర్మన్ శ్రీమాన్ సత్యగౌరచంద్రదాత్ మహరాజ్ స్వామీజీ తన శిష్య బృందంతో స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో ఈరంకి జగన్నాధరావు, పీఆర్వో తులా రాముడు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం పండితులు వేదాశీస్సులు అందజేశారు. అనంతరం ఈవో వారికి స్వామివారి ప్రసాదం అందించారు.



● మినీ ఇంటర్వ్యూ



పకృతి సాగువైపు రైతులను చైతన్య పరుస్తున్నాం

అరుణ్‌కుమార్,
మండల వ్యవసాయశాఖ అధికారి

● ప్రకృతి సాగులో రైతులకు ఇస్తున్న సూచనలు ఏంటి?
ప్రకృతి సాగువైపుగా రైతులను చైతన్యపరుస్తున్నాం. మండలంలో పలు చోట్ల వరితోపాటుగా పలు రకాల కూరగాయల పంటలను ప్రకృతి పద్ధతిలో సాగు చేస్తున్నారు

● ఈ-క్రాఫ్ నమోదు మండలంలో ఏ మేర చేరింది?
ఈ క్రాఫ్ నమోదు కార్యక్రమంలో మండలంలో వేగంగా జరుగుతోంది. గడువు లోపు నూరుశాతం పూర్తిచేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తాము.

● ఖరీఫ్ సాగులో రైతులకు ఇస్తున్న సుచనలేంటి?
ఇప్పటికే మండల గ్రామాల్లో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటిస్తూ అధిక ధిగుబడులకు సంబందించి పలు సూచనలను రైతులకు వివరిస్తున్నాం.

మట్టి గణపతులపై ప్రజల్లో మహాచైతన్యం



తొండంగిలో మట్టి గణనాథుల తయారీలో నిమగ్నమైన విద్యార్థులు



అన్నవరంలో మట్టి గణపతి విగ్రహాలు అందజేస్తున్న విద్యార్థులు

తొండంగి అర్బన్: నాడు ఎక్కడ చూసినా రంగు, రంగుల మిరుమిట్లు గొలిపే గణనాధులు దర్శనమిచ్చేవారు. నేడు ఆస్థానాన్ని మట్టి గణనాధుడు ఆక్రమించాడు. నాడు ప్లాస్ట్ ఆఫ్ పారిస్, ప్రమాదకర రసాయనాలతో తయారైన గణనాధుడు ప్రకృతిని పాడు చేస్తూ కలుషితం చేస్తున్నాడని దాని స్థానంలో అందరికీ ఆరోగ్యకరమైన మట్టిగణనాథులను తయారు చేయాలని కొన్నిసంవత్సరాలుగా చేస్తున్న ప్రచారం ఇన్నాళ్ళకు ఫలితం ఇచ్చినట్లే కనిపిస్తోంది. చాలా చోట్ల మట్టిగణనాధులే దర్శనమిస్తున్నారు. పలు రూపాల్లో మట్టితో గణనాథుని రూపొందించి పూజించేందుకు యువత ఆసక్తి కనబరుస్తోంది. విద్యార్థులంతా కొన్ని రోజుల ముందు నుంచే ఉచితంగా అందించేందుకు మట్టి గణనాధుల తయారీలో నిమగ్నమయ్యారంటే ఎంత చైతన్యం వచ్చిందో ఊహించవచ్చు.

మట్టి గణపయ్య విగ్రహాల పంపిణీ

అన్నవరం: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామంలో శ్రీశారదా, శ్రీప్రకాశ్ విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలను గ్రామస్థులకు పంపిణీ చేశారు. శ్రీశారదా విద్యార్థులు పంచాయతీ, పోలీస్‌స్టేషన్, ఎలక్ట్రిసిటీ కార్యాలయాలతో పాటు గ్రామస్థులకు అందించారు. శ్రీప్రకాశ్ విద్యార్థులు దేవస్థానం ఈవో జగన్నాథరావుకు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రకృతికి మేలు చేయాలంటే మట్టి ప్రతిమలను పూజించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో శారదా కరస్పాండెంట్ మామిడి సత్యార్జునరావు, డైరెక్టర్ కృష్ణవర్మ, ప్రిన్సిపాల్ భానుగిరి శ్రీనివాస్, శ్రీప్రకాశ్ ప్రధానోపాధ్యాయుడు డీఎల్‌పి రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

తొండంగి అర్బన్: స్వయం ఉపాధి పథకాలకు వివిధ కార్పొరేషన్ల రాయితీపై ఇచ్చే రుణాలకు గరువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. తొండంగి కార్పొరేషను బ్యాంకు అధికారులతో పాటు ఎంపీడీవో భమిడి శివమూర్తి ఇంటర్వ్యూ చేశారు. కాపు కార్పొరేషను ద్వారా అత్యధికంగా 269 మందిని, ఎస్సీ కార్పొరేషను ద్వారా 116 మందికి, బీసీ కార్పొరేషను ద్వారా 160 మందికి రుణాలు అందజేసేందుకు అర్హులను ఎంపిక చేస్తామని ఎంపీడీవో తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన వారితో పాటు సమయం ఉంటే మిగిలిన వారు కూడా దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చన్నారు. ప్రభుత్వం 50% రాయితీపై ఇచ్చేరుణాలతో స్వయంగా పరిశ్రమలు, స్వయం ఉపాధి పథకాల యూనిట్లను నెలకొల్పి తాము ఉపాధి పొందడంతో పాటు తోటి వారికీ ఉపాధి కల్పించవచ్చన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో భమిడి శివమూర్తి

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్

తుని: విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతం కృషి చేస్తోందని జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి యనమల శివరామ కృష్ణన్ అన్నారు. స్థానిక వీరవరపుపేటలోని బాలికల హాస్టల్‌లో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పెట్టెలు కంచాలు, ఇతర ఉపకరణాలను ఆయన గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. పేద విద్యార్థులు కూడా ధనికుల పిల్లలతో సమానంగా సౌకర్యాలు పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గురుకుల స్థాయిలో విద్యాబోధన జరగాలన్న లక్ష్యంతో హాస్టళ్లను ఏకీకృతం చేసి విద్యనందిస్తోందన్నారు. హాస్టళ్లలో చదివి ఉన్నతస్థాయికి చేరిన వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ దిబ్బ అనంతలక్ష్మీ, జల్లు వాసు, కూరపాటి రఘు, బి.రాజబ్బాయి, దిబ్బ శ్రీను, ఎం.పరమేశ్వరావు, ఉర్ల చిన్ని పాల్గొన్నారు.



విద్యార్థులకు ఉపకరణాలను అందిస్తున్న యనమల శివరామకృష్ణన్

1న మిలీనియం మార్చ్

మామిడికుదురు: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలంటూ నిర్వహించే మిలీనియం మార్చ్‌కు సంబంధించిన పోస్టర్లను గురువారం మామిడికుదురు రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.చిన్నిబాబు ఆవిష్కరించారు. మిలీనియం మార్చ్ కార్యక్రమాన్ని సెప్టెంబరు 1న విజయవాడలో ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వై.రాంబాబు, ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు కోన శ్రీనివాసరావు, కమ్యూనిటీ మొబలైజర్ కాండ్రేగుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● తునిరూరల్

వాహనదారులు నిబంధనలను పాటించాలి

పి.గన్నవరం రూరల్: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రవాణాశాఖ నూతనంగా సవరించిన చట్టం ప్రకారం వాహనదారులు నియమనిబంధనలు పాటించాలని సీఐ బి.పెద్దిరాజు అన్నారు. పి.గన్నవరం విలేఖరుల సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్‌చేసి వారిపై ఐపీసీ336 మోటారువాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. రవాణా వాహనాలు నడిపేవారికి లైసెన్స్‌తోపాటు బ్యాడ్జ్ ఉండాలని సూచించారు. హెవీ మోటారు వెహికల్స్ అయితే హెవీలైసెన్స్ తప్పనిరి అని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ తరగతులు

తునిరూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు రోజులపాటు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. రెడ్‌క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెట్రాజ్ సీఈవో వై.వి. రమణ విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.వి. రవిచంద్రకుమార్ మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు అందించవలసిన సేవలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తి స్థాయి శిక్షణా శిబిరం నిర్వహించటం అభినందనీయమని అన్నారు. తహసీల్దార్ మాట్లాడుతు స్వచ్ఛంద సంస్థ, ప్రభుత్వం అనుబంధంగా అందచేసే సర్టిఫికెట్లు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న తాహసీల్దార్ సూర్యనారాయణ

జలగవ్యాధి నివారణపై శ్రద్ధ వహించాలి

తొండంగిరూరల్: వర్షాకాలంలో పాడి రైతులు జలగ వ్యాధి నివారణపై శ్రద్ధ వహించి, పశువులకు వ్యాధి నివారణ మందులు వేయించాలని పశువైద్యాధికారి శ్యామ్‌ప్రసాద్ సూచించారు. జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం గడ్డిపేటలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలకరిలో నట్టలు కలిగిన ల్వ నీరు తాగడం వల్ల జలగ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. పారుడు కారణంగా పశువులు నీరసపడతాయన్నారు. దీని వల్ల తిండి తగ్గి, పాల ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు. ఒక్కొక్కసారి పశువు మృత్యువాత పడే ప్రమాదముందన్నారు. ఈ సందర్భంగా 156పశువులకు గొంతు, జబ్బువాపు వ్యాక్సిన్, 48పశువులకు జలగ వ్యాధి నివారణ మందులు పంపిణీ చేశారు. 34మంది రైతులకు పోషకాహార కిటను అందించారు. మేకలు, గొర్రెలకు డీవార్మింగ్ మందును పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంబుజాలపు కొండబాబు, కొయ్య కాండ్రకోట, బద్ది చినసత్యానారాయణ, ఫౌండేషన్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పౌష్టికాహార కిట్లను అందిస్తున్న దృశ్యం

● సినిమా గైడ్

తుని:

వీరాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం

పాయకరావుపేట:

గౌతమ్	దర్శకుడు
సాయిమహల్	గౌతమ్
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

ఆర్ఎంపీ, పీఎంపీల చట్టబద్ధతపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న కోటిబాబు

తుని: గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ, మురికి వాడల్లో ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో గురువారం నిర్వహించిన సమావేశంలో తుని, విశాఖ శాఖా బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు డి.సత్యనారాయణ(కోటిబాబు) మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని 40 ఏళ్ళుగా పోరాటం చేస్తున్నామన్నారు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం గుర్తించి చట్టబద్ధత కల్పించి అందులో భాగంగా ప్రతి గ్రామీణ వైద్యుడికి పారా మెడికల్ ట్రైనింగ్ ఇచ్చిన అనంతరం వారికి ప్రతిభ పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ జారీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడంపై ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించడంపై ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిరంతరం కృషి చేసిన టి.జనార్దన్, రాయపాటి శ్రీనివాసు, రాష్ట్ర సంఘం నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నీలతి ప్రసాద్, ఎన్.సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఈశ్వరరావు, ఎల్.గంగాధర్‌రావు, ఖాదర్, మహేశ్వరరావు పాల్గొన్నారు.

మార్కెట్‌లో వినాయక చవితి సందడి

● కొనుగోలుదారులతో కిక్కిరిసిన వ్యాపార సముదాయాలు ● గత ఏడాదితో పోల్చితే రెట్టింపైన పూజా సామగ్రి ధరలు



తునిలో పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు



తొండంగి మార్కెట్‌లో పత్రులు,పండ్లు విక్రయిస్తున్న దృశ్యం



తునిలో మట్టి ప్రతిమలను అందజేస్తున్న విద్యార్థులు

తుని: వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకుని మార్కెట్ కొనుగోలుదారులతో గురువారం కిక్కిరిసింది. వినాయక పూజలకు ఉపయోగించే పత్రులు, పూలు, పండ్ల దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరారు. ఈ ఏడాది, వినాయక చవితి పురస్కరించుకుని పండ్లు, పూల ధరలు ఆకాశాన్నంటాయి. గత ఏడాది కంటే ఈ సంవత్సరం వీటికి రెట్టింపు ధరలు పలికాయి. దీంతో కొనుగోలుదారులు ఉన్నంతలో సరిపెట్టుకోవలసిన పరిస్థితి. తుని పట్టణానికి ఆనుకుని ఉన్న గ్రామాల నుంచి ప్రజలు ఇదే మార్కెట్‌లో కావలసిన సామగ్రిని కొనుగోలు చేసుకునేందుకు వస్తుంటారు. దీంతో శుక్రవారం జరిగే వినాయక చవితికి కావలసిన సామగ్రిని ముందు రోజు కొనుగోలు చేసుకునేందు వచ్చిన ప్రజలతో మార్కెట్‌లో సందడి వాతావరణం నెలకొంది. వినాయక విగ్రహాల దుకాణాల వద్ద ప్రజలు మరింత బారులు తీరారు. విగ్రహాలకు కూడా అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితి ఎదురైందని ప్రజలు అంటున్నారు.

తొండంగి రూరల్: వినాయక చవితి సందర్భంగా గురువారం మార్కెట్‌లో సందడి నెలకొంది. వినాయకునికి సమర్పించే వివిధ పత్రి, పుష్పాలు, పండ్లు కొనుగోలు చేశారు. 21రకాల పత్రులు సమర్పించవలసి ఉండగా దీనిలో ప్రధానమైనా మారేడు, ఉత్తేణి, ఉసిరి, నారింజ, జామ, మామిడి పత్రులను అమ్మకందారులు గుట్టలుగా వేసి విక్రయాలు సాగించారు. వీటితో పాటు స్వామికి ప్రీతి పాత్రమైన వెలగ, బత్తాయి, యాపిల్, ద్రాక్ష, దానిమ్మ పండ్లను కొనుగోలు చేశారు. పాలవెల్లి ఇతర అలంకరణ సామగ్రిని ప్రజలు ఎంపికచేసి కొన్నారు. రాత్రి వరకు మార్కెట్‌లో అమ్మకాలు కొనసాగించారు. గ్రామాల్లో యువకులు ఇప్పటికే మండపాలు సిద్ధంచేసి ఉంచడంతో వివిధ సైజుల్లో ఉన్న విగ్రహాలను కొనుగోలు చేసి వాహనాల్లో తరలించారు. ఎ.కొత్తపల్లి, పెరుమాళ్లపురం, రావికంపాడు, ఏవీనగరం గ్రామాల్లో వినాయక ఆలయాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు.

మట్టి ప్రతిమల పంపిణీ

తునిరూరల్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గిరిజన ఆశ్రమ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అన్నారు. పాఠశాల విద్యార్థులతో ప్రత్యేక ర్యాలీ నిర్వహించి, మట్టి ప్రతిమలను పూజించడంపై లాభాలను ప్రజలకు తెలియజేశారు. విద్యార్థులు ప్రత్యేకంగా తయారుచేసిన వినాయకుడి ప్రతిమలను గ్రామస్థులకు అందజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

తుని: శ్రీప్రకాష్ విద్యార్థులు మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను పట్టణ ప్రజలకు అధికారులకు, నాయకులకు పంపిణీ చేశారు. తాము మట్టి ప్రతిమలతోనే పూజలు జరుపుకుంటామని, పట్టణ ప్రజలు కూడా మట్టి ప్రతిమలనే పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, ఏవో వివేకానంద, పీఈటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శ్రీవిద్యా విద్యాసంస్థల్లో... మట్టి వినాయకున్ని పూజించాలంటూ శ్రీ విద్యా విద్యాసంస్థల విద్యార్థులు విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఇంటింటికి వెళ్లి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత దాడిశెట్టి విష్ణుచక్రం, ఎండీ ఆచంట నరసయ్య, ప్రిన్సిపల్ దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వినాయక ప్రతిమను అందిస్తున్న శ్రీప్రకాష్ విద్యార్థులు

టీడీపీ శిక్షణలో తుని కార్యకర్తల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన కార్యకర్తలను అభినందిస్తున్న శివరామకృష్ణన్, సత్యనారాయణ

తుని: తణుకులో జరుగుతున్న టీడీపీ కార్యకర్తల నాయకత్వ శిక్షణ శిబిరంలో తుని కార్యకర్తలు ప్రతిభ కనబర్చి బహుమతిని అందుకున్నారు. వక్తృత్వం, పథకాలపై అవగాహనపై పోటీ నిర్వహించగా పట్టణానికి చెందిన అహ్మద్ ఆలీబాబ్జీ, మళ్ల గణేష్ రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. వీరిని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్, మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ అభినందించారు. కార్యక్రమంలో సప్ప సత్యనారాయణ, చందక బాస్కరరావు, దిబ్బ శ్రీను, కె.గిరి పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

45లీటర్ల సారా, 35మద్యం సీసాలు స్వాధీనం

తుని: తుని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.దాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గురువారం దాడులు నిర్వహించారు. తొండంగి మండలం ఎ.కొత్తపల్లిలో తాటిపాక ప్రసాద్ మోటారు సైకిల్‌పై నాటు సారాతో వెళ్తుండగా పట్టుకున్నారు. అతని దగ్గర నుంచి 45లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కోటనందూరు మండలం బీమవరపుకోటలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న బత్తిన రమణ, తుని మండలం ఎన్.చామవరంలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న బోడపాటి సోమరాజు నుంచి 35మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు సీఐ దాసు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై ఎ.ప్రసాద్, హెచ్‌సీ కె.రామోహన్ రావు, సిబ్బంది బాబురావు, చిన్నారావు, వాసు, గౌసు పాల్గొన్నారు.

ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదాలు తప్పవు

● చూడ్డానికి ఆకట్టుకునే రహదారులు ● హెచ్చరిక బోర్డులు ఉండవు ● మితిమీరిన వేగంతో ప్రమాదాల పాలు

తొండంగి అర్బన్: చూడ్డానికి ఇట్టే ఆకర్షిస్తాయి....ఆపై యువత రెట్టించిన ఉత్సాహంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల పాలవుతున్న సంఘటనలు ఇటీవల అధికమవుతున్నాయి. అడవులు, కొండలు, గుట్టలు ఒకటేమిటి మారిన సాంకేతిక నైపుణ్యంతో ఎటువంటి ప్రదేశాన్నైనా సరే రోజుల వ్యవధిలో చూడచక్కని మార్గాలుగా మలిచేస్తున్నారు. కోట్లకు కోట్లు ఖర్చుచేసి రోడ్లు నిర్మించినా ప్రమాదాలను సూచించే చిన్న చిన్న ట్రాఫిక్ సిగ్నల్స్‌ను మాత్రం ఏర్పాటు చేయడం లేదు. ఫలితంగా రోడ్డు వాలు తెలియని కొత్తవారు ఎంత ఆనందంగా, ఉత్సాహంగా, వేగంగా వాహనం నడుపుకుంటూ వెళ్తున్నారో అంతే వేగంగా ప్రమాదాలకు గురవుతున్నారు. ఒక్కోసారి ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్నారు. దీనికి కొంత వరకు అధికార యంత్రాంగం కారణమవుతుండగా మరికొంత కారణం వాహనదారులే. రోడ్లమీద ప్రయాణించేటపుడు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను చూసుకుంటూ వెళ్ళడం ముఖ్యం. ఈ ప్రాథమిక సూత్రాన్ని అనుసరించకుండా ఎవరు వాహనం నడిపినా తాత్కాలికంగా ఆనందంగా ఉన్నా ఏదో ఒక రోజు తగిన మూల్యం చెల్లించక తప్పదు. అది ఎవరైనా సరే. అధికారులు తప్పుచేసినా ఎదుటి వాహనం వారు తప్పు చేసినా శిక్ష మాత్రం అందుకు ఆసమయంలో రోడ్డుపై వెళుతున్నవారే అనుభవించాలి. ఇది గమనించి ప్రయాణిస్తే ప్రమాదకర రోడ్లపై ప్రయాణించినా ఆనందానుభూతుల్ని మిగిల్చుకున్న వారమవుతామంటున్నారు. రోడ్డు భద్రతాధికారులు, అధికారులు కూడా రోడ్లకు అటు, ఇటు రక్షణ ఏర్పాట్లను చేయడంతో పాటు సిగ్నల్ వ్యవస్థనూ ఏర్పాటు చేయడం మరువరాదని పలువురు అంటున్నారు.



తొండంగిలో రక్షణ గోడ, హెచ్చరిక బోర్డులు లేని రహదారి మలుపు

వైభవంగా పరదేశమ్మ జాతర

తునిరూరల్: మండలంలో ఎస్ అన్నవరం శివారు కొత్తసూరవరం గ్రామంలో కొలువుదీరి భక్తుల ఆరాధ్యదైవం గా పూజలందుకుంటున్న పరదేశమ్మ జాతర మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. వేకువజామునుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ప్రత్యేక క్యూలైన్‌లలో బారులుదీరిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తుల సౌకర్యార్థం ఆలయకమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదలు అందజేసారు.



పాముకాటుకు యువకుడి మృతి

కడియం: పాముకాటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మాధవరాయుడుపాలెంలో జరిగినట్టు పోలీసులు తెలిపారు. పాలెం గ్రామానికి చెందిన శనివాడ మధు(22) ఈనెల 23న రాత్రి 7గంటల సమయంలో తన ఇంటి వద్ద ఇటుకలగుట్టపై ఉన్న గోనెసంచిని తీస్తున్నాడు. ఇంతలో పాము కరిచింది. కేకలు వేయగా కుటుంసభ్యులు, స్థానికులు వచ్చి పాముకాటుకు గురైన మధును 108 అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ అదేరోజు మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు.



మృతుడు మధు

● మినీ ఇంటర్వ్యూ



మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నాం

ఎం.శ్యామ్‌సుందర్, కార్యదర్శి, పిడింగొయ్యి పంచాయతీ

● గ్రామంలో మంచినీటి సమస్య ఉందా?

రాజమహేంద్రవరం రూరల్ మండలం పిడింగొయ్యి పంచాయతీ పరిధిలోని కోనేరుపేట సత్యనారాయణపురం ప్రాంతాల్లో మంచినీటి సమస్య ఉంది. ఈ ప్రాంతంలో ట్యాంక్ నిర్మాణం జరిగింది. కొత్తగా పైప్‌లైన్ వేయాల్సి ఉంది. వీటికి ప్రతిపాదనలు పంపించాం.

● విద్యుత్ సమస్య ఉందా?

గ్రామ పరిధిలోని సత్యనారాయణపురం, డైయిరీ కాలనీ, శ్రీకృష్ణనగర్ తదితర ప్రాంతాల్లో వీధిలైట్లు లేవు, వీటికి సంబంధించి విద్యుత్ లైన్లు వేసేందుకు అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతాం.

● గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయా?

ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీ నిధుల అనుసంధానంతో రూ.19లక్షలతో సాయిబృందావన్‌కాలనీ, రూ.24లక్షలతో ఏపీ డైయిరీ కాలనీ, రూ.9.25లక్షలతో శ్రీలక్ష్మీనగర్‌లో సీసీ రోడ్లు, డ్రైయిన్‌లు నిర్మాణాలు జరుగుతున్నాయి.

● పారిశుధ్యం ఎలా ఉంది?

గ్రామం పరిధిలోని మోరంపూడి, కోనేరుపేట తదితర ప్రాంతాలు లోతట్టుగా ఉంటాయి. దీంతో వర్షం పడితే డ్రైనేజ్ నిండిపోయి రోడ్లుమీదకు నీరు చేరిపోతుంది. ఎప్పటికప్పుడు డ్రైన్లలో సిల్ట్ తీయించి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.

●రాజమహేంద్రవరం రూరల్

గ్రామాల్లో వినాయక చవితి శోభ

● పూజాసామగ్రితో కిక్కిరిసిన మార్కెట్లు

● కడియం, వేమగిరి గ్రామాల్లో విగ్రహాల కొనుగోలు



కడియం దేవీచౌక్ సెంటర్లో పూజా సామాగ్రి కొనుగోలు చేస్తున్న భక్తులు



సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు



వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్‌పై తీసుకెళుతున్న దృశ్యం

కడియం: విఘ్నాలను తొలగించి సకల కార్యాలను సిద్ధించే గణనాథుని కొలిచేందుకు భక్తులు కొనుగోలుచేసే పూజాసామగ్రి, దళాలు, పత్రి, ఫలాలు, వినాయకునికి అలంకరించే పూలమాలలు, గొడుగులు, ఫలాలతో అందంగా అలంకరించే పాళీలతో చవితిశోభ సంతరించుకుంది. కడియం, వేమగిరి గ్రామాల్లో వినాయకచవితికి సంబంధించి విక్రయించే పూజాసామగ్రితో మార్కెట్ బిజీగా మారింది. అలాగే ఈ రెండు గ్రామాల్లో ఏడాదిపాటు రాజస్థాన్‌కు చెందిన విగ్రహాల తయారీదారులు రెండు అడుగుల నుంచి పదిహేను, ఇరవై అడుగుల ఎత్తువరకు ఉన్న రకరకాల విగ్రహాలను తయారు చేస్తుంటారు. చవితి పురస్కరించుకుని సుదూర ప్రాంతాల నుంచి గణేష్ ఉత్సవకమిటీ భక్తులు, వివిధ గ్రామాల భక్తులు కడియం, వేమగిరి గ్రామాలకు చేరుకుని విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. ఆటోలు, ట్రాక్టర్‌వంటి వాహనాలపై తీసుకెళుతున్నారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ గణపతి బప్పా మోరియా అంటూ వారికి కావలసిన విగ్రహాలను తీసుకెళుతున్నారు. దీంతో వేమగిరి, కడియం గ్రామాల్లో సందడి నెలకొంది. అలాగే మండలంలో అన్ని గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాలకు ఆయా ఉత్సవకమిటీ భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. పందిర్లువేసి, సుందరంగా అలంకరించి, విద్యుత్‌దీపాలను ఏర్పాటుచేసి చవితికి ముస్తాబు చేస్తున్నారు. మండలంలో ఏ గ్రామంలో చూసినా చవితిశోభతో కనిపిస్తున్నాయి.

అలాగే విఘ్నాలను తొలగించి సర్వకార్యాలను సిద్ధించే వినాయక చవితిని పురస్కరించుకుని గురువారం కడియపులంక పల్ల వెంకన్న నర్సరీలో విరివనాలతో వినాయకుని రూపాన్ని తీర్చిదిద్దారు. రసాయనాలు పూసిన వినాయక విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలు వాడి ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని సత్యదేవనర్సరీ యాజమాన్యంవారు తెలిపారు.

మట్టి ప్రతిమలనే పూజిద్దాం

ధవళేశ్వరం: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మట్టి గణనాథులనే పూజించాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమంలో భాగమవుదామని ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం నీటిపారుదలశాఖ కార్యాలయంవద్ద స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయక ప్రతిమల కార్యక్రమాన్ని ఎస్ఈ రాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన స్వాతి ప్రమో టర్స్ సంస్థను అభినందించారు. అనంతరం సంస్థ డైరెక్టర్ పి.ఆనందరెడ్డి, ఎస్ఈ రాంబాబు ఉద్యోగులకు మట్టి విగ్రహాలను గణపతి వ్రత కథా పుస్తకాలను పంపిణీ చేశారు.



మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ రాంబాబు



బీజేవైఎం ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న దృశ్యం

● బీజేవైఎం ఆధ్వర్యంలో

భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి మనోజ్‌బాబు ఆధ్వర్యంలో ధవళేశ్వరం ఎర్రకొండపై మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి ఏవీవీ రమణ మట్టి గణనాధుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మట్టిప్రతిమలను పంపిణీ చేస్తున్నామని కందుకూరి మనోజ్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్రినాగిరెడ్డి, కోన సతీష్, టీడీపీ నాయకుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దైవ భావంతో పుణ్యకార్యాల్లో పాల్గొనాలి

●కోరుకొండ శ్రీ చైతన్య సంఘం నిర్వాహకులు

గోకవరం: దైవ భావంతో పుణ్యకార్యాలు చేయడం మానవ కర్తవ్యమని కోరుకొండ శ్రీ చైతన్య సంఘం నిర్వాహకులు కళ్యాణం అప్పారావు ఉద్బోధించారు. మండలంలోని వెదురుపాకలో చవితి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆయన వినాయక విగ్రహాలను, తులసిమొక్కలను భక్తులకు పంపిణీ చేశారు. అప్పారావు మాట్లాడుతూ అనేక మతాలు, సంప్రదాయాలు, ఆచారాలకు సత్యధర్మలే ప్రధాన భూమిక పోషిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను పంపిణీ చేసి తద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానన్నారు.

ఆత్మ క్షేత్ర పాఠశాల ప్రారంభం

రాజమహేంద్రవరంరూరల్: ఆత్మ సౌజన్యంతో రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరులో నరసింహరావు తోటవద్ద క్షేత్రపాఠశాలను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రామ్‌సాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంను అందిస్తూ రైతులకు వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు ఈ పాఠశాల ద్వారా నివృత్తి చేస్తారన్నారు. ఎరువుల యాజమాన్య పద్ధతులు వ్యవసాయశాఖ ద్వారా వ్యవసాయిశాఖకు అందిస్తున్న సూక్ష్మపోషకాలుతదితర అంశాలపై ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తారన్నారు. ప్రతి గురువారం క్షేత్రపాఠశాలలో ఒక్కొక్క అంశంపై అధికారులు వచ్చి సూచనలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అగ్రికల్చరల్ కాలేజ్ ప్రొఫెసర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ భూసార పరీక్షలవల్ల కలిగే ఉపయోగాలు, సమగ్రపోషక యాజమాన్య పద్ధతులపై రైతులకు తెలిపారు. రూరల్ మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ భూసార యాజమాన్య పద్ధతులు, మట్టి నమూనా సేకరణ విధానంవల్ల రైతులకు కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సీఆర్‌సీలు, ఆత్మ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ కె.దుర్గబాబు, ఎం.దీపికా మాధవి, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అగ్రికల్చరల్ కాలేజ్ ప్రొఫెసర్ శ్రీనివాస్



ముద్రగడను కలిసిన కాపు నాయకులు

ముద్రగడను కలిసిన కాపు నాయకులు

కడియం: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను కిర్లంపూడిలో గురువారం కాపు నాయకులు కలిసి తమ మద్దతు తెలిపారు. ముద్రగడను కలిసిన వారిలో పాటంశెట్టి రవి, గట్టి నర్సయ్య, పుల్లా రామారావు, ఆదిమూలం సాయి బాబా, మందపల్లి త్రిమూర్తులు, తిరుమలశెట్టి శ్రీను, తాడాల చక్రవర్తి, అడపా సుబ్రహ్మణ్యం, కళ్యాణ సూరిబాబు పలువురు కాపు నాయకులు ఉన్నారు.

● సినిమా గైడ్

వీఎస్ మహల్	జయ జానకి నాయక
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	వివేకం
మురళీకృష్ణ	అర్జున్‌రెడ్డి

భర్తపై వేడినీళ్లతో దాడి చేసిన భార్య

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో గురువారం భర్తపై అనుమానంతో భార్య వేడి నీళ్లతో దాడి చేసింది. నగరంలోని వర్చిపేటకు చెందిన టి.విజయరత్నం, మణి భార్యభర్తలు. భర్తపై అనుమానంతో భార్య మణి ఇంట్లో కాగుతున్న వేడి నీళ్లను మీద పోసేసింది. దీంతో గాయపడిన విజయరత్నాన్ని బంధువులు రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఉపాధ్యాయుడు సత్యనారాయణకు
భాషా సేవా అవార్డు



కడియం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గొల్లపల్లి సత్యనారాయణకు తెలుగు భాషా సేవా అవార్డు లభించనుంది. ఈనెల 29న మాతృభాషా దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ గుఱ్ఱం ధర్మోజీరావు భాషా సేవా అవార్డును ఇవ్వనున్నారు. తెలుగుభాషా అభివృద్ధి సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గూటం స్వామి ఈ మేరకు ఉత్తర్వులు పంపినట్టు ఉపాధ్యాయుడు సత్యనారాయణ తెలిపారు. వచ్చేనెల 1న రాజమహేంద్రవరం ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలో జరిగే కార్యక్రమంలో ప్రముఖుల నుంచి ఉపాధ్యాయుడు సత్యనారాయణ ఈ అవార్డును అందుకోనున్నారు. ఉపాధ్యాయుడు సత్యనారాయణకు ఈ అవార్డు రావడంపట్ల పాఠశాల హెచ్ఎం పి.విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

అనపర్తి(పెదపూడి): విద్యార్థిని అదృశ్యంపై పెదపూడి పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ కిషోర్‌బాబు వివరాల ప్రకారం పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన కాద హర్షిణీదేవి ప్రయివేటు పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుంది. గురువారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన హర్షిణి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు విద్యార్థిని చదువుతున్న పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా, హర్షిణి బుధవారం కూడా పాఠశాలకు రాలేదని తెలిసింది. దీంతో వారు పెదపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. హర్షిణి తండ్రి కాద శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



హర్షిణీదేవి

కోటపాడు పాఠశాలలో కుళ్లిన కోడిగుడ్లు

రంగంపేట: పాఠశాలలకు సరఫరా చేసే గుడ్లు నాణ్యత లేమితో చిన్నసైజులో వస్తున్నాయని ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయు లు విమర్శిస్తున్నారు. పాఠశాలలకు సరఫరా చేసే గుడ్లు కనీసం వారం కూడా నిలువ ఉండటంలేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పి.కోటపాడు యూపీస్కూల్‌లో రెండు వారాలుగా 265 గుడ్లు ఉడకపెట్టి కుళ్లిపోవటంతో పారవేసినట్టు ప్రధానోపాధ్యాయుడు మద్దిపాటి వెంకట్రావు తెలిపారు. గుడ్లు నాణ్యత లేకపోవటంతో గతంలో 100 గుడ్లు పాడైపోయాయని, సరఫరాదారునితో గొడవ పడితే తిరిగి అందించినట్టు తెలిపారు. ఇటీవల రెండుసార్లు ఉడకపెట్టిన గుడ్లు కుళ్లిపోవటంతో పారవేసి , విషయాన్ని ఎంఈవో కె.శ్రీనివాసరావు దృష్టికి తీసకువెళ్లినట్టు హెచ్ఎం వెంకట్రావు తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



మన్యంలో మూడు పీహెచ్‌సీలకు షోకాజ్ నోటీసులు

రంపచోడవరం: మన్యంలో మాతా శిశుమరణాల రేటును తగ్గించడం, రోగులకు వైద్యసేవలు అందించడంలో వెనకబడినందుకు మూడు పీహెచ్‌సీలకు ఐటీడీఏ పీవో ఎఎస్ దినేష్‌కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. లక్ష్యాలలో వెనుకబడిన పెదగెద్దాడ, పిడతమామిడి, గుర్తేడు పీహెచ్‌సీలకు నోటీసులిచ్చారు.

ఆవు దాడిలో వృద్ధురాలి మృతి

తునిరూరల్: ఆవుదాడి చేయడంతో వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన తుని మండలంలోని దొండవాకలో జరిగింది. రైతు కూలీ తిప్పల అండాలమ్మ వ్యవసాయ పనులు ముగించుకుని వస్తుండగా ఆవు పొడవడంతో కొమ్ములు పక్కభాగంలో గుచ్చుకుని తీవ్ర రక్త స్రావమై మృతి చెందింది. ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి శవపంచనామా నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ప్రపంచ శాంతిలో యువత పాత్ర కీలకం

● ఉపకులపతి ముత్యాలనాయుడు

దివాన్‌చెరువు: నేటి సమాజంలో వివిధ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు దేశాభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. ఈ క్రమంలో ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి యువత నడుం బిగించాలని ఆయన కోరారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ శాంతి - పరమత సహనంలో యువత పాత్ర అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని మనస్ఫూర్తిగా ఆచరించాలని కోరారు. తను కోరినదే ఇతరులకు కోరినపౌ ప్రపంచశాంతిలో శాంతి స్థాపన సాధ్యం అవుతుందన్నారు. ప్రపంచ దేశాలలో యువత ఎక్కువగా ఉన్న దేశం భారత్ అని కాబట్టి యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ముఖ్యంగా యువతరం దేశంలో శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేయాలని కోరారు. కులాలతోను, మతాల తోను, ప్రాంతాలతోనూ హింసకు పాల్పడకుండా దేశభక్తిని కలిగి శాంతి కారకులుగా యువత దేశాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. ఈనేపథ్యంలో దేశంలో శాంతి ని నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో ఈ సంస్థ గొప్ప ప్రయత్నం చేస్తోందన్నారు. అనంతరం నేషనల్ తెలుగు డెస్క్ ఇన్‌చార్జి హాఫీజ్ సయ్యద్ రసూల్ నియాజ్ మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి స్థాపన కోసం న్యాయం సమానత్వం, మత సామరస్యం కీలకమన్నారు. అహ్మదీ య సంస్థ అందరినీ ప్రేమించు ఎవరినీ ద్వేషించకు అను నినాదంతో ప్రపంచ శాంతికి కృషి చేస్తోందని తెలిపారు. సంస్థ అంతర్జాతీయ ఆధ్యాత్మిక అధ్యక్షుడు మీర్జామస్ రూర్ అహ్మద్ సందేశాన్ని వివిధ దేశాల పార్లమెంట్‌లో ప్రపంచ శాంతి స్థాపన ఆవశ్యకతను అందుకు అనుసరించాల్సిన వ్యూహాలను డాక్యుమెంటరీ ద్వారా విద్యార్థులకు వివరించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.శ్రీరమేష్, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, ఎ.పెర్సిస్, డీన్ వెంకటేశ్వరరావు, సంస్థ ముఖ్య సభ్యులు మహ్మద్ మహబూబ్ అలీ, ఆత్మతుల్లా, ఖలీమ్ ఖాన్, సుల్తాన్ అల్లాడీన్, షబీర్ అహ్మద్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రాజానగరం: ఏడీబీరోడ్డుపై రాజానగరం సమీపంలోని రామస్వామిపేట వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందాడు. ఇందుకు సంబంధించిన రాజానగరం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రంగంపేట మండలం వడిశలేరు గ్రామానికి చెందిన ఇజ్జిన నాగార్జున(25) అనే యువకుడు బుధవారం రాత్రి 11గంటలు సమయంలో మోటార్ సైకిల్‌పై రాజమహేంద్రవరం బయలుదేరాడు. రామస్వామిపేట శివారులోకి వచ్చేసరికి వెనుక వైపు నుంచి వస్తున్న లారీమోటార్ సైకిల్‌ను ఓవర్‌టేక్ చేస్తూ మోటార్‌సైకిల్‌ను ఢీకొన్నది. దీంతో మోటార్ అదుపుతప్పడంతో నాగార్జున తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.

మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈమేరకు కేసునమోదు చేసినట్టు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు.

పదోన్నతులు చేపట్టాలి : ఎస్టీయూ

దివాన్‌చెరువు: జిల్లాలో మూడున్నర సంవత్సరాలుగా నిలిచిపోయిన పదోన్నతులను చేపట్టాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.సుబ్బరాజు, ప్రధానకార్యదర్శి కేవీ శేఖర్ కోరారు. గురువారం దివాన్‌చెరువులో విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం, విద్యాశాఖా ఉదాసీన వైఖరి కారణంగా పలువురు ఉపాధ్యాయులు పదోన్నతి పొందకుండానే పదవీ విరమణ చేస్తున్నారన్నారు. దాదాపు 3వేలమంది ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఏజెన్సీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతోపాటు బదిలీ అయిన ఉపా ధ్యాయులందరినీ తక్షణమే రిలీవ్ చేయాలని కోరారు. డీఈవో వద్ద ఉన్న పీఈడీలు భాషా పండితులకు జీతాలు చెల్లింపుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. పంచాయతీరాజ్, ఎయిడెడ్, మున్సిపల్ ఉపాధ్యాయులకు అర్ధ వేతన సెలవును నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

రాజానగరం: విద్యార్థుల్తో ప్రయాణిస్తున్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల బస్సుకు గురువారం త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. రాజమహేంద్రవరం నుంచి విద్యార్థులతో కళాశాల వస్తున్న తరుణంలో మార్గమధ్యలో గైట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపానికి వచ్చే సరికి బస్సు బ్రేకులు ఫెయిల్ అయినట్టు డ్రైవర్ గుర్తించాడు. దీంతో ఆందోళన చెందిన బస్సుడ్రైవర్ బస్సును చాకచక్యంగా బస్సును రహదారి నుంచి పక్కకు మళ్లించి, మట్టి గుట్టను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏవిధమైన ప్రమాదం సంభవించకపోవడంతో విద్యార్థులంతా ఊపిరి పీల్చుకున్నారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడి మృతి

పెద్దాపురం రూరల్: ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన పెద్దాపురం మం డలం గోరింటలో గురువారం జరిగినట్టు పోలీసులు, స్థానికులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన సూర్యభట్ల సాంబమూర్తి (62) ఉదయం బహిర్భూమికని వెళ్లి ఇంటికి వచ్చేందుకు రోడ్డు దాటుతుండగా దివిలి వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఢీ కొనడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఎస్ఐ కృష్ణభగవాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



యువతిని మోసగించిన వ్యక్తిపై కేసు

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరానికి చెందిన ఓ యువతిని అదే గ్రామానికి చెందిన యువకుడు మోసగించాడని యువతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. పి.గన్నవరానికి చెందిన పి.ఫణికుమార్(25) పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి తన ఇష్టానికి వ్యతిరేకంగా అనుభవించి గర్భవతిని చేశాడని యువతి ఫిర్యాదులో పేర్కొంది. పెళ్లి చే సకోమని అడిగితే కులాలు వేరని, రూ.3లక్షలు కట్నంగా ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు యువతి తెలిపింది. యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని, డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ కేసు దర్యాప్తు చేశారని ఎస్ఐ పి.వీరబాబు తెలిపారు.

39 పశువులతో రెండు వాహనాల సీజ్



స్వాధీనం చేసుకున్న పశువులు

గంగవరం: గంగవరం మీదుగా అక్రమంగా రవాణా చేస్తున్న 39 పశువులతో కూ డిన వాహనాలను సీజ్ చేసినట్టు అడ్డతీగల సీఐ మురళీకృష్ణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గంగవరం ఎస్ఐ రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో వాహ నాల తని ఖీ జరుగుతుండగా విశాఖజిల్లా అరకు నుంచి 39 పశువులతో రెండు వాహ నాల్లో తరలి స్తుండగా వాటిని నిలిపివేసి తనిఖీ చేశామన్నారు. పశువులను వ్యాన్లలో కుక్కి కనీసం నీరు, గడ్డి కూడా ఏర్పాటు చేయలేదన్నారు. పశువులను ఎటువంటి అనుమతులు లేకుం డా తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకు న్నామన్నారు. స్వాధీనం చేసుకున్న పశువులను పశ్చిమగోదావరిజిల్లా దొమ్మేరు గోశాలకు తరలిస్తామన్నారు. ఎవరైనా పశువులను అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనే యులు, హెచ్‌సీలు రామకృష్ణ, సత్యనారాయ ణ, సూరిబాబు తదితరులున్నారు.

తాపేశ్వరం టు హైదరాబాద్

● ఫిల్మ్‌నగర్ లడ్డూ అలంకరణ పూర్తి

● ఊరేగింపుతో తరలింపు

మండపేట: వినాయక చవితి వేడుకలలో ఇరు రాష్ట్రాలలోను సందడి చేసే తాపేశ్వరం సురుచి లడ్డూ గురువారం హైదరాబాద్ తరలివెళ్లింది. ఉదయం నుంచి మండపేటకు చెందిన సూక్ష్మ కళాకారుడు లడ్డూపై తుది మెరుగులు దిద్దాడు. ఆకర్షణీయంగా తయారైన లడ్డూను ప్రజల సందర్శనార్థం సురుచి ఆవరణలో ఉంచారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి లడ్డూను దర్శించుకున్నారు. ఎంతో ఆకర్షణీయంగా అందరిని ఆకట్టుకునేలా లడ్డూ రూపొందింది. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్‌లో ఉన్న విఘ్నేశ్వర ఆలయానికి 500 కిలోల లడ్డూను, జూబ్లీ హిల్స్‌లో ప్రసిద్ధి చెందిన పూరిజగన్నాథస్వామి ఆలయానికి 100 కిలోల లడ్డూను సిద్ధం చేశారు. వీటిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గ్రామంలో ఊరేగించారు. అనంతరం హైదరాబాద్ తరలించారు. జిల్లాలో బిక్కవోలు, అయినవిల్లి ఆలయాలతోపాటు రామచంద్రపురం దపేదర్ విఘ్నేశ్వర పందిరి 25 కిలోల చొప్పున లడ్డూ పంపారు. సుమారు 900 లడ్డూలు ఒక్కొక్కటి ఐదు కిలోల చొప్పున రెండు అడుగులు దాటి మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించే మండప నిర్వాహకులకు అందించారు. లడ్డూలతోపాటు మొక్కలను అందజేసి తొమ్మిది రోజుల పాటు స్వామి పాదాల చెంతన ఉంచి మొక్కలను పవిత్ర ప్రదేశాలలో నాటాలని సురుచి అధినేత పోలిశెట్టి మల్లిబాబు కోరారు. పర్యావరణ పరిరక్షణకు మేలు చేసే కార్యక్రమాలను నిర్వహించమే సురుచి లక్ష్యమని ఆయన చెప్పారు. లడ్డూల తరలింపులో సురుచి పీఆర్వో ఉప్పలపాటి రామభద్రరాజు (వర్మ), మేనేజర్ ఎవీవీ.శంకర్, ఇన్‌చార్జ్ కుక్ సిహెచ్.మల్లేశ్వరరావు, జె.బప్పీ, సిబ్బంది పాల్గొన్నారు.